Postal Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 72 పేజీలు 8 వెల : 5 శుక్రవారం 12 సెప్టెంబర్ 2025









## బిల్లుల ఆమోదంలో గవర్నర్, రాష్ట్రపతిలకు నిర్దిష్ట గడవు

కేసులో ముగిసిన విచారణ..

తీర్పు రిజర్వ్ చేసని సుప్రీం

2లో..



## 13న ప్రధాని మోడీ మణిపూర్ పర్యటన

అక్కడి ప్రజల్లో సర్వత్రా ఆసక్తి

ఎలాంటి హామీలు ఇస్తారన్న ఉత్కంఠ

2లో..



# నేపాల్ నుంచి విశాఖ చేరుకున్న ప్రత్యేక విమానం

**విమానాశ్రయంలో స్వాగతం పలికిన ప్రజాప్రతినిధులు**

**రెండురోజులుగా వారిని రప్పించే ఏర్పాట్లలో లోకేశ్**

**మంత్రుల పనితీరును అభినందించిన సిఎం చంద్రబాబు**

విశాఖపట్టణం/అమరావతి: మంత్రి నారా లోకేశ్ చొరవతో ఏపీ వాసులు నేపాల్ నుంచి విశాఖ చేరుకున్నారు. ఏపీ ప్రభుత్వం ఏర్పాటు- చేసిన ప్రత్యేక విమానంలో 145 మంది ఖాట్మండ్ విమానాశ్రయం నుంచి విశాఖ చేరుకున్నారు. వీరిలో ఉత్తరాంధ్రకు చెందిన వారు 105 మంది కాగా, ఉమ్మడి చిత్తూరు, కడప జిల్లాలకు చెందిన 40 మంది ఉన్నారు. అనంతరం ప్రత్యేక విమానం విశాఖ నుంచి రేణిగుంట బయల్దేరింది. కూటమి ప్రభుత్వం ఏపీ వాసులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు- చేసింది. ప్రత్యేక బస్సులు, కార్లలో గమ్యస్థానాలకు చేర్చనున్నారు. విశాఖ విమానాశ్రయంలో ఏపీ వాసులకు.. ఎంపీ భరత్, ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణబాబు, అతిథి గజపతిరావు, వంశీకృష్ణ శ్రీనివాస్, విష్ణుకుమార్ రాజు, కోళ్ల లలిత కుమారి, కలెక్టర్ ఎం.ఎన్ హరేంధిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి పలువురు అధికారులు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. నేపాల్‌లో చిక్కుకున్న తెలుగువారిని సురక్షితంగా రాష్ట్రానికి తీసుకురావడంపై రెండు రోజులుగా ఆర్టీజీఎస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి మంత్రి లోకేశ్ పర్యవేక్షించారు. సచివాలయంలోని ఆర్టీజీఎస్ సెంటర్ నుంచి సహచర మంత్రులు వంగలపూడి అనిత, కందుల దుర్గేష్‌తో కలిసి అధికారులతో వివిధ అంశాలపై చర్చించారు. పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ అందుకు తగిన ఏర్పాట్లు- చేయాలని లోకేశ్ ఆదేశించారు. ఏపీ ప్రభుత్వం ఏర్పాటు- చేసిన ప్రత్యేక విమానం ఇప్పటికే కాఠ్‌మాండూ చేరుకుంది. ఆ విమానంలో అక్కడ చిక్కుకున్న వారు బయలుదేరారు. కూటమి ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు ఆయా విమానాశ్రయాలకు వెళ్లి రాష్ట్ర వాసులకు స్వాగతం పలకాలని మంత్రి లోకేశ్ సూచించారు. విశాఖ, తిరుపతి చేరుకున్న యాత్రికులను వారి స్వస్థలాలకు చేర్చే బాధ్యతను కూటమి ఎమ్మెల్యేలకు అప్పగించారు. వాహనాలు, ఇతర సదుపాయాలను సమకూర్చాలని మంత్రి ఆదేశించారు. ఇకపోతే నేపాల్‌లో చిక్కుకున్న తెలుగు ప్రజలను రక్షించే పని విజయవంతంగా పూర్తయిందని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. వారిని.. వారి కుటుంబాలతో క్షేమంగా కలిపారని తెలిసి సంతోషంగా ఉందన్నారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి సాయం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. నారా లోకేశ్ నేతృత్వంలో మంత్రులు అనిత, దుర్గేష్‌లతో కూడిన బృందం ఆర్టీజీఎస్ కేంద్రంగా ఏపీ భవన్‌ను సమన్వయం చేస్తూ చేసిన కృషిని అభినందించారు. మన ప్రజలు సురక్షితంగా తిరిగి వచ్చేలా చూడటంలో వారి అవిశ్రాంత ప్రయత్నాలు, సత్వర స్పందన ప్రశంసనీయమన్నారు.



## లిక్కర్ స్కామ్‌లో జగన్ 3వేల కోట్ల దోపిడీ

మద్యనిషేధం పేరుతో 30వేల మహిళల తాళ్లు తెంచారు

కాకాణి అక్రమాలు, భూ దందాలు బయట పెడతా

విలేకర్ల సమావేశంలో సోమిరెడ్డి హెచ్చరిక



2లో..

## మంత్రి లోకేశ్ చొరవ

### నేపాల్ నుంచి ప్రత్యేక విమానం



అమరావతి: మంత్రి నారా లోకేశ్ చొరవతో ఏపీ వాసులు నేపాల్‌లోని కాఠ్మాండూ విమానాశ్రయం నుంచి రాష్ట్రానికి బయల్దేరారు. ఏపీ ప్రభుత్వం ఏర్పాటు- చేసిన ప్రత్యేక విమానంలో 144 మంది పయనమయ్యారు. కాఠ్‌మాండూ నుంచి ప్రత్యేక విమానం మొదటగా విశాఖపట్నం విమానాశ్రయానికి, ఆ తర్వాత తిరుపతి విమానాశ్రయానికి చేరుకోనుంది. విశాఖకు 104 మంది, తిరుపతికి 40 మంది రానున్నారు. కూటమి ప్రభుత్వం ఏపీ వాసులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు- చేసింది. విశాఖ, తిరుపతి విమానాశ్రయాల్లో తెలుగువారికి స్వాగతం పలికేందుకు కూటమి ఎమ్మెల్యేలు, అధికారులు సిద్ధంగా ఉన్నారు. ఆయా విమానాశ్రయాల నుంచి వారి స్వస్థలాలకు చేర్చేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు- చేసింది. నేపాల్‌లో చిక్కుకున్న తెలుగువారిని సురక్షితంగా రాష్ట్రానికి తీసుకురావడంపై రెండు రోజులుగా ఆర్టీజీఎస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి మంత్రి లోకేశ్ పర్యవేక్షించారు.

## నేడు రాధాకృష్ణన్ ప్రమాణం

రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాట్లు

హాజరుకానున్న మోడీ తదితరులు

మహా గవర్నర్‌గా రాజీనామా..

గుజరాత్ గవర్నర్‌కు అదనపు బాధ్యతలు

ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్రపతి ముర్ము



2లో..

గవర్నర్‌గా ఇక్కడ కొనసాగిన 13 నెలలు.. ప్రజాజీవితంలో తనకెంతో సంతోషకరమైన సమయమని, ఆ మధుర స్మృతులను దిల్లీకి తీసుకువెళ్తున్నానని ఆయన చెప్పారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ స్ఫూర్తిదాయక గాథల్ని మా తల్లి చెబుతుండేది.

## గ్రూప్-1 అవకతవకలపై నిగ్గు తేల్చాలి



హైదరాబాద్: గ్రూప్-1 పరీక్ష నిర్వహణలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని యువత ఎన్నటికీ క్షమించదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ సర్కార్ అసమర్థత, కాసుల కక్కుర్తి కలగలిసి అనేక అవకతవకలకు కారణమయిందని చెప్పారు. హైకోర్టు ఆదేశించినట్లు- పరీక్షను మళ్లీ నిర్వహించాలని, అవకతవకలపై జ్యుడీషియల్ కమిషన్ వేసి ఉద్యోగాల దొంగలెవరో తేల్చాలని ఎక్స్ వేదికగా డిమాండ్ చేశారు. 'సర్కారు కొలువుకోసం ఏళ్ల తరబడి కష్టపడి తమ విలువైన సమయాన్నీ, అమ్మా, నాన్నల కష్టార్జితాన్నీ ధారపోసిపోటీ- పరీక్షలు రాసే తెలంగాణ యువత నమ్మకాన్ని వమ్ముజేసింది ఈ కాంగ్రెస్ సర్కార్. అసమర్థత, కాసుల కక్కుర్తి కలగలిసి అనేక అవకతవకల కు కారణమయ్యింది. అంగట్లో కొలువులు అమ్ముకొని నిరుద్యోగుల గొంతుకోసింది.

గ్రూప్ 1 పరీక్ష నిర్వహణలో ఫెయిల్ అయిన ఈ ప్రభుత్వాన్ని యువత ఎన్నటికీ క్షమించదు. హైకోర్టు ఆదేశించినట్టు- గ్రూప్-1 పరీక్ష మళ్లీ తాజాగా నిర్వహించాలి. అవకతవకలపై జుడీషియల్ కమిషన్ వేసి ఉద్యోగాల దొంగలెవరో తేల్చాలి. ఏడాదిలోపే రెండు లక్షల ఉద్యోగాలిస్తామని కాంగ్రెస్ చేసిన మోసపూరిత వాగ్ధానంపై ప్రత్యేక అసెంబ్లీ సెషన్ ఏర్పాటు చేసి చర్చించాలని డిమాండ్ చేస్తున్నానం టూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# రూ. 5 కోట్లను సంక్షేమ నిధికి జమ



ఏపీ: అడవుల రక్షణ, అటవీ సంపద అక్రమ రవాణా వంటి కార్యకలాపాలను అరికట్టడంలో ఫారెస్ట్ శాఖ అధికారులు విశేష కృషి చేస్తున్నారు. ఈ క్రమంలో వారు ప్రాణాలను సైతం కోల్పోతుంటారు. ఇలాంటి వారి త్యాగాలను స్మరించుకుంటూ ఏటా సెప్టెంబరు 11 తేదీన జాతీయ అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహిస్తుంటారు. ఈ అమరుల కుటుంబాల సంక్షేమం కోసం ఏపీ ప్రభుత్వం తాజాగా రూ. 5 కోట్ల నిధులు విడుదల చేసినట్టు డిప్యూటీ సీఎం పవన్ తెలిపారు.

విధి నిర్వహణ, అడవులు, అటవీ సంపదలను కాపాడే క్రమంలో ప్రాణాలు కోల్పోయిన ఫారెస్ట్ అధికారుల కుటుంబాల సంక్షేమం కోసం ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్టు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు అటవీ అమరుల సంక్షేమ నిధికి రూ.5 కోట్లు జమచేసినట్టు ఏపీ అటవీ, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ వెల్లడించారు. సెప్టెంబరు 11న జాతీయ అటవీ అమరుల సంస్మరణ దినం సందర్భంగా ఆయన ఈ మేరకు స్పందించారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు రూ. 5 కోట్లను సంక్షేమ నిధికి జమ చేశామని చెప్పారు. ఇందుకుగానూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయడుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

'అడవులు, వన్యప్రాణులను రక్షించే క్రమంలో తమ ప్రాణాల ఫణంగా పెట్టినవారిని మనం ఎప్పుడూ గుర్తుంచుకోవాలి.. అటవీ అమరుల ధైర్య సాహసాలను స్మరించుకోవడం మనందరి బాధ్యత.. వారి త్యాగం భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకం.. అటువంటి త్యాగమూర్తులకు జాతీయ అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నాను... గతంలో తాము ఇచ్చిన హామీ ప్రకారం అటవీ అమరుల కుటుంబాల సంక్షేమ నిధికి రూ. 5 కోట్లు కూటమి ప్రభుత్వం జమ చేసింది... ఈ విషయంలో సహకరించిన సీఎం నారా చంద్రబాబు నాయుడికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను... ఫారెస్ట్ అధికారుల భద్రత కోసం ఆధునిక ఆయుధాలు, రక్షణ సామాగ్రి, సమాచార సౌకర్యాలు, వాహనాలను అందజేయడంతో పాటు క్లిష్ట పరిస్థితుల్లో స్వీయరక్షణ, అక్రమ కార్యకలాపాలను అడ్డుకోవడం, సవాళ్లను అధిగమించేందుకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు చేపడుతున్నాం.. అడవులు మన జాతి సంపదని, వాటిని కాపాడుకోవడం మనందరి బాధ్యత' అని ఈ మేరకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు.

ఏటా సెప్టెంబరు 11న జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవం నిర్వహిస్తుంటారు. రాజస్థాన్‌లోని ఖేజర్లీ గ్రామంలో 1730 సెప్టెంబరు 11న చెట్లను రక్షించడానికి బిష్ణోయ్ సామాజిక వర్గం తమ ప్రాణాలను త్యాగం చేసింది. వీరి త్యాగాలను స్మరించుకుం టూ ఏటా సెప్టెంబరు 11న జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవం జరుకుంటున్నాయి.

మార్వార్ రాజ్యాన్ని పాలించే జోధ్‌పూర్ మహారాజు అభయ్ సింగ్ రాజమహల్ నిర్మించడానికి కలప అవసరం కావడంతో ఖేజర్లీ గ్రామ సమీపంలోని అడవిలో చెట్లను నరికేయాలని ఆయన అదేశించారు. దీనిని తీవ్రంగా వ్యతిరేకించిన బిష్ణోయ్‌లు..

రాజు ఆదేశాలను ధిక్కరించారు. ఆ కమ్యూనిటీకి చెందిన అమృతా దేవి అనే మహిళ, ఆమె ముగ్గురు కుమార్తెలు చెట్లను నరకకుండా కావలించుకుని అడ్డుకున్నారు. వారి సాహసానికి గ్రామస్థులు మద్దతు తెలపడంతో రాజ సైనికులు రెచ్చిపోయి మారణకాండ సాగించారు. ఇందులో 350 మందికిపైగా గ్రామస్థులు ప్రాణాలు కోల్పోయారు. చెట్లను రక్షించుకోవాలనే వారి త్యాగాలకు గుర్తుగా జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవం ఏటా సెప్టెంబరు 11న దేశవ్యాప్తంగా నిర్వహించాలని నిర్ణయించారు.

## రేవంత్‌ను వెంటాడుతోన్న ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్..

కేంద్ర కమిటీ సభ్యుడు మోదెం బాలకృష్ణ మృతి



ఛత్తీస్‌గఢ్:మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు, వరంగల్ జిల్లాకు చెందిన మనోజ్ అలియాస్ మోదెం బాలకృష్ణ సహా మొత్తం 10 మంది మృతిచెందారు. మనోజ్ పై గతంలో రూ.2 కోట్ల రివార్డు ప్రకటించారు. అలాగే ఒడిశా స్టేట్ మావోయిస్టు పార్టీ కార్యదర్శిగా పనిచేస్తున్న ప్రమోద్ యారఫ్ పాండు సైతం హతమైనట్లు తెలుస్తోంది.గరియాబంద్ జిల్లాలో జరిగిన ఈ ఎన్‌కౌంటర్‌తో మావోలకు పెద్ద ఎదురుదెబ్బే తగిలినట్లు అయ్యింది. ప్రస్తుతం అక్కడ ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. ఎదురుకాల్పులు ముగిసిన తరువాతే మృతులపై పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది.

## బిల్లుల ఆమోదంలో గవర్నర్, రాష్ట్రపతిలకు నిర్దిష్ట గడవు

న్యూఢిల్లీ:పెండింగ్ బిల్లులపై గవర్నర్, రాష్ట్రపతి నిర్ణీత సమయం లోపు ఆమోదం తెలపాలంటూ జరిగిన విచారణపై సుప్రీంకోర్టు తన తీర్పును గురువారం రిజర్వ్ చేసింది. ఈ అంశంపై దాదాపు 10 రోజులపాటు- సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణ చేపట్టింది. అనంతరం ఈ కేసులో తుది తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు- ప్రకటించింది. రాష్ట్రపతి కానీ, గవర్నర్లు కానీ బిల్లులు ఆమోదించకుండా పెండింగ్‌లో పెడితే.. ఆటోమెటిక్‌గా మూడు నెలల తర్వాత అవి ఆమోదం పొందినట్లేనంటూ గతంలో సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇక ఈ తీర్పులోని అంశాలపై ఉన్నత న్యాయస్థానం రిఫరెన్స్‌ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కోరిన విషయం విదితమే. అయితే గతంలో తమిళనాడు కేసులో గవర్నర్లు నిరవధికంగా బిల్లులను పెండింగ్‌లో ఉంచే అధికారం లేదని.. నిర్దిష్ట సమయంలోగా చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ప్రస్తుతం ఈ తీర్పు ప్రకారం.. కోర్టు నిజంగా అలాంటి -టైమ్ లైన్‌లు విధించే అధికారాన్ని కలిగి ఉందా?, గవర్నర్, రాష్ట్రపతి నిర్ణయాలు న్యాయ సమీక్షకు లోబడి ఉంటాయా? అనే అంశాలపై విస్తృత చర్చ జరిగింది. వాదనల సందర్భంగా కేంద్రం తరపు న్యాయవాది.. ఇలాంటి సమయ పరిమితులు విధించడం రాజ్యాంగ సమతుల్యతను దెబ్బ తీయవచ్చని సుప్రీంకోర్టు ధర్మాసనం ఎదుట వాదించారు.

అలాగే తమిళనాడు, కేరళ, పంజాబ్ తదితర రాష్ట్రాలు మాత్రం ప్రజాస్వామ్య దేశంలో బాధ్యతగా గవర్నర్, రాష్ట్రపతి నిర్ణయాలకు సమయం అవసరమని స్పష్టం చేశాయి. అయితే ఈ తుది తీర్పులో మాత్రం సుప్రీంకోర్టు.. గవర్నర్, రాష్ట్రపతి అధికారాలపై క్లారిటీ- ఇవ్వడమే కాకుండా.. ఈ తరహా బిల్లులు నిలిపివేత పై భవిష్యత్తులో అనుసరించాల్సిన మార్గదర్శకాలపైనా స్పష్టతనిచ్చే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం ఈ అంశం దేశంలో తీవ్ర చర్చనీయాంశమైంది. అలాంటి వేళ సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ అంశంపై ఎలాంటి తీర్పు వెలువరించనుందనే అంశంపై ఇండి కూటమిలోని భాగస్వామ్య పక్షాలు ఏలుబడిలోని రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర ఉత్కంఠతతో ఎదురు చూస్తున్నాయనే చర్చ సాగుతోంది.

## 13న ప్రధాని మోడీ మణిపూర్ పర్యటన

న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ నెల 13న కల్లోలిత మణిపూర్‌ను సందర్శించనున్నారు. విదేశాలకు వెళుతున్న మోడీ మణిపూర్ మాత్రం వెళ్లడం లేదని విపక్షాలు విమర్శలు చేస్తున్న వేళ ఆయన మణిపూర్ పర్యటనకు వెళ్లడం ప్రాధాన్యం సంతరించుకుంది. అక్కడి ప్రజలతో మాట్లాడి వారికి స్వాంతన కలిగించే అవకాశం ఉంది. బ్రిటిష్ వలసపాలకులు మణిపూర్‌ను కొండ ప్రాంతాలు, మైదాన ప్రాంతాలుగా విభజించి ఆ రెండిటిని వేర్వేరు పరిపాలనా వ్యవస్థల కింద ఉంచారు. ఈ వేర్పాటు- కొండ ప్రాంతాలలో అధికంగా ఉండే కుకీజోలు, మైదాన ప్రాంతాలలో సంపూర్ణ ప్రాబల్యమున్న మెయితీల మధ్య వైమనస్యతను సృష్టించించింది. అది క్రమంగా తీవ్రతను సంతరించుకుని ఇప్పటికీ వైషమ్యాలను రగుల్కొలుపుతోంది.కొండ ప్రాంతాలలో ఉండే కుకీజోలు, ఇంకా నాగాలు మొదలైన తెగలవారు రాష్ట్ర జనాభాలో 47 శాతంగా ఉన్నారు. అయితే వీరి అధీనంలో విస్తారమైన భూములు ఉన్నాయి. మైదాన ప్రాంతాలలో ఉండే మెయితీలు రాష్ట్ర జనాభాలో 53 శాతంగా ఉన్నారు వీరికి భూ వసతి తక్కువే అయినప్పటికీ మొదటి నుంచీ రాజకీయ అధికారం చెలాయిస్తున్న సామాజిక వర్గమిది. భూమి హక్కులతో పాటు- రాజకీయ అధికారంలో అసమ ప్రాతినిధ్యం విషయమై ఇరువర్గాల మధ్య ఘర్షణలు ఎప్పటి నుంచో ఉన్నాయి. స్వతంత్ర భారతదేశంలో ప్రభుత్వాలు అనుసరించిన విధానాలతో ఆ ఘర్షణలు విషమించాయి. రాష్ట్ర రాజకీయాలపై పెత్తనం చెలాయిస్తున్న మెయితీలు తమకు షెడ్యూల్డు తెగ హోదా సాధించుకునేందుకు పూనుకున్నారు. తద్వారా కొండ ప్రాంతాలలోని భూములను తమ ఆర్థిక బలంతో కైవసం చేసుకోవచ్చునేది వారి ఆలోచన. మణిపూర్ హైకోర్టు 2023 ఏప్రిల్ 14న మెయితీలకు ఎస్టీ హోదా ఇవ్వాలని ఆనాడు అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ ప్రభుత్వానికి సూచించింది. మెయితీలకు ఎస్టీ హోదా లభిస్తే కొండ ప్రాంతాల భూములు సమస్తమూ వారి అధీనమవుతాయని తమకు మనుగడే కష్టమవుతుందని కుకీలు ఆందోళనకు గురయ్యారు. తమ భవిష్యత్తును కాపాడుకునేందుకు కుకీజోలు పోరాటపథం పట్టారు. ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ పూర్తిగా మెయితీ పక్షపాతం వహించారు. కుకీజోల అలజడిని నిర్లక్ష్యం చేశారు. పైగా వారిని నార్కో టెర్రరిస్టులు అని నిందించారు. దీంతో కుకీజోలు మే 3న ఒక బృహత్ నిరసన ప్రదర్శనకు ఉద్యుక్తులయ్యారు. మెయితీలు ప్రతిదాడులకు పూనుకున్నారు. హింస ప్రజ్వరిల్లింది. అది దావానలంలా రాష్ట్రమంతటా వ్యాపించింది. వందల మంది బలయ్యారు. వేలాది ప్రజలు నిరాశ్రయులయ్యారు. రెండేళ్లు దాటినా ఆ హింసాగ్నులు ఇంకా పూర్తిగా ఆరనేలేదు. మెయితీలు, కుకీజోలను దహించివేస్తున్న పరస్పర విద్వేషాగ్నులు మణిపురి సమాజాన్ని సైనికీకరణ చేశాయి. సంక్షోభానికి కారకుడైన ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ చివరకు పరిస్థితులు పూర్తిగా దిగజారిపోయిన తరువాత రాజీనామా చేశారు. ఆయన స్థానంలో ఎవరిని నియమించాలో తేల్చుకోలేకపోయిన మోదీ సర్కార్ రాష్ట్రపతి పాలనను విధించింది. అయినా పరిస్థితులు యథాతథంగా కొనసాగుతున్నాయి.

మెయితీలతో తమ సహజీవనం అసాధ్యమని, తమ ప్రాంతాలకు శాసన నిర్మాణ అధికారాలతో కేంద్ర పాలిత ప్రాంత హోదా నివ్వాలని కుకీజోలు డిమాండ్ చేస్తున్నారు. మెయితీలు, కుకీజోల మధ్య హింసాత్మక ఘర్షణలను నివారించేందుకు ఇరువర్గాల ప్రాంతాల మధ్య తటస్థ మండలాల నేర్పాటు- చేసి వాటిని కేంద్ర భద్రతా బలగాల కాపలాలో ఉంచారు. దీనివల్ల మణిపూర్‌లో ప్రజల, సరుకుల రవాణా నిర్నిరోధంగా సాగడం అసాధ్యమైపోయింది. మణిపూర్‌లో పరిస్థితులు మెరుగుపడాలంటే కొత్త ముఖ్యమంత్రి నేతృత్వంలో ప్రజాస్వామ్య పాలనను పునరుద్ధరించాలి. ఇది జరగాలంటే బీజేపీతో సహా అన్ని రాజకీయ పక్షాలు విశాల దృక్పథంతో నిర్ణయాలు తీసుకోవల్సి ఉంది. ఇలా అతలాకుతలమైన ఈశాన్య భారత రాష్ట్రం శాతి సాధించాలి. ప్రధాని మోదీ పర్యటనతో మార్పు వస్తుందా అన్నది చూడాలి. అక్కడి ప్రజలకు ఎలాంటి హామీలు ఇస్తారన్నది కూడా ముఖ్యం. అన్నింటికి మించి ప్రజల్లో నమ్మకాన్ని కలిగించాల్సి ఉంది.

## లిక్కర్ స్కామ్‌లో జగన్ 3వేల కోట్ల దోపిడీ

నెల్లూరు: ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో జగన్ అండ్ కో రూ.3 వేల కోట్లు- దోచుకున్నారని మాజీమంత్రి, సర్వేపల్లి టిడిపి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. వైసీపీ హయాంలో మధ్య నిషేధం అని చెప్పి 30వేల మంది మహిళల తాళ్లు తెంచిన ఘనత వైసీపీదేనని ఆక్షేపించారు. గురువారం నెల్లూరులో సోమిరెడ్డి మీడియాతో మాట్లాడారు. కాకాణి గోవర్ధన్‌రెడ్డికి టీడీపీని, తనను తిట్టందే తిన్నది అరగదని... తిన్నది అరగక ఆపరేషన్ చేయించుకున్నది కాకణినేనని ఎద్దేవా చేశారు. కాకాణి, రామిరెడ్డిపై ఎనిమిది కేసులు ఉన్నాయని గుర్తుచేశారు. సీఎం చంద్రబాబు గురించి మాట్లాడే నైతిక అర్హత కాకాణికి లేదని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వంలో పేదలకు సంక్షేమం, నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తున్నాయని తెలిపారు. అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్ సభను ప్రజలు విజయవంతం చేశారని చెప్పుకొచ్చారు. నెల్లూరులో సాగరమాల నేషనల్ హైవే రోడ్డు

పనులు అద్భుతంగా జరుగుతున్నాయని వివరించారు. ఏఎంఆర్, మేకపాటి కుటుంబ సభ్యులు నిజాయితీగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. గ్రావెల్, ఇసుకకు వారు డబ్బులు కట్టి తోలుకుంటు-న్నారని స్పష్టం చేశారు. ఆ నిర్మాణ పనులను వైసీపీకి చెందిన వ్యక్తులే చేస్తున్నారని క్లారిటీ- ఇచ్చారు. కాకాణికి సిగ్గు, శరం లేదని విమర్శించారు. త్వరలో కాకణి చేసిన భూ దోపిడీని ఆధారాలతో సహా బయట పెడుతానని హెచ్చరించారు .

## తొలిసారి రైలొచ్చింది.. ఎన్నో ఏళ్ల కల నెరవేరింది

ప్రకాశం: జిల్లాలోనడికుడి - శ్రీకాళహస్తి రైల్వే లైన్ నిర్మాణంలో భాగంగా కనిగిరి సమీపంలోని యడవల్లికి గూడ్స్ రైలు చేరుకుంది. బిలాస్‌పూర్ నుండి వచ్చిన ఈ రైలు మార్గం నిర్మాణానికి అవసరమైన సామగ్రిని తీసుకువచ్చింది. డిసెంబర్ మొదటి వారంలో కనిగిరి వరకు రైళ్లు వస్తాయని అధికారులు తెలిపారు. దీంతో ఆ ప్రాంత ప్రజలు ఎంతో ఆనందంగా ఉన్నారు. అక్కడ కొత్త రైల్వే స్టేషన్ సిద్ధమైంది, తొలిసారి రైలు పరుగులు తీసింది. మొదటిసారిగా వచ్చిన రైలుకు స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు.. మరో మూడు నెలల్లో పూర్తిస్థాయిలో రైళ్లు తిరుగతాయనే ఆనందంలో ఉన్నారు. ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతంలో ప్రజలకు నడికుడి - శ్రీకాళహస్తి రైల్వే లైన్ రైలు మార్గం ఎన్నో ఏళ్ల కలగా మిగిలింది.. అయితే ఎట్టకేలకు ఆ మార్గంలో పనులు వేగవంతం కావడంతో రైలు కూతలు వినిపిస్తున్నాయి. కనిగిరి వరకు రైలు పట్టాలు, స్టేషన్ల నిర్మాణ పనులు ముగింపు దశకు వచ్చాయి.



ఛత్తీస్‌ఘడ్‌లోని బిలాస్‌పూర్ నుంచి ఓ గూడ్స్ రైలు కనిగిరి సమీపంలోని యడవల్లికి చేరుకుంది. నడికుడి - శ్రీకాళహస్తి రైల్వే లైన్ పనుల కోసం ఈ రైలు వచ్చింది. దీంతో స్థానిక ప్రజలు ఆనందంలో ఉన్నారు.. ఆ రైలుకు స్వాగతం పలికారు. ఈ రైలు బిలాస్‌పూర్ నుంచి 30 పెట్టెలతో వచ్చింది. నడికుడి శ్రీకాళహస్తి రైల్వే లైన్‌కు కావలసిన ట్రాక్‌లు, ఇతర సామాగ్రిని ఈ రైలులో తీసుకొచ్చారు. ఈ రైలు మార్గంలో భూసేకరణ సమస్యలు తీరడం, క్వారీ సమస్య పరిష్కారం కావడంతో రైలు మార్గం త్వరలో అందుబాటులోకి రానుంది. నడికుడి - శ్రీకాళహస్తి రైల్వే లైన్‌లో స్థల సేకరణకు సంబంధించిన పరిహారం రూ.7 కోట్లు చెల్లించడంతో సమస్యలు పరిష్కారం అయయ్యాయి. రైల్వే లైన్ పనులు ఊపందుకున్నాయి. ఈ ఏడాది డిసెంబర్ మొదటి వారంలో కనిగిరికి రైళ్లు వస్తాయని తహసీల్దార్ రవిశంకర్ అంటున్నారు. దీంతో కనిగిరి ప్రజల చిరకాల కోరిక నెరవేరనుంది.

కనిగిరి దగ్గరలోని శంకవరం దగ్గర ఈ రైలు మార్గంపై క్వారీ నిర్వాహకులు అభ్యంతరం తెలిపారు. ఈ క్రమంలో వంతెన నిర్మాణం ఆగిపోయింది. దీంతో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, ఆర్డీవో జి.కేశవర్ధన్‌రెడ్డి క్వారీల నిర్వాహకులతో చర్చలు జరిపారు, వారితో సమస్యలపై మాట్లాడారు. సమస్యను పరిష్కరించడంతో వంతెన నిర్మాణానికి అడ్డంకులు తొలగిపోయాయి. యడవల్లి, పోలవరం రైలు నిలయాలతో పాటు వంతెనల నిర్మాణాలు పూర్తయ్యాయి. ఈ ఏడాది డిసెంబరు నాటికి కనిగిరికి రైళ్లు వస్తాయని రైల్వేశాఖ అధికారులు కూడా చెబుతున్నారు.

ప్రకాశం జిల్లాలోని దర్శి, పొదిలి వరకు రైల్వే మార్గం పనులు దాదాపుగా పూర్తయ్యాయి.. ఇప్పటికే ట్రయల్ రన్ కూడా నిర్వహించారు. మిగిలిన పనుల్ని కూడా ఈ ఒకటి, రెండు నెలల్లో పూర్తి చేస్తామంటున్నారు అధికారులు. కనిగిరి వైపు పనులు జరుగుతున్నాయి.. యడవల్లి రైల్వే స్టేషన్‌కు సంబంధించిన పనులు ముగింపు దశకు వచ్చాయి. ఈ రైలు మార్గంలో నడికుడి నుంచి కనిగిరి వరకు దాదాపు 145 కిలో మీటర్ల మేర రైల్వే ట్రాక్ నిర్మాణ పనులు కూడా చివరి దశకు చేరుకున్నాయి. యడవల్లి రైల్వే స్టేషన్‌లో టికెట్ కౌంటర్, అధికారుల గెస్ట్ హౌస్‌లు, సిగ్నల్ కార్యాలయం, ప్రయాణికులు కూర్చోడానికి బల్లలు, తాగునీటితో వంటి వసతుల పనులు జరుగుతున్నాయి. అటు పామూరు మండలం రావిగుంటపల్లి వరకు ట్రాక్ సిద్ధమైందని చెబుతున్నారు.

## యూరియా బదులు దీన్ని దర్జాగా వాడుకోవచ్చు..

ఏపీ: యూరియా కొరత వేడి రాజుకుంటున్న వేళ, ప్రభుత్వం రైతులకు నానో యూరియాను అందుబాటులోకి తెచ్చింది. దీని ద్వారా యూరియా బస్తాల మోత ఇక ఉండదు. కేవలం అర లీటరు నానో యూరియాతోనే ఎకరానికి సరిపోతుంది. దీని వాడకంపై వ్యవసాయ శాఖ రైతులకు అవగాహన కల్పిస్తోంది. గతేడాది కంటే ఈ ఏడాది నానో యూరియా వాడకం పెరిగింది. ప్రభుత్వం యూరియా కొరత లేదంటే.. ప్రతిపక్షాలు మాత్రం రైతులకు సకాలంలో యూరియా అందడం లేదని చెబుతున్నాయి. అయితే రైతులు ఇకపై యూరియా కోసం ఎదురు చూడకుండా, షాపుల దగ్గర గంటల తరబడి నిలబడకుండా సరికొత్త ఆలోచన చేసింది ప్రభుత్వం. రైతులకు యూరియా కష్టాల నుంచి బయటపడేసేందుకు నానో యూరియా అందుబాటులోకి వచ్చింది. యూరియా బస్తాలను మోసుకెళ్లే పనిలేకుండా.. జస్ట్ అర లీటరు నానో యూరియా వాడితే సరిపోతుంది అంటున్నారు. కేవలం రూ.225కు కొనుగోలు చేయొద్దు.. ఇది పంటలకు పోషకాలను అందిస్తుంది. వరి, పత్తి వంటి పంటలపై నానో యూరియా పిచికారి చేయొచ్చంటున్నారు. రాష్ట్రంలో రైతులకు అవగాహన కల్పిస్తుండటంతో నానో యూరియా వాడకం బాగా పెరిగింది. నానో యూరియా వాడకం రైతులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందంటున్నారు. ఇది పైరుకు పోషకాలను అందిస్తుంది.. రైతులు దీనిని ఉపయోగించి మంచి దిగుబడి పొందవచ్చు.



తెలుగు రాష్ట్రాల్లో రైతులు యూరియా వాడకం విషయంలో ఇంకా పాత పద్ధతినే ఫాలో అవుతున్నారు.. నానో యూరియాతో ఉపయోగం ఉన్నా సరే ఆ దిశగా ఆలోచన చేయడం లేదు. వ్యవసాయానికి సంబంధించి శాస్త్రవేత్తలు యూరియాకు బదులుగా నానో యూరియా వాడమని సూచిస్తున్నారు. సాధారణ యూరియా బస్తాలో ఉండే పోషకాలు, అర లీటరు నానో యూరియాలో ఉంటాయంటున్నారు. యూరియా గుళికల రూపంలో ఉంటే.. నానో యూరియా ద్రవ రూపంలో ఉంటుంది. సాధారణంగా రైతులు ఉపయోగించే యూరియాలో కణాల పరిమాణం 2.8-4 మిల్లీ మైక్రాన్లు ఉంటే.. అందులో మొక్కకు 30 శాతం వరకు మాత్రమే చేరుతుంది. మిగిలిన యూరియా వృథానే (నీటిలో, భూమిలో కలిసి కాలుష్యం చేస్తుంది) అంటున్నారు.

అదే నానో యూరియా కణాల పరిమాణం 32 నానో మైక్రాన్లు ఉంటుంది.. ఏకంగా 80 శాతం పైగా మొక్కకు చేరుతుంది అంటున్నారు.. నానో యూరియా వల్ల వృథా ఉండదు, కాలుష్యం కూడా తగ్గుతుందంటున్నారు. రైతులు ఉపయోగిస్తున్న సాధారణ యూరియా వేర్ల ద్వారా మొక్కకు అందడానికి ఆలస్యం అవుతుంది. నానో యూరియా జస్ట్ అలా మొక్కల ఆకులపై పిచికారి చేయగానే నేరుగా పత్రహరితానికి చేరి వెంటనే ప్రభావం చూపిస్తుంది అంటున్నారు శాస్త్రవేత్తలు. ఒక్క ఎకరాకి జస్ట్ అర లీటర్ నానో యూరియా చాలు.. దీన్ని లీటర్‌కు 4 ఎంఎల్ చొప్పున 120 లీటర్ల నీటిలో కలపాలని సూచిస్తున్నారు. దీనిని డ్రోన్ ద్వారా అయితే కనుక ఎకరానికి 350-400 ఎంఎల్ సరిపోతుంది.

యూరియా బస్తా (45 నుంచి 50 కిలోలు) ధర రూ.266 ఉండగా.. వ్యాపారులు రూ.100 అదనంగా వసూల చేస్తే మొత్తం రూ.366 పడుతుంది. రవాణా ఖర్చు నుంచి పొలంలో చల్లేందుకు కలిపి బస్తాకు మొత్తం ఖర్చు రూ.700 వరకు అవుతుంది. దీని బదులుగా నానో యూరియా అర లీటర్ రూ.225కే వస్తుంది.. బస్తాలు మోయాల్సిన పని కూడా లేదు. తక్కువ ఖర్చులోనే నాన యూరియాను ఉపయోగించొచ్చు. రైతులు ఉపయోగించే యూరియా గుళికల వల్ల మొక్కలు పచ్చగా అవుతాయి.. నానో యూరియా ఉపయోగిస్తే మొక్కలు పచ్చగా రావు. ఈ అపోహ వల్లే చాలామంది రైతులు నానో యూరియా ఉపయోగించడం లేదని శాస్త్రవేత్తలు అంటున్నారు. నానో యూరియాను పూత, గింజ దశలో పిచికారీ చేస్తే మంచి ఫలితాలు ఉంటాయంటున్నారు. నానో యూరియా, నానో జింక్ కూడా పిచికారీ చేసుకోవచ్చు అంటున్నారు. ఈ క్రమంలో వ్యవసాయశాఖ ద్వారా నానో యూరియా వాడకంపై రైతుల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు.

## ఇకపై రెండు ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆగుతాయి..

ఏపీ: రైలు ప్రయాణికులకు ముఖ్యమైన గమనిక.. ఆ రెండు ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఇకపై మరో స్టేషన్‌లో ఆగనున్నాయి. ఈ మేరకు కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ కీలక ప్రకటన చేశారు. త్వరలో అత్తిలి రైల్వే స్టేషన్‌లో రెండు ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆగుతాయని చెప్పారు. కరోనా తరువాత ఆగిన రైళ్లను తిరిగి ఆపేందుకు (హాల్ట్) రైల్వే అధికారులతో మాట్లాడగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిపారు. అత్తిలిలో పూరీ-తిరుపతి, కాకినాడ-చెన్నై సర్కార్ ఎక్స్‌ప్రెస్‌లు ఆగుతాయన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నట్లు చెప్పారు. స్థానికులు రైళ్లు ఆగడం లేదని చెప్పడంతో వెంటనే స్పందించి రైల్వే అధికారులకు విజ్ఞప్తి చేయగా అంగీకారం తెలిపారన్నారు. ఈ మేరకు ఒకటి రెండు రోజుల్లో దీనికి సంబంధించిన ఉత్తర్వులు వస్తాయన్నారు. 'అత్తిలి రైల్వే స్టేషన్‌లో ఎక్స్ప్రెస్ రైళ్లకు హాల్ట్ ఇవ్వాలని స్థానికులు కోరిన అభ్యర్ధనను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, రెండు ఎక్స్ప్రెస్ రైళ్లు అత్తిలిలో ఆగేలా అనుమతులు సాధించటం ఆనందంగా ఉంది. గత ఎన్నికల ప్రచారంలో అత్తిలి ప్రజలకు ఇచ్చిన హామీ నెరవేర్చాను , త్వరలోనే మరికొన్ని ఎక్స్ప్రెస్ రైళ్లు కూడా ఇక్కడ నిలిచేలా చర్యలు తీసుకుంటాను. పూరి - తిరుపతి ఎక్స్‌ప్రెస్ రైలు (17479/17481) ఉదయం 9.53.. తిరుపతి - పూరి ఎక్స్‌ప్రెస్ రైలు (17480/17482) రాత్రి 20.33.. చెంగల్‌పట్టు - కాకినాడ ఎక్స్‌ప్రెస్ రైలు (17643) ఉదయం 4.33.. కాకినాడ - చెంగల్‌పట్టు ఎక్స్‌ప్రెస్ రైలు (17644) సాయంత్రం 16.33 గంటలకు అత్తిలి స్టేషన్‌లో ఆగుతాయి' అని కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ ట్వీట్ చేశారు. మరోవైపు చెన్నై-విజయవాడ మధ్య నడుస్తున్న వందేభారత్ రైలు నరసాపురం వరకు పొడిగిస్తున్నట్లు కేంద్రమంత్రి తెలిపారు. త్వరలో అధికారిక ప్రకటన వస్తుందని.. కొన్ని సాంకేతిక సమస్యల కారణం గా ఇప్పటి వరకు ఆలస్యమైందని చెప్పారు. ప్రస్తుతం నడుస్తున్న నరసాపురం-అరుణాచలం వీక్లీ స్పెషల్ ఎక్స్‌ప్రెస్ రైలు మరో నెల పొడిగిం చినట్లు తెలిపారు. తాను ఈ రైలును రెగ్యులర్‌గా మార్చాలని కోరానని.. సానుకూల స్పందన వచ్చిందని చెప్పుకొచ్చారు.



## సోనియాగాంధీకి ఢిల్లీ కోర్టులో ఊరట

ఓటర్ నమోదుపై దాఖలైన కేసు కొట్టివేత

న్యూఢిల్లీ: కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియాగాంధీకి ఢిల్లీ కోర్టులో ఊరట లభించింది. ఆమెపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలంటూ దాఖలైన పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది.

సోనియా గాంధీ భారత పౌరసత్వం పొందడానికి మూడేళ్ల ముందే 1980లో ఓటర్‌గా రిజిస్టర్ చేసుకున్నారని ఆరోపిస్తూ ఢిల్లీ కోర్టులో పిటిషన్ దాఖలైంది. ఆమె ఎన్నికల చట్టాన్ని ఉల్లంఘించారని, ఆ వ్యవహారంలో ఆమెపై ఎఫ్ఐఆర్ నమోదు చేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. 1983లో సోనియాకు భారత పౌరసత్వం వచ్చింది. 1980 నాటి ఓటర్ జాబితా అంటూ గత నెల భాజపా నేత అమిత్ మాలవీయ సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. గాంధీ కుటుంబ సభ్యులైన ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, సంజయ్ గాంధీ, మేనకా గాంధీతో పాటు- సోనియా పేరును చేర్చారని పేర్కొన్నారు. అప్పటికీ ఆమె ఇంకా ఇటలీ పౌరసత్వం కలిగి ఉన్నారని రాసుకొచ్చారు. అయితే దానిపై విమర్శలు రావడంతో 1982లో ఓటర్ జాబితా నుంచి ఆమె పేరు తొలగించారని, 1983లో మళ్లీ కనిపించిందని వెల్లడించారు. అప్పుడు కూడా పౌరసత్వం రావడానికన్నా ముందే మళ్లీ జాబితాలోకి పేరు వచ్చి చేరిందని విమర్శించారు. రాజీవ్‌ను వివాహమాడిన తర్వాత పౌరసత్వం రావడానికి 15 ఏళ్లు ఎందుకు పట్టిందని ఇక్కడ ప్రశ్నించడం లేదు. ముందే ఓటర్ జాబితాలో ఆమె పేరు కనిపించడం ఎన్నికల ప్రక్రియ దుర్వినియోగం కాకపోతే ఇంకేంటని ప్రశ్నించారు. ఈ క్రమంలోనే దాఖలైన పిటిషన్‌ను కోర్టు తోసిపుచ్చింది.ఈ పిటిషన్‌దారు వికాస్ త్రిపాఠి తరపున హాజరైన సీనియర్ న్యాయవాది పవన్ నారంగ్ బుధవారం ఈ పిటిషన్‌పై వాదన వినిపించారు. ముందుగా పౌరసత్వ పరిమితిని పూర్తి చేయాలని, తర్వాత వారు ఆ ప్రాంత నివాసి అవుతారని పేర్కొన్నారు. 1980లో రేషన్ కార్డు లేదా పాస్‌పోర్ట్ నివాస పత్రంగా ఉండిఉంటుందని అన్నారు. ఆమె భారతీయ పౌరురాలైతే.. 1982లో ఆమె పేరును ఎందుకు తొలగించారని ప్రశ్నించారు. అప్పుడు ఎన్నికల సంఘం రెండు పేర్లను తొలగించిందని, ఒకటి విమాన ప్రమాదంలో మరణించిన తర్వాత సంజరుగాంధీది, మరొకటి సోనియాగాంధీదని ఆయన అన్నారు. ఎన్నికల సంఘం తప్పును గుర్తించిందని, ఓటర్ల జాబితా నుండి ఆమె పేరును తొలగించాలని ప్రయత్నించిందని నారంగ్ అన్నారు. 1980 సెప్టెంబర్ 4న న్యూఢిల్లీ నియోజకవర్గం ఓటరు జాబితాలో ఆమె చేర్చారని, అనంతరం 1982లో తొలగించారని అన్నారు. భారత పౌరసత్వం పొందిన తర్వాత 1983లో తిరిగి నమోదు చేయబడిందని అన్నారు. 1983లో సోనియాగాంధీ భారత పౌరసత్వం పొందారనే ఆరోపణపై దర్యాప్తు కోసం పోలీసులకు ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ బిఎన్ఎస్ సెక్షన్ 175(4) కింద ఈపిటిషన్ దాఖలు చేయబడింది.

## యూరియా కృత్రిమ కొరతకు కాంగ్రెస్ కారణం

హైదరాబాద్: కాంగ్రెస్ నాయకులు యూరియా కృత్రిమ కొరతను సృష్టించారని బిజెపి అధ్యక్షుడు రామచందర్ రావు తెలిపారు. కేంద్రం.. తెలంగాణ వాటా యూరియా ఎప్పుడో ఇచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా అమీర్ పేట్ లో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రతి అంశంలోనూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. గ్రూప్-1 అంశంలో న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని రామచందర్ తెలియజేశారు. గ్రూప్-1 అంశంలో టిజిపిఎస్సి తప్పుల మీద తప్పులు చేసిందని ఎద్దేవా చేశారు. స్థానిక ఎన్నికల్లో 42 శాతం కంటే ఎక్కువ సీట్లు- బిసిలకు ఇస్తామని, ఉమ్మడి వరంగల్ జిల్లాకు రాష్ట్ర కమిటీలో బిసిలకు చోటు-

దక్కలేదని విమర్శించారు. అధికార ప్రతినిధుల్లో వరంగల్ కు అవకాశం కల్పిస్తామని రామచందర్ రావు హామీ ఇచ్చారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌తో ఇండియా కూటమిలో ఐక్యత లేదని స్పష్టమైందని రామచందర్‌రావు అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రొఫెసర్లకు జీతాలు రావడం లేదు. యూనివర్సిటీ హాస్టళ్లు అధ్వానంగా తయారయ్యాయి. కాంట్రాక్ట్ పద్ధతిలో యూనివర్సిటీ-లను నడుపుతూ భావితరాలను అంధకారంలోకి నెట్టివేస్తున్నారు. ఉస్మానియా యూనివర్సిటీకి వెళ్లి రూ.వెయ్యికోట్లు- ఇస్తానని సీఎం రేవంత్ గొప్పలు చెప్పారు. దావోస్‌కు వెళ్లి ఎన్ని కోట్ల పెట్టుబడులు తెచ్చారు? దారి ఖర్చులు కూడా వచ్చినట్లు- లేదు. రాష్ట్రంలో పరిపాలనకు పక్షవాతం వచ్చింది. జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తారు తప్ప.. అమలు చేయరు. యువత గురించి ప్రభుత్వం ఆలోచించాలని రామచందర్‌రావు కోరారు.

# ఎదురుదాడి రాజకీయాల్లో ఆరితేరిన ఘనులు !

రెండు తెలుగు రాష్ట్రాల్లో విపక్ష రాజకీయ పార్టీల విన్యాసాలు చూస్తుంటే అసహ్యం కలగక మానదు. తప్పులెన్నువారు తమ తప్పులు ఎరగరనే సామెత వీరికి సరిపోతుంది. ఐదేళ్ల పాటు జగన్, పదేళ్ల పాటుకెసిఆర్ కుఉంబం దోచుకుంది. నిజానికి విభజన వీరిద్దరి కోసమే జరిగిందా అన్నట్లుగా పరిస్థితి వచ్చింది. ఈ రెండు కుటుంబాలు, వీరిని నమ్ముకున్ కొందరు బాగు పడ్డారు.కానీ రెండు రెండు రాష్ట్రాలు దివాళా తీసాయి. వీరు గతంలో ఎలా పాలించారో ఇప్పటికే ప్రజలకు అర్థం అయ్యింది. అప్పులు చేసి, రాజభోగం అనుభవించి, రాష్ట్రాలను దివాళా తీయించారు. భూములను ఆక్రమించి, వరదలకు కారణమయ్యారు. బలవంతంగా భూములను లాక్కున్నారు. ఒక్కో పథకంలో కోట్ల రూపాయలను దోచుకున్నారు. వీటిపై చర్యలు లేవు. నిలదీసే వారు లేరు. మళ్లీ అధికారం తమదే అని ఎదురుచూస్తు న్నారు. ఓ మూడేళ్లు ఓపిక పడితే మళ్లీ మనదే సామ్రాజ్యం అన్న ధీమాలో ఉన్నారు. అప్పటి వరకు తమ అవినతి బయటపడకుండా ఇప్పుడున్న ప్రభుత్వాలపై ఎదురుదాడి చేసి, ప్రజల్లో సానుభూతి పొందే ప్రయత్నాల్లో ఉన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఒక్కటేమిటి..అనేక అవలక్షణాలు కనిపిస్తున్నాయి. ఇరు తెలుగు రాష్ట్రాల్లో జగన్, కెసిఆర్ పాలనలు ఒకే తరహాలు నియంతల్లాగా సాగాయి. ప్రజలను పురుగుల్లాగా చూశారు. ప్యాలెస్‌లు వీడి ప్రజల్లోకి రాలేదు. ఇప్పటికీ ప్యాలెస్‌లు వీడి ప్రజల్లోకి రావడం లేదు. మరో మూడేళ్లు ఆగితే ..ప్రజలే మళ్లీ దిక్కులేక ఓట్లేస్తారన్న ధీమాలో ఉన్నారు. అందుకు ఇప్పుడున్న ప్రభుత్వాలపై బురదజల్లే పని ఉధృతంగా సాగించాలన్న ధోరణిని కొనసాగిస్తున్నారు. అందుకే ఇప్పుడు బురద రాజకీయాల్లో అటు వైకాపా, ఇక్కడ బిఆర్ఎస్ ఆరితేరింది. బురదలో ప్రజలను ఆదుకోవాలన్న సోయి లేకుండా చేస్తున్న విమర్శలు సిగ్గుచేటు కాక మరోటి కాదు. తమకు తప్ప ముఖ్యమంత్రి పదవిలో కొనసాగే అర్హత మరెవరికీ లేదన్న భావనలో అటు జగన్, ఇటు కెసిఆర్ ఉన్నారు. తామే మంచి పాలకులమని, ఇప్పుడున్న ప్రభుత్వాలదే బాధ్యతని గగ్గోలు పెడుతున్నారు. ప్రజలంతా ఇప్పుడు మళ్లీ కెసిఆర్ రావాలని, జగన్ కావాలని గగ్గోలు పెడుతున్నారని బాకా పత్రికల్లో రాసుకుంటున్నారు. ఇలా వారికి వారే నమ్ముతున్న ఈ ఇద్దరు నేతలు ప్రజలను కూడా నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ఇద్దరు నేతలు అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో ఎక్కడ చూసినా అభివృద్ధి జరుగుతున్నట్టుగానూ, ప్రజలు సుఖశాంతులతో జీవిస్తున్నట్లు గానూ ప్రచారం చేసుకున్నారు. బాకా పత్రికలు ఆహో ఓహో అన్నట్లు రాస్తూ వచ్చాయి. అలాంటి రాష్ట్రాల్లో ఇప్పుడు అంతా అధ్వాన్నంగా అయినట్టుగా కనిపిస్తోందని కూడా ప్రచారం చేసుకుంటున్నారు. వారి మీడియా ప్రచారం చేసే కథనాలను అనుచరగణం ప్రచారంలో ముందుకు తీసుకుని పోతోంది. సోషల్ మీడియాలో హద్దూపద్దూ లేకుండా విమర్శలు చేస్తున్నారు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో జరుగుతున్న రాజకీయాలు ఇవే. తెలంగాణలో ఇద్దరు కెసిఆర్ కుటుంబ సభ్యులు రోజూ డజన్ల కొద్దీ ఆరోపణలు చేస్తున్నారు. ఏదైనా మంచి జరిగిందని చెప్పరు. హైడ్రా మంచిని చెప్పరు. మూసీ ప్రక్షాళన తప్పంటారు. ఎరువులు కేంద్రం పంపకుండా ఉంటే అదీ ఇక్కడి ప్రభుత్వాల తప్పంటారు.

ఇలాంటి సుద్దపూసలు ప్రజల గురించి కన్నీరు కారుస్తున్నారు. ఇక ఎపిలో కూడా సిఎం చంద్రబాబుకు పనీపాటా లేదన్నట్టుగా ప్రజల్లో తిరుగుతున్నాడని జగన్ భావిస్తున్నారు. పరిపాలన చేయడం తనకు తప్ప మరెవరికీ చేతకాదని జగన్ నమ్ముతున్నారు. కెసిఆర్ కుటుంబ సభ్యులు కూడా అలాగే అంటున్నారు. కెసిఆర్ తరపున కెటిఆర్, హరీష్ రోజూ గొంతు చించుకుంటున్నారు. జగన్‌కు మాత్రం ఆయనే గొంతు చించుకోవాల్సి వస్తోంది. అడపాదడపా ఆయన అనుంగు సహచరులు సజ్జల, అంబటి, పేర్ని నాని వంటి వారు గళమెత్తున్నారు. గత తమ పాలనలో జరిగిన అక్రమాలు ప్రజలకు కొనే తెలుసు. ఎన్ని జరిగాయో ఎలా దోచుకున్నారో వారికే బాగా తెలుసు. ఈ నేపథ్యంలో అత్యపరిశీలన చేసుకోవాల్సిన వైకాపా, బిఆర్ఎస్ నేతలు ఆత్మవంచన చేసుకుంటున్నారు. వరదలొస్తే రాజధాని అమరావతి మునిగి పోతుందని అధికారంలో ఉన్నప్పుడు తాను చేసిన ప్రచారం నిజమని మళ్లీ ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. రాజధాని మునిగిపోయి ఉంటే బాగుండన్న భావనలో ఉన్నారు. నిత్యం తాము చెప్పే అబద్దాలను కొందరైనా నమ్మకపోతారా అన్నది ఈ రెండు పార్టీల నేతల భావనగా ఉంది. అందుకే రెండు రాష్ట్రాల్లో ఒకే తరహా ప్రచారం సాగుతోంది. అధికారంలో ఉన్నప్పుడు కూడా వీరి పాలన ఒకే తరహాలో అంటే నిరంకుశం గా సాగింది. తాము దివి నుంచి దిగివచ్చిన నేతలుగా ప్రచారం చేసుకున్న తెలుగు వల్లభులు ఇప్పుడు అదే కోమాలో ఉంటున్నారు. గతంలో అలా నమ్మడం వల్లనే ప్రజలు ఆ ఇద్దరు నేతలకు అధికారం కట్టబెట్టారు. అందుకే ఇప్పుడు కూడా అబద్దాలు ప్రచారం చేస్తే ప్రజలను నమ్మించవచ్చని చూస్తున్నారు. అందుకే అబద్దాలకు పదును పెడుతున్నారు. రోజూ అబద్దాల ప్రచారంలో పోటీ పడుతున్నారు. తెలంగాణలో అయితే గత పాపాలపై ఒక్క ప్రశ్నకు కూడా సమాధానం చెప్పడం లేదు. కాళేశ్వరంపై సమాధానం లేదు. ఈ కార్ రేసింగ్ పైనా నోరెత్తరు. లొట్టపీసు కేసంటారు. రేవంత్ పాలన అధ్వాన్నమని ప్రచారం చేస్తే కొందరైనా నమ్ముతారని, తమ పార్టీ వారు నమ్మి జారుకోకుండా ఉంటారని బిఆర్ఎస్ నేతల ఆరాటం. అందుకే ఈ బరితెగింపు రాజకీయాలు చేస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్, చెరువుల ఆక్రమణలు, బలవంతంగా భూములు లాక్కోవడం, అప్పులు చేయడం వంటి వాటిపై బిఆర్ఎస్ నేతలు మాట్లాడడం లేదు. పార్టీ ఫిరాయింపులపైనా సుద్దులు మాట్లాడుతున్నారు. తెలంగాణకు తామే పేటెంట్ అన్నట్లుగా వారిద్దరి

## 14న జరగబోయే రాష్ట్ర "దివ్యాంగుల సాధికారత ఫోరం (డిఈఎఫ్) కార్యవర్గ సమావేశం" ను జయప్రదం చేయండి.!

- డిఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బి సి నాగరాజు.

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు సెప్టెంబర్ 11 గురువారం**




గురువారం ఉమ్మడి జిల్లాలోని రాష్ట్ర "దివ్యాంగుల సాధికారత ఫోరం" (డిఈఎఫ్) కార్యాలయం లో అధ్యక్షులు బి సి నాగరాజు పత్రికా ముఖంగా మాట్లాడుతూ ఈ నెల 14వ తేదీ ఆదివారం ఆదోని లో జరగబోయే రాష్ట్రస్థాయి "డిఈఎఫ్ కార్యవర్గ సమావేశం" నకు తప్పకుండా ఉమ్మడి జిల్లా, రాష్ట్ర స్థాయిలోని అన్ని జిల్లాల దివ్యాంగ ముఖ్య నాయకులు హాజరు కావాలని అలాగే జయప్రదం చేయాలని ముఖ్యంగా ఈ సమావేశంలో దివ్యాంగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు, ఇబ్బందులు, ఈ మధ్య కాలంలో దివ్యాంగుల పెన్షన్ల పట్ల ప్రభుత్వ వైఖరి, 2016- దివ్యాంగుల హక్కుల చట్టం వంటి విషయాల పట్ల చర్చించుకోవడం అలాగే త్వరలో డిఈఎఫ్ వేదికగా ప్రభుత్వ ఉన్నతాధికారుల, ప్రజాప్రతినిధుల దృష్టికి దివ్యాంగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు, ఇబ్బందులు, ఈ మధ్య కాలంలో దివ్యాంగుల పెన్షన్ల పట్ల ప్రభుత్వ వైఖరి వంటి విషయాలుతీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి, భవిష్యత్తు కార్యాచరణ, జిల్లా, రాష్ట్ర స్థాయి డిఈఎఫ్ కార్యవర్గ నాయకుల, సభ్యుల విస్తరణ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించుకోవడం జరుగుతుందని, కావున ఈ కార్యక్రమానికి తప్పకుండా ఉమ్మడి జిల్లా, రాష్ట్ర స్థాయిలోని అన్ని జిల్లాల దివ్యాంగ ముఖ్య నాయకులు హాజరు కావాలని అలాగే జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఈఎఫ్ ప్రధాన కార్యదర్శి ఎం. శివశంకర్, ఉపాధ్యక్షులు కమతం వెంకటేశ్, కోశాధికారి ఆదిశేషయ్య, అడ్వైజర్ రామంజినేయులు, ఈసి మెంబర్స్ విశ్వనాథ్, ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఎస్.జి.ఎఫ్ ఆర్చరీ క్రీడలకు: కోట పాఠశాల విద్యార్థులు



### -విద్యార్థులు చదువుతూ పాటు క్రీడల్లో రాణించాలి : కౌసల్య బాయి

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు సెప్టెంబర్ 11 :**




K. సాయి చరణ్




D. దీపక్ నాయక్

నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలోని స్థానిక బైరెడ్డి నగర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కోట నందు పదవ తరగతి చదువుతున్న దేశావత్ దీపక్ నాయక్,కంభం సాయి చరణ్ లు ఈ రోజు కర్నూలు నగరంలో డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ ఔట్ డోర్ స్టేడియంలో జరిగిన 69 వ జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ -17 బాలుర ఆర్చరీ సెలెక్షన్స్ లో చక్కటి ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కౌసల్య బాయి తెలిపారు. ఈ ఎంపికల ను ఉద్దేశించి పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీనాథ్ పెరుమాళ్ళ మాట్లాడుతూ దీపక్ నాయక్ రికర్వ్ విభాగంలోనూ, సాయి చరణ్ కాంపౌండ్ విభాగంలోనూ ఎంపిక య్యారని వీరు శ్రీకాకుళం లో జరుగబో యే రాష్ట్ర స్థాయి క్రీడలలో పాల్గొంటా రని తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారు లను మరియు ఫిజికల్ డైరెక్టర్ శ్రీనాథ్ పెరుమాళ్ళ ను పాఠశాల ప్రధానో పాధ్యాయులు మరియు సిబ్బంది అభినంది ంచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రథమ సహాయకులు సాలమ్మ , సరిత , లలితమ్మ , సరోజిని దేవి , శంషాద్ బేగం, లలిత కుమారి , అనితా ఉపాధ్యాయులు వెంకట రమణ, ఈశ్వరయ్య , మల్లికార్జున రెడ్డి , రామిరెడ్డి, వెంకటేశ్వర్లు , నాగేశేషులు కంప్యూటర్ ఆపరేటర్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ప్రారంభమైన శ్రీ శ్రీ శ్రీ పోలేరమ్మ అమ్మవారి జాతర మహోత్సవము

**తిరుపతి ,ఉత్తేజిత ప్రతినిధి, సెప్టెంబర్**



**నేడు శక్తి స్వరూపిణి శ్రీ శ్రీ శ్రీ పోలేరమ్మ జాతర సందర్బంగా అమ్మవారికి ప్రభుత్వ లాంఛనాలతో పట్టు వస్త్రాలను సమర్పించిన దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వెంకటగిరి పట్టణంలో సుమారు 1.65 కోట్ల రూ వ్యయంతో భవన,ధ్యాన మందిర నిర్మాణానికి శంకుస్థాపన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అందరికీ శ్రీ శ్రీ శ్రీ పోలేరమ్మవారి దర్శన భాగ్యం కలిగించాలి.**

11శక్తి స్వరూపిణి శ్రీ శ్రీ శ్రీ పోలేరమ్మ జాతర సందర్భంగా అమ్మవారికి ప్రభుత్వ లాంఛనాలతో దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పట్టు వస్త్రాలను సమర్పించారు. గురువారం ఉదయం స్థానిక వెంకటగిరిలో వెలసిన శక్తి స్వరూపిణి శ్రీ శ్రీ శ్రీ పోలేరమ్మ జాతర సందర్భంగా జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్, స్థానిక శాసన సభ్యులు కురుగొండ్ల రామకృష్ణ, దేవాదాయ శాఖ కమీషనర్ కె. రామచంద్ర మోహన్, కమిటీ చైర్మన్ గొల్లకుంట మురళి కృష్ణ లో కలసి అమ్మవారికి పట్టు వస్త్రాలను దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వెంకటగిరి నందు కొలువైనా శక్తి స్వరూపిణి శ్రీ శ్రీ శ్రీ పోలేరమ్మ జాతర ప్రభుత్వ లాంఛనాలతో రాష్ట్ర పండుగగా నిర్వహించడం చాలా సొంతోషంగా ఉందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తరువాత రెండవ సారి ఇక్కడ భక్తులు అమ్మవారి జాతర జరుపుకుంటున్నామన్నారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని, ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా రాష్ట్రం ఉండాలని అమ్మవారిని కోరుకున్నానన్నారు. అమ్మవారిని ప్రతిష్టించి పూజలు చేయడం ఆనవాయితీగా వస్తోందని, ముఖ్యమంత్రి గారి ఆలోచన మేరకు ఈ జాతరను రాష్ట్ర పండుగగా గత సంవత్సరం నుండి నిర్వహిస్తున్నామని, ప్రభుత్వం, దాతలు, జిల్లా అధికారులు, శాసనసభ్యులు అందరూ కలిసి ఈ కార్యక్రమానికి మద్దతునిస్తున్నారన్నారు. గతంలో 5 ఆలయాల్లో మాత్రమే రాష్ట్ర పండుగ వాతావరణం ఉండేదని, కూటమి ప్రభుతం ఏర్పాటు అయ్యాక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు 11 ఆలయాలకు పెంచి, ప్రతి ఆలయానికి 50 లక్షల రూపాయల వరకు ఆర్థిక సహాయం ప్రభుత్వం ద్వారా అందిస్తున్నామన్నారు. ఈ సంవత్సరం అమ్మవారి జాతరకు 40 లక్షల రూపాయలు దేవాదాయ శాఖ నుండి విడుదల చేసిందని, ప్రభుత్వం డబ్బు ఎంత ఖర్చు పెట్టినా సామాన్య భక్తులకు అమ్మవారి దర్శనం ముఖ్యమని భావిస్తోందన్నారు. కరోనా సమయంలో శీతలయాగం చేయడం వల్ల ప్రజలు ఆరోగ్యంగా ఉన్నారన్నారు. అమ్మవారికి బంగారు ఆభరణాలు, కిరీటం, స్వర్ణ హస్తాలు, స్వర్ణ పాదాలు చేయాలని సంకల్పించి, కోటి 70 లక్షల రూపాయల విలువైన ఆభరణాలు తయారు చేశారు. శాశ్వత రాబడి కోసం 72 అంకణాల స్థలాన్ని అమ్మవారి ఆలయ ట్రస్ట్ పేరుతో మార్పు చేసి, కోటి 65 లక్షల రూపాయలతో భవన సముదాయం, ధ్యాన మందిరం నిర్మించడానికి శంకుస్థాపన చేస్తామన్నారు. అమ్మవారికి నైవేద్యం పెట్టే స్థలం కోసం త్వరలో నిర్ణయం తీసుకుంటామని, ఇది అమ్మవారి సంకల్పం అని, దానిని నెరవేర్చడమే లక్ష్యమని తెలిపారు. భక్తులందరూ గతంతో పోలిస్తే ఈ సంవత్సరం జాతరను ప్రభుత్వ లాంచనాలతో చేయడం సంతోషదాయకమని తెలిపారన్నారు. మీడియా సహకారం కోరుతూ,ఇలాంటి కార్యక్రమాలను భక్తులకు తెలిసే విధంగా ప్రసారమాధ్యమాల ద్వారా తెలియపరచాలని కోరారు. ఈ సందర్భంగా స్థానిక ఎంఎల్ఏ కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సహాయ సహకారాలతో అమ్మవారి జాతరను ఘనంగా నిర్వహించామని, ఈ సంవత్సరం ప్రభుత్వం 50 లక్షల రూపాయల నిధులు కేటాయించిందని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం తరపున అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ ఏడు జాతర గతంలో కన్నా చాలా బాగుందని భక్తులు హర్షం వ్యక్తపరిచారు. ప్రభుత్వ యంత్రాంగం కలిసికట్టుగా శ్రీ శ్రీ శ్రీ పోలేరమ్మ జాతరను విజయవంతం చేయడానికి కృషి చేశారని వారందరికీ కృతజ్ఞతలు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో వెంకటగిరిలో శ్రీ శ్రీ శ్రీ పోలేరమ్మ జాతర మనం ఈరోజు నిర్వహించుకుంటున్నామని, మనము ఈ జాతరని దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో జరుపుకుంటున్నామన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా అమ్మవారి పండుగని దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో సుమారుగా 50 లక్షల రూపాయలు ఖర్చుచేసి భక్తులందరికీ కూడా మంచి దర్శన భాగ్యం కల్పించే విధంగా చర్యలను తీసుకోవడం జరిగిందన్నారు. సుమారుగా వెయ్యి మంది పోలీస్ సిబ్బందిని నియమించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఒక మంచి దర్శన భాగ్యం కలిగించే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు గౌరవ ఎమ్మెల్యే శ్రీ కె రామకృష్ణ అదేవిధంగా మనకి ఎల్లప్పుడూ అన్ని కార్యక్రమాలకు ముందుండే మన రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రివర్యులు శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి గారు జిల్లా యంత్రాంగం అందరం కలిసి ఈ పండుగని మంచి వాతావరణంలో భక్తులందరికీ ఒక ఆహ్లాదకరమైనటువంటి వాతావరణంలో ఈరోజు అమ్మవారి దర్శన భాగ్యం కల్పించడం జరిగిందన్నారు. జిల్లా యంత్రాంగం అందరూ దగ్గరుండి ప్రత్యేక ఏర్పాట్లు చేశారన్నారు. ఈ కార్యక్రమాన్ని జిలా ఎస్.పి హర్షవర్ధన్ రాజు దగ్గరుండి నిత్యం పర్యవేక్షిస్తూ ఎలాంటి ప్రతికూల వాతావరణం కలగకుండా పోలీసు సిబ్బందిని అప్రమత్తం చేస్తూ ఆహ్లాదకర వాతావరణం ఈ అమ్మవారి జాతర జరిగే విధంగా కృషిచేసారన్నారు. అనంతరం వెంకటగిరి పట్టణంలో అందరికీ అందుబాటులో ఉండే విధంగా శాశ్వత రాబడి కోసం 72 అంకణాల స్థలాన్ని అమ్మవారి ఆలయ ట్రస్ట్ పేరుతో మార్పు చేసి, కోటి 65 లక్షల రూపాయలతో భవన సముదాయం, ధ్యాన మందిరం నిర్మించడానికి శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్.పి హర్షవర్ధన్ రాజు, గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, దేవాదాయ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు అన్నదాతకు అపార నష్టం...!

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ సెప్టెంబర్ 11**



సి.బెళగల్ మండల వ్యాప్తంగా గురువారం కురిసిన భారీ వర్షానికి వాగులు, వంకలు ఉప్పొంగి పారాయి. అసలే సరైన పంటలు లేక, పండించిన పంటలకు సరైన గిట్టుబాటు ధర లేకఇబ్బంది పడుతున్న రైతులకు భారీ వర్షంతో అపార నష్టాన్ని కలిగిస్తున్నాయి. భారీ వర్షాలతో పలుచోట్ల పంటలు మునిగి రైతులకు తీవ్ర కన్నీటిని మిగిల్చాయి. పోలకల్ గ్రామంలో భారీ వర్షానికి ఆరబెట్టిన ఉల్లి పంటలు వర్షానికి కొట్టుకుపోయాయి. ఉల్లి, మిర్చి, వరి ,పత్తి,పంటల్లో మోకాలు లోతు నీళ్లు చేరాయి. భారీ వర్షాలకు పలుచోట్ల విద్యుత్ అంతరాయం ఏర్పడింది.

**రికార్డు స్థాయిలో వర్షపాతం:**

సి.బెళగల్ మండల వ్యాప్తంగా గురువారం 47.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయిందని ఏఎస్ఓ ఆదినారాయణ తెలిపారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం రికార్డు స్థాయిలో వర్షపాతం నమోదయిందని తెలిపారు.

## జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూర్ సెప్టెంబర్ 11 :**




జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకొని విజయవంతం చేయాలని నందికొట్కూరు సీనియర్ సివిల్ జడ్జి ఏ.శోభారాణి స్థానిక పోలీస్ అధికారులతో మరియు బార్ అసోసియేషన్ న్యావాదులతో జరిగిన సమీక్ష సమావేశంలో వారు తెలిపారు. నందికొట్కూరు పట్టణంలో ని కోర్టు నందు కక్షిదారులకు అవగాహన కల్పించి లోక్ అదాలత్ ద్వారా అప్పిలు లేని తీర్పును పొందవచ్చును అన్నారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ ముఖ్యంగా న్యాయవాదులో మరియు పోలీస్ అధికారులలో సహకారం లేనిదే లోక్ అదాలతో విజయవంతం కాదు అందుకు అందరి సహకారం అందించాలన్నారు. జూనియర్ సివిల్ జడ్జి పి. రాహుల్ అంబేద్కర్ మాట్లాడుతూ, రాజీకి అర్హమైన సివిల్ మరియు క్రిమినల్ తగాదాలను పరిష్కరిస్తామని అని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో డి.ఎస్.పి రామంజి నాయక్, అసోసియేషన్ అధ్యక్షులు వి. శరభయ్య, సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు, రూరల్ సీఐ సుబ్రహ్మణ్యం, పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## తురకపాలెంపై అధ్యయన బృందం ఏర్పాటు

గుంటూరు: గుంటూరు జిల్లా తురకపాలెంలో మరణాలకు కారణం తెలుసుకునేందుకు ప్రభుత్వం మరణ అధ్యయన బృందాన్ని ఏర్పాటు చేసిందని డీఎంహెచ్‌వో విజయలక్ష్మి తెలిపారు. నివేదిక వచ్చిన తర్వాత మరణాలకు కారణం తెలుస్తుందన్నారు. ఆర్ఎంపీ వైద్యుడు అధిక మోతాదులో యాంటీ-బయాటిక్స్ ఇవ్వకూడదని, అందుకే అతని క్లినిక్ సీజ్ చేశామని తెలిపారు. గ్రామంలో తాగునీరు సురక్షితమని నివేదికలు వచ్చాయని, గతవారం రోజుల్లో జీజీహెచ్ ల్యాబ్‌లో చేసిన బ్లడ్ కల్చర్ పరీక్షల్లో మెలాయాయిడోసిన్ బయటపడలేదని చెప్పారు. ఈ నమూనాలను మరోసారి ఎయిమ్స్‌కు పంపుతామన్నారు.

## జి నాగముని మర్యాదపూర్వకంగా కలిసి : అభినందించిన న్యాయవాదులు

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు సెప్టెంబర్ 11 :**




కర్నూలు పట్టణంలో, ఏపీ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ నామినేటెడ్ పదవికి ఉమ్మడి కర్నూలు జిల్లా మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ %ట% న్యాయవాది- జి.నాగముని ఎంపిక అయినందున కర్నూలు జిల్లా బారోస నందు అభినందించిన పశువుల లోకేష్ రాజు మరియు న్యాయవాదులు మధుసూదన్, జహంగీర్ భాష మహబూబ్ బాషా రాజేంద్రలు మర్యాదపూర్వకంగా కలిసి, పూల బొకే చేతికి అందించి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు.

## వాగులో చిక్కుకున్న ఆర్టీసీ బస్సు ... ప్రయాణికులకు నరకయాతన

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ సెప్టెంబర్ 11**




సి.బెళగల్ మండలం పోలకల్ గ్రామ సమీపంలోని జింకల వాగులో ఆర్టీసీ బస్సు చిక్కుకొని ప్రయాణికులు నరకయాతన అనుభవించారు. గురువారం తెల్లవారుజామున 5 గంటల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగిపొర్లాయి. కర్నూల్ నుండి ఎమ్మిగనూరు వెళ్తున్న ఎమ్మిగనూరు డిపోకు చెందిన ఏపీ29జడ్ 1036 బస్సు పోలకల్ గ్రామంలోని జింకల వాగులో వర్షం నీటికి చిక్కుకొని ప్రయాణికులు నరకయాతన అనుభవించారు. వరద ప్రవాహం ఉధృతంగా ఉన్న డ్రైవరు బస్సు వాగు దాటించే క్రమంలో వాగు మధ్యలో బస్సు ఆగిపోయింది. బస్సు లోని 54 మంది ప్రయాణికులు వాగులో చిక్కుకొని అర్థగంటసేపు బస్సులోనే ఉండిపోయారు. బస్సులోని ప్రయాణికునికి ఫిట్స్ వచ్చి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. బస్సు జింకల వాగులో చిక్కుకున్న విషయాన్ని తెలుసుకున్న పోలకల్ గ్రామస్తులు ట్రాక్టర్కు తాడు కట్టి ట్రాక్టర్ సహాయంతో బస్సును అతికష్టం మీద బయటకు తీసుకొచ్చారు. దీంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. ధైర్యం చేసి బస్సును ట్రాక్టర్ సహాయంతో బయటకు తీసుకొచ్చిన ట్రాక్టర్ డ్రైవర్ మహిమ రాజును ప్రయాణికులు గ్రామస్తులు అభినందించారు.

ఘటనా స్థలాన్ని సి.బెళగల్ మండల కన్వీనర్ చంద్రశేఖర్, తెలుగుదేశం నాయకులు అమర్నాథ్ సందర్శించి ప్రయాణికుల కష్టాలు తెలుసుకున్నారు. బస్సు వంకలో చిక్కుకుపోవడంతో కిలోమీటర్ మేర వాహనాలు వంకకు ఇరువైపులా ఆగిపోయాయి. జింకల వాగు పై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు ఇప్పటికే పలుమార్లు ఆర్ అండ్ బి అధికారులకు వినతి పత్రాలు అందజేసిన ఫలితం మాత్రం రావడం లేదని, వర్షం వచ్చిన ప్రతిసారి వాగు దాటాలంటే కష్టంగా ఉందని గ్రామస్తులు తెలిపారు.

## 30 క్వార్టర్ బాటిల్ స్వాధీనం..వ్యక్తి అరెస్ట్

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు సెప్టెంబర్ 11 :**



30 క్వార్టర్ బాటిల్లను స్వాధీనం చేసుకుని ఒక వ్యక్తిని అరెస్టు చేసినట్లు నందికొట్కూరు రూరల్ సీఐ సుబ్రహ్మణ్యం వెల్లడించారు. గురువారం ఆయన మాట్లాడుతూ..మిడ్తూరు మండలం వెస్ట్ ప్రాతకోటలో పులి కంటి మద్దిలేటి అనే వ్యక్తి నుండి 30 క్వార్టర్ బాటిల్లను స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. పులి కంటి మద్దిలేటి నందికొట్కూరులో వివిధ వైన్ షాపులలో వాటర్ బాటిలను కొనుక్కొని గ్రామంలో వాటిని అధిక ధరలకు అమ్ముతుండగా వెస్ట్ ప్రాతకోట లోని మార్కెట్ వద్ద ఉన్న ఎంపియుపి స్కూల్ దగ్గర పులి కంటి మద్దిలేటిని అరెస్టు చేశామని తెలిపారు.అతనిపై ముచ్చుమర్రి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు వివరాలు వెల్లడించారు.

# డా.బి.ఆర్.అంబేద్కర్ భవన నిర్మాణానికి రూ.50 లక్షల రూపాయలతో ప్రతిపాదనలు సిద్ధం

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు**

పంచాయతి రాజ్ శాఖ ఎస్.ఇ.కు, సోషల్ వెల్ఫేర్ డి.డి. కు డిటెయిల్డ్ ఎస్టిమేట్ నివేదికను అందజేసిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవన సాధన కమిటి

తేది:11-9-2025,ఎమ్మిగనూరు టౌన్ ఎమ్మిగనూరు పట్టణంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భవన నిర్మాణానికి సర్వేనెంబర్లు 251/1, 251/3 లో గల విస్తీర్ణం: 1.60 ఎకరముల భూమిని ప్రభుత్వం 2018 లో కేటాయించింది. అందులో భవన నిర్మాణాన్ని చేపట్టేందుకుగాను నిధులు కేటాయింపు విషయములో కమిటి సభ్యులు సంబంధిత అధికారులకు విన్నవించడంతో కర్నూలు జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా గారి ఆదేశాల మేరకు సాంఘిక సంక్షేమ శాఖ జీ.వో. ఎం.ఎస్. నెంబర్: 35 %ాబొా (దీబంస% -1) డిపార్ట్ మెంట్ తేది:4-6-2013 డిపిఆర్ మేరకు ప్రణాళిక సిద్ధం చేయాలని పంచాయతీరాజ్ శాఖ ను



ఆదేశించడంతో పంచాయితీ శాఖ ఇంజనీరు జయన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భవన సాధన కమిటి సభ్యులతో కలసి స్థలాన్ని పరిశీలించి, రూ.50 లక్షల వ్యయంతో భవన నిర్మాణం చేపట్టేందుకు ప్రతిపాదనల(డిటెయిల్డ్ ఎస్టిమేట్ ) ను సిద్ధం చేసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఈఈ) ఆదోని వారికి పంపడం జరిగింది.ఈ.ఈ.ఆదోని వారు డిపిఆర్ రిపోర్టును కర్నూలు ఎస్.ఇ.కు సిఫారసు చేయడంతో ఆ కాపీలను కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు యస్.దేవసహాయం, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భవన సాధన కమిటి చైర్మన్ కదిరికోట ఆదెన్న, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జి.ఆనంద్ చైతన్య మాదిగలు గురువారం కర్నూలు నగరంలోని పంచాయతీరాజ్ శాఖ కార్యాలయంలో సూపరిండెంటింగ్ ఇంజనీరు (ఎస్.ఇ) ఐ.వేణుగోపాల్ గారిని, సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ రాధిక గారిని కలిసి డీటెయిల్డ్ ఎస్టిమేట్ కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా కమిటి నేతలు ఎస్.ఇ గారిని శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. భవన నిర్మాణానికి తక్షణ చర్యలు తీసుకొని, నిధులు మంజూరు చేసి దళితుల చిరకాల ఆకాంక్షను నెరవేర్చాలని అధికారులను కోరారు. సందర్భంగా డా.బి.ఆర్. అంబేద్కర్ భవన సాధన కమిటి చైర్మన్ కదిరికోట ఆదెన్న మాట్లాడుతూ... అంబేద్కర్ భవన స్థలాన్ని 2018 లో ఆరు ఏళ్ళ సుదీర్ఘ పోరాట ఫలితంగా మా కమిటీ సాధించిందని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో ఈ నెల 13 న ఎమ్మిగనూరు పట్టణంలో కుర్ణి కళ్యాణ మండపం నందు దళితుల సమ్మేళన సభ ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## ఎమ్మిగనూరు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ మరియు మూడు మండలాల ఎంపీడీవోలు, ఇతర అధికారులతో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి సమీక్ష నిర్వహించారు.

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

ఎమ్మిగనూరు సెప్టెంబర్ 11 గురువారం పట్టణంలోని మూడు మండలాల ఎంపీడీవోల సంచ సమావేశం బి వి వానాకాలం సీజన్‌లో పట్టణంలో డ్రైనేజీ, తాగునీటి సమస్యలు పరిష్కరించడంతో పాటు పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా చేపట్టాలని, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.అనంతరం పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని హెల్త్ కేర్ సెంటర్లు, ఏరియా ఆస్పత్రి వైద్యులు, సిబ్బందితో ఎమ్మెల్యే సమావేశమయ్యారు. సీజనల్ వ్యాధులు, డెంగ్యూ వంటి వ్యాధుల నివారణ మరియు వ్యాధుల నియంత్రణ పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు.





## టిటిడి పరిపాలనా భవనంలోని పలు శాఖలను పరిశీలించిన టిటిడి ఈవో

### అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేసిన శ్రీ అనిల్ కుమార్ సింఘాల్

**తిరుపతి,ఉత్తేజిత ప్రతినిధి, సెప్టెంబర్ 11**

. తిరుపతి టిటిడి పరిపాలనా భవనంలోని పలు శాఖలను ఈవో శ్రీ అనిల్ కుమార్ సింఘాల్ గురువారం ఉదయం సందర్శించారు. మొదటగా అకౌంట్స్, అన్నదానం, బోర్డు సెల్, ఐ.టి, సోషల్ మీడియా, ఇంజనీరింగ్, ఎడ్యుకేషన్, ప్రజా సంబంధాల కార్యాలయం, ఎస్టేట్ కార్యాలయాలను సందర్శించి సదరు అధికారులు,



సిబ్బందితో మాట్లాడారు. ఈ సందర్భంగా టిటిడి ఈవోకు అధికారులు, సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, ఉద్యోగులు నూతన సాంకేతికతను మరింతగా అందిపుచ్చుకుని వేగవంతంగా సేవలు అందించాలని సూచించారు. అంతకుముందు ఈవో ఛాంబర్ లో శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం, శ్రీ గోవిందరాజ స్వామి వారి ఆలయం, శ్రీకోదండరామ స్వామి ఆలయం, శ్రీ కపిలేశ్వర స్వామి ఆలయం నుండి వచ్చిన వేద పండితులు శ్రీ అనిల్ కుమార్ సింఘాల్ కు వేదాశీర్వచనం చేశారు.

ముందుగా టిటిడి పరిపాలనా భవనానికి టిటిడి ఈవో చేరుకోగానే, పలువురు ఉన్నతాధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, సిబ్బంది స్వాగతం పలికారు.టిటిడి ఈవో వెంట ఎఫ్ఏ అండ్ సిఏవో శ్రీ ఓ. బాలాజీ, అదనపు ఎఫ్ఏసిఏవో శ్రీ రవిప్రసాద్, చీఫ్ ఇంజనీర్ శ్రీ టి.వి. సత్యనారాయణ తదితరులు ఉన్నారు.టిటిడి పరిపాలనా భవనంలోని పలు శాఖలను పరిశీలించిన టిటిడి ఈవో.

## మండలాల వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు

వర్షం వలన ఇబ్బందులకు గురి అవుతున్న సజ్జ పంట రైతులు.

**తుగ్గలి/మద్దికేర: ఉత్తేజిత న్యూస్:**



తుగ్గలి మరియు మద్దికేర మండలాల వ్యాప్తంగా గురువారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి.తుగ్గలి మండలం నందు 45.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు రెవెన్యూ అధికారులు తెలియజేశారు. అదేవిధంగా మద్దికేర మండల వ్యాప్తంగా 97.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు రెవెన్యూ అధికారులు తెలియజేశారు.రాత్రి నుండి కురిసిన భారీ వర్షానికి పలు గ్రామాలలో వంకలు పొంగిపొర్లి రాకపోకలను నిలిపివేశాయి.ఉప్పర్లపల్లి గ్రామం నుండి ప్యాపిలి కు వెళ్లే రహదారిపై వర్షపు నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది.సజ్జ పంట కోతకు రావడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలాల వ్యాప్తంగా రైతులు కోసిన సజ్జ కంకులను కుప్పవేసి తార్పాలిన్ లతో కప్పి ధాన్యాన్ని భద్రపరచుకుంటున్నారు.అధిక వర్షాల పట్ల రైతులందరూ అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ,వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు తెలియజేశారు.

## నారా లోకేష్ కృషితో నేపాల్ నుంచి స్వస్థలాలకు తెలుగు ప్రజలు.

ఎమ్మెల్యే గిత్త జయసూర్య.

**ఉత్తేజిత ప్రతినిధి.. నందికొట్కూరు : సెప్టెంబర్ 11.**



నారా లోకేష్ కృషితో నేపాల్ నుంచి స్వస్థలాలకు తెలుగు ప్రజలు సురక్షితంగా చేరుకుంటున్నారని తెలుగు వారి ఆపదకే అడ్డుగా మంత్రి నారా లోకేష్ నిలిచారని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు.గురువారం అల్లూరు లో ఎమ్మెల్యే గిత్త జయసూర్య పత్రిక సమావేశంలో మాట్లాడారు. నేపాల్ లో జరుగుతున్న మారణోమంలో తెలుగు వారు ఉన్నారని తెలియగానే ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకుండా మంత్రి స్పందించారన్నారు.

అనంతపురం పర్యటనను రద్దు చేసుకుని సహాయక చర్యలను వేగవంతం చేశారు అన్నారు.బాధితులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారన్నారు.మానవీయ స్పందన, తమ ప్రజల పట్ల ప్రభుత్వానికి ఉన్న బాధ్యతను లోకేష్ చాటి చెప్పారు అన్నారు.కేంద్రం అండతో సమన్వంతో ఆపదలో ఉన్న ఒక్కొక్కరినీ సురక్షితంగా రక్షించడానికి లోకేష్ పక్కా వ్యూహంతో ముందుకు కదిలారన్నారు.నేపాల్లో జరుగుతున్న అల్లర్లలో చిక్కుకున్న సుమారు 215 తెలుగు ప్రజలను సురక్షితంగా తిరిగి తీసుకురావడంలో మంత్రి లోకేష్ కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారికి ఎప్పుడు ఎక్కడ ఆపద వచ్చినా ఆదుకోవడంలో తెలుగుదేశం పార్టీ ముందుంటుందన్న విషయం మరోసారి రుజువు చేశారని ఎమ్మెల్యే తెలిపారు. సమావేశంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వతంత్ర సమరయోధులు బహుజనుల

### హక్కుల పరిరక్షకుడు మాజీ భారత్ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ కాంస్య

### విగ్రహం ఏర్పాటు అంబేద్కర్ భవన నిర్మాణం ఎస్సీ కమ్యూనిటీ హాల్ ఏర్పాటు

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు సెప్టెంబర్ 11 గురువారం పట్టణంలో**



బహుజనుల ఆశాజ్యోతి ఎమ్మిగనూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ బివి జయ నాగేశ్వర్ రెడ్డి గారితోనే సాధ్యంఅంబేద్కర్ భవనానికి స్థలంకేటాయించినది .అంబేద్కర్ భవన నిర్మాణాన్ని పూర్తిచేసేది. బివి గారేఎమ్మిగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ దళిత నాయకులు ఈ సందర్భంగా ఎమ్మిగనూరు నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ దళిత నాయకులు మాట్లాడుతూ... దళిత ప్రజల స్వేచ్ఛ సమానత్వం హక్కులు రాజ్యాధికారం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం.. 27 దళిత సంక్షేమ పథకాల ప్రదాత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఎస్సీ కులాలలో 59 కులాల సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా ఏబిసిడి వర్గీకరణ చేసి దళితుల అభివృద్ధి సంక్షేమనే ఆకాంక్షించినటువంటి నేత బాబు .. అదేవిధంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి మరియు బాబు జగ్జీవన్ రామ్ గారి ఆలోచన విధానంతో అట్టడుగు వర్గాల దళిత శ్రేయస్సు తన ధ్యేయంగా భావించి ఎస్సీ కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించిన ఘనత డాక్టర్ బి వి.జయా నాగేశ్వర్ రెడ్డి గారిదే. బాబు జాగ్ జీవన్ రామ్ కాంస్య విగ్రహం మరియు అంబేద్కర భవన నిర్మాణ స్థలం రావడానికి ముఖ్యులు డాక్టర్ బి వి.జయ నాగేశ్వర్ రెడ్డి గారి.. ఎమ్మెల్యే బి వి.జయ నాగేశ్వర్ రెడ్డి గారిని ఎమ్మిగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ దళిత నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి స్వతంత్ర సమరయోధులు భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ కాంస్య విగ్రహం మరియు అంబేద్కర్ భవన స్థల నిర్మాణం చేపట్టి .. దళితుల ఆకాంక్ష అయిన ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మించాలని ఎమ్మిగనూరు నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు దావీదు, ఎమ్మిగనూరు టౌన్ దళిత నాయకులు, నందవరం మండలం నాయకులు ప్రకాష్ , గుడికల్ ఎమ్మిగనూరు మండల దళిత నాయకులు దేవదాసు , హాలహర్వి ఏసుదాసు ,శాలెం, అంబేద్కర్ ,మారెప్ప, మణి, మల్లెల ఆల్ఫ్రెడ్ రాజుగారు దళిత నాయకులు అందరు కలిసి ఎమ్మిగనూరు నియోజకవర్గ శాసనసభ్యులకు బి వి.జయ నాగేశ్వరెడ్డి గారికి వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా దళిత నాయకులు వీరందరూ మాట్లాడుతూ... అంబేద్కర్ భవనం నిర్మాణం మరియు బాబు జగ్జీవన్ రామ్ గారి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు ఒక్క బీవీ గారితోనే. దళితుల ఆకాంక్షను తీర్చి ఎమ్మిగనూరు నియోజకవర్గ చరిత్రలో దళిత ప్రజల్లో సుస్థిర స్థానం సంపాదించుకోబోతున్నారు. కాబట్టి ప్రతిపక్షాలు అంబేద్కర్ స్థల విషయంలో ఎన్ని కుట్రలు చేసినా చివరకు నేనే మార్గము జీవము సత్యము అన్నట్లు . బివి గారి దగ్గరకు రావలసిందే.. బీవీ గారితోనే అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ మరియు భారత ఉపప్రధాని కాంస్య విగ్రహం బివి గారితోనే సుసాధ్యం. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు కనక వీడు యువరాజ్, చిన్న పోతప్ప, సింగినేటి నరసన్న .కదరికోట అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు

ముఖ్యమంత్రి కు,ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలియజేసిన బాధిత కుటుంబ సభ్యులు.

**తుగ్గలి: ఉత్తేజిత న్యూస్:**




నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండ లోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు గురువారం రోజున పత్తికొండ శాసనసభ్యులు కేఈ శ్యాంబాబు ప్రభుత్వం నుండి విడుదల అయిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తుగ్గలి మండల పరిధిలోని గల జొన్నగిరి గ్రామానికి చెందిన తలారి అశ్విని కు 1,30,152 రూపాయల,శంకరబండ నరసింహులు కు 59,258 రూపాయల చెక్కులను ఎమ్మెల్యే శాంబాబు అందజేశారు.ఈ సందర్భంగా బాధితులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు,పత్తికొండ శాసనసభ్యులు కేఈ శ్యాంబాబు కు బాధితులు,బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఓబులేషు, గిరిజన సలహా మండలి సభ్యులు వెంకటపతి,పగిడిరాయి ఈశ్వర్ రెడ్డి, వెంకటస్వామి,తిమ్మయ్య చౌదరి,బీసీ సెల్ మండల అధ్యక్షుడు సంఘాల కృష్ణ, హెూటల్ మల్లి,లక్ష్మణ స్వామి,బాధిత కుటుంబ సభ్యులు,తదితర టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# దళిత సమ్మేళన సభను జయప్రదం చేయండ

### కరపత్రంలను విడుదల చేసిన KVPS నాయకులు

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

ఎమ్మిగనూరు సెప్టెంబర్ 11 గురువారం పట్టణంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భవనమునకు రూ.2 కోట్లు నిధులు మంజూరు చేయాలని, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కాంక్ష విగ్రహం నెలకొల్పాలన్న డిమాండ్లతో ఈ నెల 13 న కు ర్ణి కళ్యాణ మండపం నందు తలపెట్టిన "దళితుల ఆత్మీయ సమ్మేళన సభ" కు దళిత, గిరిజనులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని KVPS మండల ప్రధాన కార్యదర్శి ఎస్ తిమ్మన్న, ఉపాధ్యక్షులు కలగొట్ల రాజా రమేష్ లు పిలుపునిచ్చారు. ఈరోజు కలుగొట్ల నాగలాపురం పార్లపల్లి గ్రామాలలో కరపత్రంలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ లు రెండు కళ్ళు లాంటి వాళ్ళని పేర్కొన్నారు.



ఎమ్మిగనూరు మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం నెంబర్:153/2012 ఆమోదం మేరకు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ గారి కాంస్య విగ్రహాన్ని నెలకొల్పాలని కోరారు. పార్టీలకతీతంగా జరిగే "దళితుల ఆత్మీయ సమ్మేళన సభ" కు మాల, మాదిగ,బేడ,బుడగ జంగాలు, ఎరుకల సామాజిక వర్గాలు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లిSFIమండల అధ్యక్షులు రాము, KVPS నాయకులు సోగనూరు రాముడు, ఈరన్న, రామలింగప్ప, ఏసన్న, రవి, బి నాగరాజు, బతకన్నా, నరసింహులు, బసిగిరి ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 16న బెంగళూరు శ్రీ వేంకటేశ్వర స్వామి వారి పవిత్రోత్సవాలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, సెప్టెంబర్ 11.**




బెంగుళూరులోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో సెప్టెంబర్ 17 నుండి 19వ తేదీ వరకు జరుగనున్న పవిత్రోత్సవాలకు 16వ తేదీ మంగళవారం సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ జరుగనుంది. యాత్రికుల వల్లగానీ, సిబ్బంది వల్ల గానీ తెలియక జరిగే దోషాల వల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా నివారించేందుకు ప్రతి ఏడాదీ మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలు నిర్వహిస్తుంటారు.పవిత్రోత్సవాల సందర్భంగా సెప్టెంబర్ 17వ తేదీ బుధవారం ఉదయం 8.30 గం.ల యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. అనంతరం 10.30 గం.ల నుండి 11.30 గం.ల వరకు స్నపన తిరుమంజనం, సాయంత్రం 06.30 గం.లకు పవిత్ర ప్రతిష్ఠ చేపడుతారు.సెప్టెంబర్ 18వ తేదీన ఉదయం స్నపన తిరుమంజనం, తదుపరి పవిత్ర సమర్పణ, కుంభ ప్రదక్షిణ, ఆచార్య బహుమానం, ఆశీర్వచనం తదితర వైదిక కార్యక్రమాలతో పవిత్రోత్సవాలు ముగియనున్నాయి. గృహస్తులు(ఇద్దరు) రూ.1,000/- టికెట్ కొనుగోలు చేసి ఈ పవిత్రోత్సవాల ఆర్జితసేవలో పాల్గొనవచ్చు. గృహస్తులకు ఒక ఉత్తరియం, ఒక రవికె, ఒక లడ్డూ, వడ, ఒక పవిత్రం బహుమానంగా అందజేస్తారు. పవిత్రోత్సవాల కారణంగా సెప్టెంబరు 19న అభిషేకం (ఏకాంతం), సెప్టెంబరు 20న కల్యాణోత్సవం ఆర్జిత సేవలను టిటిడి రద్దు చేసింది.

ఉత్తేజిత దినపత్రిక





# డబ్బు సంపాదించాలనుకుంటున్నారా..



డబ్బు సంపాదించడం చాలా ముఖ్యం. కానీ, అందరూ ఇలా చేయలేరు. దీనికోసం సీక్రెట్స్ పాటించొచ్చు. అవేంటో తెలుసుకోండి. డబ్బు ఉంటే ఏ తప్పులు చేసినా పట్టించుకోరు. డబ్బుకి లోకం దాసోహం. అందుకే, చాలా మంది డబ్బు సంపాదించాలనుకుంటారు. ఇది ఆలోచనలో ఉంటుంది. కానీ, ప్రయత్నాల్లో ఉండదు. అలాంటి వారు కొన్ని టిప్స్ ఫాలో అయితే ఈజీగా మనీని సంపాదించొచ్చు. ధనవంతులు అవ్వాలంటే కొన్ని ఫాలో అవ్వాలి. అవేంటో తెలుసుకోండి.


పెట్టుబడులు..డబ్బు సంపాదించాలంటే ముందుగా వచ్చే డబ్బుని కొన్ని చోట్ల పెట్టుబడులు పెట్టాలి. ఇలా పెడుతుంటే రోజులు మారే కొద్దీ మీ డబ్బు రెట్టింపు అవుతుంది. అయితే, అవి జెన్యూన్ అవునో కాదో తెలుసుకోండి. లేకపోతే మోసపోయే ప్రమాదముంది. అప్‌డేట్ అవ్వడం.. అదే విధంగా ముందుగా ప్రభుత్వాలు ఇచ్చే స్కీమ్స్, కొత్తగా వచ్చే మార్కెట్ అప్ డేట్స్ గురించి తెలుసుకోవాలి. కొన్ని సంస్థలు తక్కువ వ్యవధిలోనే మీ డబ్బుకి ఎక్కువ డబ్బుని కలిపి అదనంగా ఇస్తారు. వాటి గురించి తెలుసుకోవడానికి బిజినెస్ ఎక్స్‌పర్ట్స్‌ని అడిగి తెలుసుకోండి. వీటి వల్ల మీకు చాలా వరకూ అవగాహన వస్తుంది.

స్మార్ట్ వర్క్.. అందరికీ ఉండేది ఒకే సమయం. కానీ, దానిని విభజించుకునే పద్ధతి వేరుగా ఉంటుంది. డబ్బు సంపాదించే వారు హార్డ్ వర్క్ కంటే స్మార్ట్ వర్క్‌కి ఇంపార్టెన్స్ ఇస్తారు. తమ డబ్బుని త్వరగా పెంచుకునేందుకు మార్గాలను అన్వేశిస్తారు. అదే విధంగా, మనీ మేనేజ్‌మెంట్, ట్యాక్సేషన్, ఇన్వెస్ట్‌మెంట్ పద్ధతులు ఇలా ఒక్కో విషయం గురించి ఆలోచించి అలా పెట్టుబడులు పెట్టి డబ్బు సంపాదిస్తారు.


చివరిగా.. డబ్బు సంపాదించడం ముఖ్యమే. కానీ, అందుకోసం ఎలా అయినా డబ్బు సంపాదించడం కాకుండా సరైన పద్ధతిలో డబ్బు సంపాదించాలి. అదే విధంగా ఈ వేటలో పడి మీ కుటుంబంతో గడిపే విలువైన సమయాన్ని దూరం చేసుకోవద్దు. అన్ని ఆస్వాదిస్తూనే మీ డబ్బుని పెంచుకునే ప్రయత్నం చేయండి. ఆల్ ది బెస్ట్











# ఈ వ్యాయామాలు చేస్తే.. మీ చేతులు నాజూగ్గా మారతాయి..!



కొంతమంది చేతులు లావుగా ఉంటాయి. వీళ్లు స్లీవ్‌లెస్ వేసుకోవడానికి అంతగా ఇష్టపడరు. చేతులను నాజూగ్గా మార్చడానికి కొన్ని వ్యాయామాలు సహాయపడతాయి. చాలామంది అమ్మాయిలు, మహిళలు.. స్లీవ్‌లెస్, షార్ట్‌హ్యాండ్స్ ఉన్న టాప్స్ వేసుకోవడానికి వెనకాడుతూ ఉంటారు. ఎందుకంటే వారి చేతులు బాగా లావుగా ఉండడమే. చాలామందికి మోచేతికి పైన కొవ్వు పేరుకుని చేతులు వదులుగా కనిపిస్తుంటాయి. దీనితో వాటిని కవర్ చేసుకోవడానికి.. లాంగ్ హ్యాండ్స్ ఉన్న డ్రెసెస్ మాత్రమే వేసుకుంటూ ఉంటారు.. స్లీవ్‌లెస్, షార్ట్‌హ్యాండ్స్ వేసుకోవడానికి ఎబ్బెట్టుగా ఫీల్ అవుతాయి. అయితే.. లావుగా ఉన్న చేతులను కొన్ని వర్కవుట్స్‌తో నాజూకుగా మార్చుకోవచ్చు. అవేంటో ఈ స్టోరీలో చూద్దాం. పుషప్స్... నేలమీద బోర్లా పడుకోవాలి. రెండు చేతులను దూరంగా, అరచేతులు భూమికి ఆనేలా ఉంచాలి. అలాగే పాదాలను మునివేళ్లపై ఉంచి శరీరాన్ని అంతటినీ నెమ్మదిగా పైకిలేపి తిరిగి యథాస్థానానికి తేవాలి. ఛాతీ నుంచి మోకాళ్లవరకు భూమికి నెమ్మదిగా తాకేలా చేయాలి. తిరిగి వెంటనే శరీరాన్ని అరచేతులపై బ్యాలెన్స్ చేసుకుంటూ పైకి లేపాలి. ఈ వ్యాయామాన్ని కొత్తగా మొదలుపెట్టేవారు అయిదు నుంచి పదిసార్లు చేస్తే చాలు. ఇలా పుషప్స్ చేయడం ద్వారా చేతులు, భుజాల్లోని కండరాలు బలపడతాయి. చేతులలో కొవ్వు కరుగుతుంది. ఛాతీ, భుజాలు, కాళ్ల కండరాలతోపాటు నడుమునీ దృఢంగా చేస్తుందట. కాబట్టి, వారంలో కనీసం మూడు, నాలుగు రోజులు ఇవి చేయడం మంచిదని నిపుణులు అంటున్నారు.

బైసప్ కర్ల్స్.. చేతులలో కొవ్వు కరిగించడానికి.. 5 నుంచి 15 కేజీల మధ్య మీరు ఎత్తగలిగే వెయిట్ తీసుకోండి. వెన్నుని నిటారుగా ఉంచి, మోకాళ్లను మాత్రం కాస్త వంచి వాటిని నెమ్మదిగా భుజం వరకూ తీసుకురావాలి. ఆపై చేతి కండరాల్ని గట్టిగా హోల్డ్ చేయాలి. రెండు నిమిషాలాగి నెమ్మదిగా వదులుతూ యథాస్థానానికి చేతిని తీసుకురావాలి. ఇలా రోజూ ఐదారుసార్లు చేయాలి.

ట్రైసప్ ప్రెస్.. చేతుల్ని టోన్ చేయడానికి ఇది బెస్ట్ ఎక్స్‌అర్‌సైజ్. ముందుగా మీ పాదాలను భుజం వెడల్పులో ఉంచి, వెన్నుని నిటారుగా పెట్టి నిలబడండి. రెండు చేతులతో డంబెల్స్ పట్టుకోండి. ఆపై చేతుల్ని వదులుగా చేసి రెండు చేతులతో వెయిట్స్‌ని తలవెనక్కి తీసుకెళ్లండి. ఇప్పుడు చేతి కండరాల్ని బిగించి, నెమ్మదిగా వదలండి. ఇలా పది సార్లు చేస్తే సరి. కొవ్వు కరిగి చేతులు నాజూగ్గా మారతాయి. ఆర్మ్ సర్కిల్స్... నిటారుగా నిల్చొని రెండు చేతులను చాపి, వాటిని సర్కిల్ లాగా గుండ్రంగా తిప్పాలి. తర్వాత డైరెక్షన్ మార్చి మళ్లీ తిప్పాలి. ఇలా 30 సర్కిల్స్ చేయాలి. ఇలా చేయడం ద్వారా చేతుల్లోని కొవ్వు కరుగుతుంది. హ్యాండ్ స్ట్రెచ్... రెండు చేతులను వెనక్కి వంచి ఒకదాని సాయంతో మరొక దాన్ని బలంగా సాగదీయాలి. చేతులను ఇలా స్ట్రెచ్ చేయడం ద్వారా అక్కడి చర్మం బిగుతుగా మారుతుంది.

# నిద్రపోయేప్పుడు ఈ పొరపాట్లు చేస్తే.. మొటిమలు వస్తాయ్..!



అమ్మాయిలను ఎక్కువగా ఇబ్బందిపెట్టే.. సౌందర్య సమస్యల్లో మొటిమలు మొదటి ప్లేస్‌లో ఉంటాయి. మొటిమల కారణంగా నొప్పి, వాపు కూడా బాధపెడుతూ ఉంటాయి. మొటిమలు, మొటిమల కారణంగా వచ్చే మచ్చలు, గుంతలు మన ముఖాన్ని అందవిహీనంగా మారుస్తాయి. కాలుష్యం, శరీరంలో వేడి, అధిక సెబమ్ విడదల కావడం, హార్మోన్ల అసమతుల్యత, పోషకాహార లోపాలు, జన్యుపరమైన సమస్యలు వంటి కారణాల వల్ల మొటిమల సమస్య వేధిస్తూ ఉంటుంది. అంతేకాదు, మనం నిద్రపోయే విధానం కారణంగానూ, నిద్రపోయేప్పుడు మనం చేసే పొరపాట్ల కారణంగా మొటిమల సమస్య ఎదురయ్యే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు.

మేకప్ రిమూవ్ చేయకుండా నిద్రపోతున్నారా..

కొంతమంది ఓపిక లేక, నిర్లక్ష్యం కారణంగానూ..







కొందరు మేకప్ రిమూవ్ చేయకుండానే నిద్రపోతూ ఉంటారు. కొందరైతే మేకప్ సరిగ్గా రిమూవ్ చేయకుండా నిద్రపోతూ ఉంటారు. ఫలితంగా చర్మ రంధ్రాల్లో మేకప్ అవశేషాలు ఉండిపోయి.. మూసుకుపోతాయి. తద్వారా మొటిమలొస్తాయి. అంతేకాదు, మనం నిద్రపోయినప్పుడు.. శరీరంలో ఒత్తిడి హార్మోన్ కార్టిసాల్ స్థాయిలు పూర్తిగా పడిపోతాయి. తద్వారా చర్మంలో ఎక్కువ కొలాజెన్ ఉత్పత్తై.. చర్మాన్ని రిపేర్ చేస్తుంది. ఇది మన సౌందర్యాన్ని పెంచుతుంది. ఇది జరగాలంటే.. చర్మంపై ఎలాంటి మేకప్ ఉత్పత్తులు లేకుండా, క్రీమ్‌లు వాడకుండా ఉండడం మంచిది.

తలకు నూనె ఎక్కువ పెడుతున్నారు..

కొందరు ఉదయం తలస్నానం చేయవచ్చని.. రాత్రి పూట తలకు, జుట్టుకు ఫుల్‌గా నూనె పెట్టి నిద్రపోతుంటారు. అయితే, దీనికారణంగా.. మొటిమల సమస్య ఎదురయ్యే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు. కుదుళ్లలోని జిడ్డుదనం పరోక్షంగా ముఖ చర్మంపై సీబమ్ ఉత్పత్తిని పెంచుతుంది. ఇలా అవసరానికి మించి ఎక్కువ నూనెలు ఉత్పత్తవడం వల్ల ముఖంపై మొటిమలొస్తాయి. కాబట్టి పడుకునే ముందు ఈ అలవాటును మానుకోమంటున్నారు నిపుణులు. దీనికి ప్రత్యామ్నాయంగా.. తలస్నానం చేయడానికి రెండు గంటల ముందు జుట్టుకు నూనె పట్టించి.. తలస్నానం చేయండి.

దిండు కవర్లు శుభ్రంగా లేకపోయినా..

కొందరు దిండు కవర్లు.. రెగ్యులర్‌గా మార్చరు. దీని కారణంగానూ మొటిమల సమస్య ఎదురవుతుందని నిపుణులు అంటున్నారు. సాధారణంగా మన చర్మం విడుదల చేసే నూనెలు, చెమట, బ్యాక్టీరియాతో పాటు మృతకణాలూ దిండు పైకి చేరతాయి. రోజూ ఈ ప్రక్రియ జరుగుతుంటుంది. ఇక ఇదే దిండును రోజుల తరబడి ఉపయోగించడం వల్ల అవి చర్మ రంధ్రాల్లోకి చేరి.. వాటిని మూసేస్తాయి. ఫలితంగా మొటిమలొస్తాయి. ఇలా జరగకుండా ఉండాలంటే.. వారానికోసారి తప్పకుండా దిండు కవర్లను మార్చడం, దిండ్లను వాక్యూమ్ క్లీనర్‌తో శుభ్రం చేయడం, సిల్క్ బెడ్‌షీట్లు, దిండు కవర్లను ఉపయోగించడం మంచిది.



# పిల్లలు ఫోన్స్ ఎక్కువగా వాడుతున్నారా..









నేటి కాలంలో పిల్లలు ఫోన్స్‌కే అడిక్ట్ అయిపోతున్నారు. ఆ అలవాటుని దూరం చేయాలంటే ఏం చేయాలో తెలుసుకోండి. పెరిగే పిల్లల్ని ఫోన్స్‌కి ఎంత దూరంగా ఉంచితే అంత మంచిది. కానీ, పిల్లలు ఫోన్ లేకుండా ఉండలేని పరిస్థితి. వారు కడుపు నిండా తినాలన్నా, పేరెంట్స్‌ని డిస్టర్బ్ చేయొద్దన్నా మొదటగా వారిని ఎంగేజ్ చేసేది ఫోన్స్. కానీ, ఫోన్ వాడకం అంత మంచిది కాదు. ఈ అలవాటుని దూరం చేయాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. అవేంటో తెలుసుకోండి.

ఎంగేజ్ చేయడం.. అదే విధంగా, పిల్లలకి రకరకాల కళల్లో వారిని ఎంగేజ్ చేయాలి. ఉదహారణకి సంగీతం, పేయింటింగ్, డ్యాన్స్ ఇలా వారికి వేటిపై ఇష్టముందో తెలుసుకుని వాటిని నేర్చుకునేలా చేయండి. దీని వల్ల వారు కొత్త విషయాలని నేర్చుకుంటారు. దీంతో వారు ఫోన్ వాడకం తగ్గుతుంది.

బయట ఆడుకోనివ్వడం.. ఇంతకుముందు కాలంలో పిల్లలు బయట ఎక్కువగా ఆడుకునేవారు. కానీ, ఈ మధ్యకాలంలో పేరెంట్స్ అలా ఆడుకోనివ్వట్లేదు. ఇంట్లోనే బొమ్మలు కొనిచ్చి ఆడుకోమంటున్నారు. వీటి వల్ల పిల్లలు బోర్‌గా ఫీల్ అవుతారు. అలా కాకుండా ఉండాలంటే పిల్లల్ని బయటికి పంపించి ఆడుకోనివ్వండి. కొత్తగా పరిచయాలు, స్నేహాలు మొదలైతే వారు ఫోన్స్, టీవీల నుంచి దూరమవుతారు. బయట ఆడుకుంటారు. దీంతో వీరు మానసికంగా హెల్దీగా ఉంటారు.

కథల పుస్తకాలు.. అదే విధంగా పిల్లలకి మంచి బొమ్మలతో ఉండే కథల పుస్తకాలు, సాహిత్యం వంటివి ఇచ్చి చదువుకోమనొచ్చు. వీటి వల్ల పిల్లలు ఫోన్స్‌కి దూరం అవుతారు. కాబట్టి, ఇలా కూడా ట్రై చేయొచ్చు.

మీరు వాడకుండా.. అదే విధంగా, ఎప్పుడైనా పిల్లలు తల్లిదండ్రుల్ని చూసే ప్రతి విషయాన్ని నేర్చుకుంటారు. అందుకే వారి ముందు మీరు కూడా ఫోన్ వాడకాన్ని తగ్గించండి. వీలైతే వారు లేని సమయంలో ఫోన్స్ వాడండి. వారితో టైమ్ స్పెండ్ చేయండి. వారిని మరో పనిలో ఎంగేజ్ చేసి అప్పుడు మీరు ఫోన్ వాడేలా చూసుకోండి. అది కూడా అవసరం ఉంటేనే ఫోన్ వాడండి.

# హిమోగ్లోబిన్ తక్కువగా ఉన్నప్పుడు తినండి..











రక్తంలో హిమోగ్లోబిన్ తక్కువగా ఉంటే చాలా సమస్యాలు. ఈ సమస్య తగ్గాలంటే ఐరన్ రిచ్ ఫుడ్స్ తినడం మంచిది. అవేంటో తెలుసుకోండి. హిమోగ్లోబిన్ తక్కువగా ఉన్నప్పుడు వీటిని తినండి.. హిమోగ్లోబిన్ ఎర్ర రక్త కణాల్లో ఉండే ప్రోటీన్. ఇది శరీరానికి ఆక్సిజన్‌ని తీసుకెళ్తుంది. హిమోగ్లోబిన్ తయారు అవ్వడానికి ఐరన్ చాలా అవసరం. మీరు తీసుకునే ఫుడ్‌లో ఐరన్ లేకపోతే, శరీరం తగినంత ఎర్ర రక్త కణాలకు ఉత్పత్తి చేయలేకపోతుంది. దీంతో కణాలకు హిమోగ్లోబిన్ లోపిస్తుంది. హిమోగ్లోబిన్ తగ్గితే.. బాడీలో హిమోగ్లోబిన్ స్థాయిలు తగ్గితే రక్తహీనత ఏర్పడుతుంది. దీంతో నీరసం, బలహీనమవ్వడం, ఇతర సమస్యలకి కారణమవుతుంది. ఇలాంటప్పుడు హిమోగ్లోబిన్ స్థాయిలు పెరిగేందుకు డాక్టర్‌ని సంప్రదించడం చాలా ముఖ్యం. మీ ఆహారంలో ఐరన్ రిచ్ ఫుడ్స్ తీసుకుంటే మీ హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచుకోవచ్చు.

గుడ్డు.. గుడ్డు కూడా ఐరన్‌కి మూలం. దీనిని తినడం వల్ల కూడా హిమోగ్లోబిన్ శాతం పెరుగుతుంది. దీంతో ఐరన్‌ని బాడీ అబ్జార్బ్ చేసుకుంటుంది. ఉడికించిన ఓ గుడ్డులో ఐరన్ ఉంటుంది. కాబట్టి, రోజూ గుడ్లు తినడం మంచిది. నారింజ, నిమ్మ.. ఈ రెండు పండ్లు కూడా ఐరన్ శోషణని పెంచుతుంది. ఈ సిట్రస్ ఫ్రూట్స్‌లో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఈ మొక్కల ఆధారిత మూలాల నుండి ఇనుము శోషణని పెంచుతుంది. ఐరన్ రిచ్ ఫుడ్స్‌తో పాటు విటమిన్ సి రిచ్ ఫుడ్స్ తింటే ఐరన్ శోషణని పెంచుతుంది..

పాలకూర.. పాలకూరలో ఐరన్ ఎక్కువగా ఉంటుంది. ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి అవసరమైన ఫోలేట్, ఐరన్ శోషణని మెరుగ్గా చేసే విటమిన్ సి వంటి ముఖ్య పోషకాలు కూడా ఉన్నాయి. వీటిని మీరు కూర, సలాడ్స్, ఆమ్లెట్స్, స్మూతీస్‌లా చేసుకుని తినొచ్చు.

హలీమ్ సీడ్స్.. వీటినే ఆలివ్ సీడ్స్, గార్డెన్ క్రెస్ సీడ్స్ అని కూడా అంటారు. ఇందులో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఈ చిన్న గింజల్ని తీసుకుంటే హిమోగ్లోబిన్ పెరుగుతుంది. 100 గ్రాముల హలీమ్ సీడ్స్ తింటే 11ఐరన్ పెరుగుతుంది. ఈ గింజల్లో కాల్షియం, ఫోలిక్ యాసిడ్, విటమిన్ సిలు కూడా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల ఫోలిక్ యాసిడ్ ఎర్ర రక్త కణాలు పెరుగుతాయి. విటమిన్ సి ఇనుము శోషణని పెంచుతుంది. వీటిని మీరు సలాడ్స్, పెరుగు, స్మూతీల్లో కలుపుకుని తినొచ్చు. దానిమ్మ.. దానిమ్మ మంచి టేస్టీ ఫ్రూట్. ఇందులో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. దానిమ్మలో విటమిన్ సి కంటెంట్ ఐరన్ శోషణని పెంచుతుంది. దానిమ్మ గింజల్ని తీసుకున్నా, ఆ జ్యూస్ తాగినా హిమోగ్లోబిన్ పెరుగుతుంది. దానిమ్మలో యాంటీ ఆక్సిడెంట్స్, విటమిన్స్, మినరల్స్ ఉంటాయి. అందుకే, వీటిని తీసుకోవడం మంచిది.

# దసరా కానుక.. ఏటా రూ.15000, చంద్రబాబు ప్రకటన



ఏపీ: ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ఆటో డ్రైవర్లకు దసరా కానుక ప్రకటించింది. అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆటో డ్రైవర్లకు దసరా కానుక ప్రకటించారు. రాష్ట్రంలోని ఆటో డ్రైవర్లకు వాహనమిత్ర కింద ఏటా రూ.15 వేలు ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించారు. దసరా రోజున రూ.15000 అందిస్తామని ప్రకటించారు. అలాగే రెండున్నర లక్షల హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్ అమలు చేస్తామని చంద్రబాబు ప్రకటించారు. సూపర్ సిక్స్ పథకాలు విజయవంతంగా అమలు చేశామంటూ ప్రభుత్వం ఈ కార్యక్రమం నిర్వహించింది.

ఏపీలోని ఆటో డ్రైవర్లకు సీఎం నారా చంద్రబాబు నాయుడు దసరా కానుక ప్రకటించారు. ఆటో డ్రైవర్లకు రూ.15000 ఆర్థిక సాయం అందించనున్నట్లు ప్రకటించారు. వాహనమిత్ర కింద రాష్ట్రంలోని ఆటో డ్రైవర్లకు ప్రతి ఏటా రూ.15000 అందిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఈ ఏడాది దసరా రోజున రూ.15000 ఇస్తామని అనంతపురం సభలో ప్రకటించారు. అలాగే రూ.2.5 లక్షల ఆరోగ్య బీమా సౌకర్యం కల్పిస్తామని ప్రకటించారు. ఎన్డీఏ ప్రభుత్వం అనంతపురంలో సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభను నిర్వహించింది. ఈ సభకు హాజరైన సీఎం చంద్రబాబు ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం వాహనమిత్ర కింద ఏటా రూ.15 వేలు అందిస్తామని ప్రకటించారు.

మరోవైపు ఏపీలో స్త్రీ శక్తి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పిస్తున్న సంగతి తెలిసిందే. ఉచిత బస్సు పథకం అమలుతో ఆర్టీసీ బస్సులలో ఆక్యుపెన్సీ పెరిగింది. మహిళా ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగింది. దీంతో తమ ఉపాధికి గండి పడిందని ఆటో డ్రైవర్లు వాపోతున్నారు. ఉచిత బసు పథకం అమల్లోకి వచ్చిన తర్వాత ఆటోలకు గిరాకీ తగ్గిందని.. తమ కుటుంబాలను పోషించుకోవటం భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుచోట్ల నిరసన కార్యక్రమాలు కూడా నిర్వహించారు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని ఆటో డ్రైవర్లు కోరుతూ వచ్చారు. ఈ నేపథ్యంలోనే సీఎం చంద్రబాబు ఈ నిర్ణయం తీసుకున్నారు.

వాస్తవానికి స్త్రీ శక్తి పథకం అమల్లోకి వచ్చిన ఆగస్ట్ 15వ తేదీనే ఆటో డ్రైవర్లకు కూడా ఆర్థిక సాయం అందిస్తారంటూ వార్తలు వచ్చాయి. సీఎం చంద్రబాబు కూడా ఆగస్ట్ 15న ఆటో డ్రైవర్లకు ఆర్థిక సాయం అందిస్తామని గతంలో ప్రకటించారు. అయితే వివిధ కారణాలతో అది సాధ్యం కాలేదు. తాజాగా అనంతపురం సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభలో దసరా రోజున వాహనమిత్ర పథకం ప్రారంభిస్తామని.. ఆ రోజే ఆటో డ్రైవర్ల బ్యాంక్ ఖాతాల్లోకి రూ. 15000 జమ చేస్తామని చంద్రబాబు ప్రకటించారు. దీంతో ఆటో డ్రైవర్ల కుటుంబాలకు కాస్తైన ఊరట దక్కే అవకాశం ఉంది.

స్త్రీశక్తి పథకం కింద రాష్ట్రంలో ఇప్పటి వరకు 5 కోట్ల మంది మహిళలు ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణించినట్లు చంద్రబాబు ప్రకటించారు. మహిళలకు ఉచిత బస్సు పథకం జెట్ స్పీడ్‌లో వెళ్తోందని అభివర్ణించారు. ఏపీ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు పథకం, మెగా డీఎస్సీ వంటి పథకాలను అమలుచేసిన విషయాన్ని, ఆ వివరాలను చంద్రబాబు ఈ సందర్భంగా వివరించారు.

## డిప్యూటీ సీఎం ఫొటోలపై అభ్యంతరం..

# మొట్టికాయలు వేసిన కోర్టు




ఏపీ: పబ్లిక్ ఇంటరెస్ట్ లిటిగేషన్.. అదేనండి ప్రజా ప్రయోజన వ్యాజ్యం.. దాన్నే సింపుల్‌గా పిల్ అని అంటున్నాం. ప్రజలందరినీ ప్రభావితం చేసే సామాజిక సమస్యల కోసం కోర్టులో పిటిషన్ వేయడానికి ఈ ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని వాడతారు. ఈ పిల్‌ను ఏ వ్యక్తి అయినా, లేదా ప్రజా సంఘమైనా కోర్టులో దాఖలు చేయవచ్చు. ప్రభుత్వ విధానాల్లో లోపాలు, ప్రజా ఆరోగ్యం, భద్రత, మానవ హక్కుల ఉల్లంఘన, పర్యావరణ కాలుష్యం తదితర అంశాల్లో సాధారణంగా హైకోర్టులు, సుప్రీం కోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం వేస్తుంటారు. అయితే, తాజాగా ఆంధ్రప్రదేశ్‌కి చెందిన ఓ వ్యక్తి వేసిన పిల్.. హైకోర్టుకు ఆగ్రహం తెప్పించింది. ఉద్దేశపూర్వకంగా ఇలాంటి పనికిరాని పిల్ వేసి కోర్టు సమయాన్ని వృథా చేయొద్దని పిటిషనర్‌కు హైకోర్టు మొట్టికాయలు వేసింది. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ కార్యాలయాల్లో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఫోటోలు చట్టబద్ధంగా అనుమతి లేకుండా పెడుతున్నారని రైల్వే ఉద్యోగి కొండలరావు.. హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. ఫోటోల విషయంలో ప్రభుత్వం ఒక విధానం తీసుకునే వరకు డిప్యూటీ సీఎం ఫోటోలను తొలగించాలని కొండలరావు కోరారు. ఈ పిల్‌లో జీఏడీ ముఖ్య కార్యదర్శి, సహాయ కార్యదర్శి, పౌరసంబంధాలశాఖ డైరెక్టర్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లను వ్యక్తిగత హోదాలో ప్రతివాదులుగా పేర్కొన్నారు. అయితే, ఈ పిల్‌ను హైకోర్టు కొట్టేసింది. డిప్యూటీ సీఎం ఫోటో ఏర్పాటుపై నిషేధం ఎక్కడుందని పిటిషనర్‌ను కోర్టు ప్రశ్నించింది. రాజకీయ కారణాలతో పిల్ వేశారని పేర్కొంటూ.. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం దాన్ని కొట్టేసింది. ప్రజలకు, సమాజానికి ఉపయోగపడే పిల్‌లు వేయాలని పిటిషనర్‌కు సూచించింది. ఈ పిల్ రాజకీయ దృష్టితో, ఉద్దేశపూర్వకంగా దాఖలు చేసినట్లుగా కోర్టు అభిప్రాయపడింది. రాజకీయ లబ్ధికోసం కోర్టును వాడుకోవడం సరికాదని హైకోర్టు హెచ్చరించింది. నిజమైన ప్రజా ప్రయోజనాల పిటిషన్లను మాత్రమే విచారిస్తామని స్పష్టం చేసిన కోర్టు.. ప్రతి ఒక్కరూ చట్ట ప్రకారం కోర్టును ఆశ్రయించాలని సూచించింది. ఇది ప్రజల బాధ్యతని.. సమాజానికి ఉపయోగపడే విషయాలపై వేసిన పిటిషన్లను మాత్రమే కోర్టు పరిశీలిస్తుందని స్పష్టం చేసింది. ఇదిలా ఉంటే, హైకోర్టు తీర్పుపై తిరుపతి జనసేన నేత కిరణ్ రాయల్ స్పందించారు. పవన్ కళ్యాణ్ ఫోటోలు చూసి వైసీపీ పేటీఎం బ్యాచ్ దడుసుకుంటోందని ఆయన వ్యాఖ్యానించారు.

## 45 రోజుల్లోనే చేతికొచ్చే పంట.. సీజన్‌తో పని లేదు..



ఏపీ: మహిళా సాధికారత కోసం ఏపీ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలోనే మత్స్యకార మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఏపీ మత్స్యశాఖ ప్రయోగాత్మకంగా ఓ కార్యక్రమం ప్రారంభించింది. విశాఖ సాగరతీరంలో మత్స్యకార మహిళలతో సముద్రపు నాచు పెంపకం చేపడుతున్నారు. ప్రస్తుతం 30 మంది మహిళలతో పైలెట్ ప్రాజెక్టుగా దీనిని చేపట్టారు. త్వరలోనే మరో రెండు చోట్లకు విస్తరించే ఆలోచనలో ఉన్నారు. దీని ద్వారా మత్స్యకార మహిళలకు ఉపాధి దక్కుతుందని అధికారులు చెప్తున్నారు.

మన దేశం వ్యవసాయాధారిత దేశం.. ఎక్కువ మంది సేద్యంపైనే ఆధారపడి జీవిస్తున్న పరిస్థితి. అయితే ఒకప్పుడు సంప్రదాయ సాగు విధానాలతో రైతులు సిరులు కురిపించారు. అయితే ఇప్పుడంతా టెక్నాలజీ మయం. సేద్యంలోకి కూడా సాంకేతికత ప్రవేశించింది. పండించే పంటలు కూడా మారిపోతున్నాయి. ఈ క్రమంలోనే ఏపీ మత్స్యశాఖ తీసుకున్న నిర్ణయం మత్స్యకార మహిళలకు ఆర్థిక భరోసా కల్పిస్తోంది. మత్స్యకార మహిళకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ఏపీ మత్స్యశాఖ సముద్రపు నాచు పెంపకం చేపడుతోంది. పైలెట్ ప్రాజెక్టు కింద తొలుత 30 మంది మహిళలకు ఇందులో ట్రైనింగ్ ఇచ్చారు. విశాఖ తీరంలో సముద్రపు నాచు పెంపకం ద్వారా మత్స్యకార మహిళలకు పని కల్పించాలనేది ప్రధాన ఉద్దేశం. ఇక ఈ ప్రాజెక్టులో భాగంగా.. కేంద్ర ప్రభుత్వ సంస్థలైన మత్స్యశాఖ అధికారులకు కావాల్సిన సాంకేతిక సాయం అందిస్తున్నాయి. సముద్రపు నాచు పెంపకం విధానం ఇప్పటికే తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాల్లో విజయవంతంగా అమలవుతోంది. ఈ నేపథ్యంలో ఆ విధానాలను పరిశీలించిన ఏపీ మత్స్యశాఖ అధికారులు.. విశాఖ తీరంలోనూ మహిళల ద్వారా అదే విధానాలను అమలు చేస్తూ సముద్రపు నాచు పెంపకం చేపడుతున్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద విశాఖ ఆర్కే బీచ్‌లో ఇందుకోసం రాఫ్ట్ ఏర్పాటు చేశారు. రెండు మహిళా సంఘాల సాయంతో ఈ రాఫ్ట్ వద్ద సముద్రపు నాచు పెంచుతున్నారు. త్వరలోనే మరో రెండు చోట్ల పెంపకం చేపట్టనున్నారు. మరోవైపు సముద్రపు నాచు పెంపకాన్ని ఏ సీజన్‌లో అయినా చేపట్టవచ్చని అధికారులు చెప్తున్నారు. 45 రోజుల్లోనే పంట చేతికొచ్చే అవకాశం ఉందంటున్నారు. 50 కిలలో సీవీడ్ వేస్తే.. 200 కిలోల వరకూ సముద్రపు నాచు చేతికి వస్తుందని వివరిస్తున్నారు. మరోవైపు సముద్రపు నాచు కేజీ 22 రూపాయల వరకూ పలుకుతోందని చెప్తున్నారు. 50 కిలోల సీవీడ్ కోసం సుమారుగా 11 వేలు ఖర్చు అవుతుందని.. ఒక్కసారి పంటకు 42 వేల వరకూ వస్తుందని చెప్తున్నారు. సముద్రపు నాచును కేకులు, ఐస్‌క్రీమ్స్, బిస్కెట్లు వంటి తినే వదార్థాలతో పాటుగా ఔషధాలు, రసాయనాల తయారీలోనూ వినియోగిస్తారని మత్స్యశాఖ అధికారులు చెప్తున్నారు. సముద్రపు నాచులోనూ రకాలు ఉంటాయని.. జాగ్రత్తగా ఎంపిక చేయాల్సి ఉంటుందని చెప్తున్నారు.

## నేపాల్ ఘర్షణలు..

### చిక్కుకుపోయిన తెలుగువారు..

ఏపీ: నేపాల్‌లో చెలరేగిన అల్లర్లలో 81 మంది ఉత్తరాంధ్ర వాసులు సహా 240 మంది తెలుగువారు చిక్కుకుపోయారు. ఈనెల 3న విశాఖపట్నం నుంచి నేపాల్‌కి విహారయాత్రకు వెళ్లిన 81 మంది బృందం.. అక్కడ అల్లర్ల కారణంగా హోటల్‌లో చిక్కుకుపోయారు. వీరిలో 70 మంది విశాఖ వాసులు కాగా.. 11 మంది శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలకు చెందినవారు ఉన్నారు. వీరంతా ప్రస్తుతం నేపాల్ రాజధాని ఖాట్మండులోని రాయల్ కుసుమ్ హోటల్‌లో బిక్కుబిక్కుమంటున్న కాలం గడుపుతున్నారు. అల్లర్లతో ఖాట్మండు నగరం తగలబడిపోతుండడంతో వీరంతా తీవ్ర భయభ్రాంతులకు లోనవుతున్నారు. అయితే, వీరిని కాపడడానికి మంత్రి నారా లోకేశ్ రంగంలోకి దిగారు. నేపాల్‌లో చిక్కుకున్న ఏపీ వాసులను సురక్షితంగా రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు ఆయన చర్యలు చేపట్టారు. ఈ మేరకు సచివాలయంలోని ఆర్టీజీఎస్‌లో అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. నేపాల్‌లో చిక్కుకున్న తెలుగు ప్రజల సమాచారాన్ని అధికారులు లోకేశ్‌కు వివరించారు. పలువురు బాధితులతో మంత్రి వీడియోకాల్‌లో మాట్లాడారు. వారు అక్కడి పరిస్థితిని లోకేశ్‌కు వివరించారు. ఏపీ భవన్ అధికారి అర్జా శ్రీకాంత్, రాష్ట్రానికి చెందిన సీనియర్ అధికారులు కార్తికేయ మిశ్రా, ముకేశ్‌కుమార్ మీనా, కోన శశిధర్, అజయ్ జైన్, హిమాన్షు శుక్లా, జయలక్ష్మితో మంత్రి సమీక్షించారు. ప్రాథమిక సమాచారం ప్రకారం ఈ 81 మందితో కలిపి సుమారు 240 మంది తెలుగు వారు నేపాల్‌లో చిక్కుకున్నట్లు అధికారులు మంత్రికి తెలిపారు. గౌశాలలో 90 మంది, పశుపతి నగరంలో 55, బఫాల్‌లో 27, సిమిల్‌కోట్‌లో 12 మంది, ఇతర ప్రాంతాల్లో మరికొంతమంది ఉన్నట్లు వెల్లడించారు. ఖాట్మండు నుంచి విశాఖకు ప్రత్యేక విమానం ఏర్పాటు చేసి వారిని రాష్ట్రానికి రప్పించాలని మంత్రి లోకేశ్ ఆదేశించారు. బాధితులకు తక్షణ సాయం, తరలింపుపై అధికారులకు బాధ్యతలు అప్పగించారు. ప్రతి 2 గంటలకు బాధితుల క్షేమ సమాచారం తెలుసుకోవాలని స్పష్టం చేశారు. సాధ్యమైనంత త్వరగా ఏపీ వాసులు రాష్ట్రానికి చేరుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

విదేశాంగశాఖ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని రాష్ట్ర అధికారులు మంత్రికి వివరించారు. మరోవైపు నేపాల్‌లో చిక్కుకున్న పలువురు తెలుగువారితో మంత్రి వీడియో కాల్‌లో మాట్లాడారు. మహిళలు సూర్యప్రభ, రోజారాణి అక్కడి పరిస్థితులను మంత్రికి వివరించారు. ముక్తినాథ్ దర్శనానికి వెళ్లి చిక్కుకున్నామని సూర్యప్రభ తెలిపారు. హోటల్ గది నుంచి బయటకు రావొద్దని.. ప్రతి 2 గంటలకు ఓసారి అధికారులు సంప్రదింపులు చేస్తారని లోకేశ్ సూచించారు. మంగళగిరికి చెందిన మాచర్ల హేమసుందర్‌రావు, దామర్ల నాగలక్ష్మితో మంత్రి మాట్లాడారు. మంగళవారం తాము ప్రయాణిస్తున్న బస్సుపై ఆందోళనకారులు దాడి చేశారని బాధితులు తెలిపారు. ప్రస్తుతం పశుపతి ఫ్రంట్ హోటల్‌లో తమతో పాటు 40 మంది తెలుగువారు ఉన్నట్లు మంగళగిరి వాసులు లోకేశ్‌కు వివరించారు. ఖాట్మండు ఎయిర్‌పోర్టుకు కిలోమీటరు దూరంలో తమ హోటల్ ఉందన్నారు. ఆందోళన చెందవద్దని.. క్షేమంగా రాష్ట్రానికి తీసుకొస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. మంగళగిరివాసులతో రాష్ట్ర వైద్య, మౌలిక సదుపాయాల సంస్థ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు టచ్‌లో ఉంటారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సహకారంతో సురక్షితంగా రాష్ట్రానికి తీసుకొస్తామని బాధితులకు లోకేశ్ భరోసా ఇచ్చారు. నేపాల్‌లో నెలకొన్న టెన్షన్ నేపథ్యంలో అక్కడ ఉన్న ఏపీ వాసులను సురక్షితంగా రాష్ట్రానికి తీసుకురావడంపై దృష్టి పెట్టిన మంత్రి నారా లోకేశ్.. నేటి అనంతపురం పర్యటనను రద్దు చేసుకున్నారు. అనంతపురంలో నేడు నిర్వహించనున్న 'సూపర్‌సిక్స్.. సూపర్‌హిట్' సభకు ఆయన హాజరుకావడం లేదని టీడీపీ వర్గాలు తెలిపాయి.



## రూ.250 చెల్లిస్తే చాలు..

## నగరం మొత్తం చుట్టేయొచ్చు..

విశాఖపట్నం: సాగర తీరం విశాఖపట్నం సందర్శనకు నిత్యం ఎంతోమంది పర్యాటకులు తరలి వస్తుంటారు. చారిత్రక ప్రదేశాల నుంచి ప్రకృతి సౌందర్యాల వరకూ విశాఖ కేరాఫ్ అడ్రస్. సింహాచలం వంటి ఆధ్యాత్మిక ప్రదేశాలు కూడా ఉండటంతో.. భక్తులు కూడా విశాఖకు క్యూ కడుతుంటారు. ఇక సమీపంలోనే అరకు ఉండటంతో ఇతర రాష్ట్రాల నుంచి కూడా ఇక్కడకు విచ్చేస్తుంటారు. వర్షాకాలంలో అరకు లోయ కొత్త అందాలు సంతరించుకుంటూ ఉంటుంది. దీంతో పర్యాటకుల తాకిడి మరింత అధికంగా ఉంటుంది. ఈ నేపథ్యంలో విశాఖ వచ్చే సందర్శకులకు ప్రత్యేక థ్రిల్ పంచేందుకు, అలాగే విశాఖలో పర్యాటక రంగం అభివృద్ధికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలోనే విశాఖలో తాజాగా డబుల్ డెక్కర్ బస్సులను అందుబాటులోకి తెచ్చింది ప్రభుత్వం.

సీఎం నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా విశాఖలో పర్యాటక శాఖ రెండు డబుల్ డెక్కర్ బస్సులను పర్యాటకులు, స్థానికుల కోసం అందుబాటులోకి తెచ్చిన సంగతి తెలిసిందే. ఈ డబుల్ డెక్కర్ బస్సులను ఆర్కే బీచ్ నుంచి తొట్లకొండ వరకు నడుపుతున్నారు. అద్దాల బస్సులో కూర్చుని సాగర తీరం అందాలను వీక్షించేలా ఈ డబుల్ డెక్కర్ బస్సులను ఏర్పాటు చేశారు. మొత్తం 16 కిలోమీటర్ల మేరకు ఈ బస్సులు నడుస్తున్నాయి. ఈ డబుల్ డెక్కర్ బస్సులలో పెద్దలకు రూ.250, పిల్లలకు రూ.100 చొప్పున టికెట్ ధర నిర్ణయించారు. అయితే ఇందులో ప్రత్యేకమైన సౌకర్యం ఏమిటంటే.. ఎక్కడైనా దిగి, ఎక్కడైనా ఎక్కొచ్చు. అలాగే 24 గంటల పాటు ఈ టికెట్ చెల్లుతుంది. టికెట్ కౌంటర్లను కూడా రెండుచోట్ల ఏర్పాటు చేశారు. రుషికొండ బీచ్‌తో పాటుగా, ఆర్కే బీచ్ వద్ద టికెట్ కౌంటర్లు అందుబాటులోకి తెచ్చారు.

మరోవైపు ప్రతి గంటకూ ఓ బస్సు ఉండేలా ఈ డబుల్ డెక్కర్ బస్సులను నడుపుతున్నారు. ఆర్కే బీచ్ వద్ద మొదలుపెడితే.. టీయూ142, సబ్‌మెరైన్ మీదుగా సీ హారియర్ అండ్ హెలికాప్టర్ మ్యూజియం, వైజాగ్ మ్యూజియం, వీఎంఆర్‌డీఏ పార్కుతో పాటుగా, కైలాసగిరి రోప్‌వే, తెన్నేటి పార్కు, వైజాగ్ జూ పార్కు, ఇస్కాన్ టెంపుల్, శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయం, రుషికొండ బీచ్ జంక్షన్, తొట్లకొండ వరకు ఈ డబుల్ డెక్కర్ బస్సులు అందుబాటులో ఉన్నాయి. ప్రతి రోజూ ఉదయం 9 నుంచి రాత్రి 7 వరకూ ఈ డబుల్ డెక్కర్ బస్సులు నడుస్తాయి. ముందుగా చెప్పుకున్న విధంగా ఈ డబుల్ డెక్కర్ బస్సుల నుంచి ఏ స్టాప్ వద్ద అయినా దిగొచ్చు. ఆ ప్రాంతాన్ని సందర్శించిన తర్వాత వెనకాలే వచ్చే మరో బస్సులో ఎక్కేందుకు వీలుంది. ఈ సమాచారాన్ని పర్యాటకులకు గైడ్‌లు అందిస్తారు. ఉదాహరణకు మీరు కైలాసగిరి రోప్ వే చూద్దామని అక్కడ దిగిపోయారనుకోండి. కైలాసగిరి రోప్‌వే చూసిన తర్వాత.. ఆ వెనకాలే వచ్చే డబుల్ డెక్కర్ బస్సు ఎక్కే అవకాశం ఉంది. గైడ్‌లకు ఫోన్ చేస్తే ఆ బస్సు ఏ సమయానికి అక్కడకు చేరుకుంటుందనే వివరాలు తెలియజేస్తారు. ఆ రకంగా మీ ట్రిప్ ప్లాన్ చేసుకోవచ్చని అధికారులు చెప్తున్నారు.

## తిరుమలలో అలాంటి వాటికి

## అవకాశమే లేదు..



తిరుమల తిరుపతి దేవస్థానానికి సంబంధించి సోషల్ మీడియా ఎన్నో రకాల ప్రచారాలు జరుగుతూ ఉంటాయి. దీనిపై టీటీడీ ఎప్పటికప్పుడు క్లారిటీ ఇస్తూ వస్తోంది. అయితే చంద్రగ్రహణం సందర్భంగా తిరుమల శ్రీవారి ఆలయ మహాద్వారాలను ఇటీవల మూసివేసిన సంగతి తెలిసిందే. అయితే దీనిపై నెట్టింట వివిధ రకాల వార్తలు, విమర్శలు వస్తున్నాయి. మహాద్వారం తాళాలు ఓ ప్రైవేట్ వ్యక్తి చేతిలో ఉన్నాయంటూ ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో సోషల్ మీడియాలో జరుగుతున్న ఈ ప్రచారంపై ప్రభుత్వం స్పందించింది. సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారని ఏపీ ప్రభుత్వ ఫ్యాక్ట్ చెకింగ్ విభాగం క్లారిటీ ఇచ్చింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేసింది.

రాజకీయ దురుద్దేశాలతో తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను దెబ్బతీసేలా, శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతినేలా సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోందని ఏపీ ప్రభుత్వం తెలిపింది. ఈ ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొంది. తిరుమల శ్రీవారి ఆలయ మహాద్వార తాళాలు ఓ ఛానెల్ రిపోర్టర్ చేతిలో ఉన్నట్లు ఓ వర్గం చేస్తున్న ప్రచారంలో ఎలాంటి నిజం లేదని ఏపీ ఫ్యాక్ట్ చెకింగ్ విభాగం క్లారిటీ ఇచ్చింది. చంద్రగ్రహణం సమయంలో శ్రీవారి ప్రధాన ఆలయ మహాద్వారాలు మూసివేశారని.. ఆ సమయంలో మహాద్వారానికి దూరంగా ఉండే కటకటాల ద్వారానికి వేసి ఉన్న గొలుసు, సాధారణ తాళం వేసి ఉన్న స్థితిలో.. పక్కన నిలబడి అక్కడ ఉన్న మీడియా ప్రతినిధులు ఫోటోలు తీయించుకున్నారని తెలిపింది.

అయితే ఈ ఫోటోలను వైరల్ చేస్తూ.. శ్రీవారి మహాద్వారం తాళాలే వారి చేతిలో ఉన్నట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఏపీ ఫ్యాక్ట్ చెకింగ్ విభాగం తెలిపింది. ఇది అత్యంత దురదృష్టకరమని అభిప్రాయపడింది. మహాద్వారం తాళాలు వేరే వ్యక్తుల చేతుల్లోకి వెళ్లే సమస్యే ఉత్పన్నం కాదని.. మహాద్వారమే కాదు, కటకటాల తాళాలు కూడా నిర్దేశిత అధికారుల వద్దే ఉన్నాయని క్లారిటీ ఇచ్చింది. ఏ ప్రైవేట్ వ్యక్తి చేతికి వెళ్లలేదని, వెళ్లే అవకాశం కూడా లేదని స్పష్టం చేసింది. రాజకీయ దురుద్దేశంతో తిరుమల శ్రీవారి ప్రతిష్టను దిగజార్చే విధంగా ప్రవర్తించే వారిపట్ల భక్తులు అప్రమత్తంగా ఉండాలని కోరింది. ఇలాంటి తప్పుడు ప్రచారాలను భక్తులు నమ్మవద్దని సూచించింది.

# ఈ జిల్లాల్లో రేపు పిడుగులు పడే అవకాశం..

ఏపీ: ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో ఏపీలో మరో మూడు రోజులు వర్షాలు పడనున్నాయి. ముఖ్యంగా కోస్తా జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. గురువారం పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురవొచ్చని అంచనా వేసింది. ఈ నేపథ్యంలో ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలంటూ ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు. దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర ప్రాంతాలలో సముద్ర మట్టానికి సగటున 3.1 కి.మీ ఎత్తు వరకు ఉపరితల ఆవర్తనం కొనసాగుతున్నట్లు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. దీని ప్రభావంతో గురువారం రోజున అల్లూరి సీతారామరాజు జిల్లా, ఏలూరు, ఎన్టీఆర్ జిల్లా, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో పలుచోట్ల పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు.

మరోవైపు ఉపరితల ఆవర్తనం ప్రభావంతో గురువారం రోజున విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి ,కాకినాడ, కోనసీమ, గోదావరి జిల్లాలు, కృష్ణా, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ అంచనా వేసింది. పిడుగులు పడే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

మరోవైపు బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనానికి తోడుగా కర్ణాటక నుంచి గల్ఫ్ ఆఫ్ మన్నార్ వరకు ద్రోణి కొనసాగుతోందని అమరావతి వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ నేపథ్యంలో వచ్చే మూడు రోజుల్లో కోస్తా జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు.

కోస్తా జిల్లాల్లో పలు చోట్ల పిడుగులతో భారీ వర్షాలు కురుస్తాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మిగతా చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని అంచనా వేశారు. గురువారం రోజున తీరం వెంబడి బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని., మత్స్యకారులు సముద్రంలోకి చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు. మరోవైపు ఉపరితల ఆవర్తనం ప్రభావంతో ఇప్పటికే రాష్ట్రంలో పలుచోట్ల వర్షాలు కురుస్తున్నాయి. గుంటూరు, అల్లూరి జిల్లా, తూర్పుగోదావరి, బాపట్ల జిల్లా, విజయనగరం జిల్లాల్లో వర్షాలు పడుతున్నాయి. పిడుగులు పడి ముగ్గురు చనిపోయిన విషాద ఘటన బుధవారం తెలంగాణలో చోటుచేసుకుంది.

జోగులాంబ గద్వాల్ జిల్లలోని భూంపురంలో పత్తి చేనులో పనిచేస్తున్న కూలీలపై బుధవారం సాయంత్రం పిడుగు పడింది. ఈ ఘటనలో ఇద్దరు మహిళలు, ఓ యువకుడు చనిపోయారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ నేపథ్యంలో పిడుగులతో కూడిన వానలు పడే సమయంలో బహిరంగ ప్రదేశాల్లో పనిచేసేవారు, పొలాల్లో పనిచేసే కూలీలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

# లొట్టపీసు కేసులపై ముందుకెళ్లేదెలా ?





రాజకీయ అవినీతిపై ఎవరు చర్యలు తీసుకోవాలి...ఎక్కడ దీనికి అంతం పలకాలి. దేశంలో అవినీతి రాజ్యేలుతోంది. పక్కదేశాల్లో ప్రజల తిరుగుబాటు చూశాక పాలకులు కళ్లు తెరవాలి. మనకేం కాదులే అనుకుంటే కుదరదు. ప్రజాగ్రహం కట్టలు తెంచుకునే వరకు చూడకుండా జాగ్రత్త పడాలి. అధికారంలోకి రాగానే అక్రమంగా సంపాదించడం, అధికారం పోగానే లొట్టపీసు కేసుఅంటూ ఎగతాళి చేయడం అలవాటుగా మారింది. ఎపిలో జగన్, తెలంగాణలో కల్వకుంట్ల కుటుంబం అవినీతి కట్టలు తెంచుకుంది. ఇలాంటి అవినీతి కేసులను త్వరగా విచారణ చేయడం ఇప్పుడున్న కోర్టుల పరిధి చాలదు. ఇలాంటి కేసుల్లో సకాలంలో విచారించి శిక్షలు పడేలా చేయాలి. కాళేశ్వరంలో రెండేళ్లుగా విచారణ సాగించి ఇప్పుడు సిబిఐకి అప్పగించారు. అలాగే ఈ ఫార్ములా కేసులో ఎసిబి ఇప్పుడు నివేదిక ఇచ్చింది. ఇవన్నీ చూస్తుంటే సత్వరంగా విచారణ చేసి శిక్షలు పడే దాఖలాలు కనిపించడం లేదు. తప్పు చేసి, అక్రమంగా డబ్బులు సంపాదించిన రాజకీయ నేతల్లో అందుకే ధీమా కనిపిస్తోంది. తమజీవిత కాలంలో విచారణలు జరిగి శిక్షలు పడవన్న ధీమాలో ఉన్నారు. అందుకే పరస్పర విమర్శలతో కాలం గడిపేస్తున్నారు. లొట్టపీసు కేసు అంటూ ఎగతాళి చేస్తున్నారు. ఈ ఫార్ములాలో అడ్డంగా దొరికిన కెటిఆర్ వ్యాఖ్యలుచూస్తే ఎవరికైనా ఒళ్లు మండుతుంది. క్విడ్‌ప్రోకో జరిగినట్లు స్పష్టంగా కనిపిస్తున్నా...లొట్టపీసు కేసంటూ ముందునుంచీ ఎదురుదాడి చేస్తున్నారు. ప్రజలు కూడా పెద్దగా రాజకీయనేతల అవినీతిపై చర్చించడం లేదు. ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో గత పాలకుల అవినీతి తారాస్థాయికి చేరింది. అలాగే రాష్ట్రాలను అప్పుల్లో ముంచారు. తాజాగా ఆర్థిక సంఘం ముందు తెలంగాణ ప్రభుత్వం కూడా అప్పుల గురించి ప్రస్తావించింది. కెసిఆర్, జగన్ పాలనలో అవినీతితో పాటు రెండు రాష్ట్రాలు అప్పుల్లో కూరుకు పోయాయి. విభజన కారణంగా ఈ రెండు కుటుంబాలు బాగా సంపాదించుకున్నాయని అక్కడ చంద్రబాబు..ఇక్కడ రేవంత్ రెడ్డిలు పదేపదే ఆరోపిస్తున్నారు. అవినీతి కారణంగా విభజిత రాష్ట్రాల్లో అభివృద్ధి పక్కకు పోయింది. అభివృద్ధి పేరుతో అప్పులు మిగిలాయి. అప్పులను రీ స్ట్రక్చర్ చేయాలని కేంద్రం ముందు దేబురిస్తున్నారు. విభజన కారణంగా ప్రజలకు మిగిలింది అప్పులే. ఇలా నేతలు ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు అప్పులు చేసి, రాష్ట్రాలను దివాళా తీయిస్తున్నా..కేంద్రం ప్రేక్షక పాత్ర పోషిస్తోంది. రాష్ట్రాలు చేసే అప్పులపై లేదా కేంద్రం చేసే అప్పులపై ఎక్కడా చెక్ లేకుండా పోయింది. అలాగే రాజకీయ నేతల అవినీతిపైనా కోర్టుల్లో కేసులు తేలడం లేదు. దీనిని నివారించి,రాజకీయాల్లో పారదర్శకతను, జవాబుదారీ తనాన్ని తీసుకుని రావాలని లోక్‌పాల్ అవసరం ఉందని గతంలోనే సామాజికవేత్త అన్నా హజారే పోరాటం చేసినా లాభం లేకుండా పోయింది. అన్నా ఉద్యమాన్ని హైజాక్ చేసి, ఆప్ పార్టీని పెట్టి అధికారంలోకి వచ్చిన కేజ్రీవాల్ ఇప్పుడు అవినీతి కేసులో ఇరుక్కొని జైలుజీవితం గడిపారు. అధికారం పోగట్టుకున్నారు. కాంగ్రెస్ అవినీతిని ప్రశ్నించిన కేజ్రీవాల్ ఇప్పుడు కాంగ్రెస్‌తో అంటకాగుతున్నారు. ఈ క్రమంలో ఇప్పుడు జగన్, కెసిఆర్ అవినీతి అక్రమాలపై ఎవరు చర్యలు తీసుకోవాలి..ఎవరు కేసులు పెట్టాలన్నదే ప్రశ్న. గతంలో పదేపదే కెసిఆర్ అవినీతి గురించి మాట్లాడిన ప్రధాని మోడీ,అమిత్ షాలు ఇప్పుడు చప్పుడు చేయడం లేదు. బిజెపి నేతలు కూడా మిన్నకున్నారు. ఇప్పుడు అన్నాహజారే లాగా ఎవరో ఒకరు ముందుకు రావాల్సి ఉంది. అవినీతిపై ఉద్యమించాల్సి ఉంది. నేపాల్ హింసాత్మక ఘటనలు చూస్తుంటే ఆందోళన కలుగుతోంది. అదో చిన్నదేశమని ఊరుకోవడానికి లేదు. ప్రజల్లో ఆగ్రహం కట్టలు తెంచఉకోకుండా పాలకులు ఒళ్లు దగ్గర పెట్టుకోవాలి. అప్పులతో ప్రజలను మోసం చేస్తూ, ఉచిత పథకాల తో ఊరేగడం సరికాదు. ఎందుకంటే రాజకీయ నేతలు అధికారం కోసం ఉచిత తాయిలాలు ప్రకటించి అమలు చేయడంతో రాష్ట్రాలు దివాళా తీస్తున్నాయి. ఇది ఒక్క తెలుగు రాష్ట్రాల సమస్యే కాదు. దేశవ్యాప్తంగా ఉన్న సమస్య. ప్రతి రాష్ట్రంలోనూ ఇదే కనిపిస్తోంది. తప్పు ఎవరు చేసినా శిక్ష అనుభవిం చాల్సిందే. గతంలో కొన్ని కేసుల్లో ఉన్న జగన్ జైలుకు వెళ్లి వచ్చాక..బెయిల్‌పై ఉంటూ సిఎంగా అధికారంలో ఉన్నారు. నిజానికి మనదేశంలో చట్టాలు సక్రమంగా లేకపోవడం వల్లనే రాజకీ నేరాలకు సకాలంలో శిక్షలు పడడం లేదు. రాజకీయ నాయకులు తాము చేసే అక్రమాలపై సులువుగా తప్పించు కుంటున్నారు. లాలూ ప్రసాద్ యాదవ్ కేసునే తీసుకుంటే ఎన్నో ఏళ్లుగా ఇది నానుతోంది. నిజానికి కాలపరిమితి విధించి తీర్పులు వెలువరించేలా మన శిక్షాస్మృతిని మార్చుకోవాల్సిన అసవరం ఉంది. అలాగే కేసుల్లో బెయిల్‌పై ఉన్న వ్యక్తి సిఎం పోస్టుకు తగునా అన్నది కూడా చూడాలి. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ ఉదంతం, కాళేశ్వరం అవినీతి, విద్యుత్ పేరుతో లెక్కకు అందని అప్పులు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పేరుతో వేలకోట్లు ఊడ్చేశారు. చేపలు, గొర్రెల పంపకంతో కోట్లు మింగారు. తెలంగాణ ఉద్యమం పేరు చెప్పి తెలంగాణలో అధికారం లోకి వచ్చిన మహానుభావులు ఇప్పుడు ఈ అవినీతిపై మాట్లాడం లేదు. కేంద్రంలో పదవులు పొందిన ఇద్దరు మంత్రులు కూడా మాట్లాడడం లేదు. ఇలా నేరాలు చేసే వారంతా మన పాలకులు అవుతూ పోతుంటే ప్రజాస్వామ్యంలో నేర సామ్రాజ్యం రాజ్యమేలుతుంది. దీనికితోడు ఎపిలో అరాచకం, అక్రమాలు రాజ్యమేలాయి. కక్షపూరి రాజకీయాలు రాజ్యమేలుతున్న కాలమిది. హుందా రాజకీయాలను పక్కన పెట్టారు. రాజకీయ నేతలు అవినీతికి పాల్పడితే తాటతీయాల్సిందే. జగన్ పాలనలో జరిగిన ఇసుక, మైనింగ్ మాఫియాలనపైనా చర్యలు తీసుకోవాలి. ఎపి కావచ్చు..తెలంగాణ కావచ్చు... అవినీతి కేసుల్లో ఎవరు ఉన్నా నిగ్గు తేల్చాల్సిందే. ఇలాంటి సదర్భాల్లో కేంద్రంలో ప్రత్యేక వ్యవస్థ ఉండాలి. పాలకులు ఎంతటి ఉన్నత స్థానంలో ఉన్నా విచారణ జరపాల్సిందే. లోక్‌పాల్ బిల్లు తెస్తే తప్ప రాజకీయ నాయకుల ఆటలు కట్టించలేం. రాజకీయ అవినీతిపై

ప్రత్యేక కోర్టులు ఉండాలి. రాజకీయ అవినీతిని అరికడితే తప్ప మనదేశం దరిద్రం తీరదు. చంద్రబాబు కావచ్చు.. జగన్ కావచ్చు..కెసిఆర్ కావచ్చు..అవినీతి ఎవరిదైనా సత్వర విచారణ చేయించి బొక్కలో తోయాల్సిందే. పాలకులన్న వారు నిజాయితీగా ఉండేలా మన చట్టాలు ఉండాలి. అక్రమ సంపాదనలపై నిఘా కన్ను వేయాలి. లోక్‌పాల్ వ్యవస్థను తీసుకుని రావాలన్న అన్నా హజారే డిమాండ్‌ను ప్రధాని మోడీ పక్కన పెట్టారు. లోక్‌పాల్ వ్యవస్థను తీసుకుని రావడంతో పాటు రాజకీయ నేతల అవినీతి కేసుల్లో త్వరగా విచారణ జరిపి, తీర్పులు వచ్చేలా ప్రత్యేక చట్టాలు ఏర్పాటు చేసుకోవాలి. ఏడాదిలోగా ఎలాంటి కేసుకైనా విచారణ ముగించి తీర్పు వచ్చేలా వ్యవస్థలను బలోపేతం చేయాలి. కఠిన శిక్షలు అమలు చేయాలి.

చైనాలోలాగా కఠిన శిక్షలు వేస్తూ పోతే తప్ప రాకీయ అవినీతికి చరమగీతం పాడలేం. కవిత లిక్కర్ స్కామ్ తీసుకుంటే ఇడి,సిబిఐ అధికారులు కేసు నిగ్గు తేల్చలేదు. రాజీకయ పార్టీల నేతలంతా ఒకే తాను ముక్కలు కావడంతో లోక్‌పాల్ వ్యవస్థను తీసుకుని రావడం లేదు. అది వస్తే తప్ప రాజకీయ అవినీతికి కళ్లెం పడదు.



# పదునెక్కుతున్న హైడ్రా కోరలు ఆక్రమణదారుల్లో గుబులు

హైదరాబాద్: రాష్ట్రంలో హైడ్రా దూసుకుపోతోంది. ఎక్కడా వెనకడుగు వేయడం లేదు. ఎన్ని విమర్శలు వచ్చినా పట్టించుకోవడం లేదు. ఇప్పటివరకు చేసింది కొంతే అయినా..హైడ్రా పనితీరుకు ప్రజల్లో మంచి పేరు వస్తోంది. ఆక్రమణలు కూల్చాల్సిందేనని అంటున్నారు. రాజకీయనేతలు, రియల్టర్ల ఆక్రమణలు తొలుత కూల్చాలని కోరుకుంటున్నారు. నాలాలను ఆక్రమించిన వారు ఎవరైనా ఊరుకోవద్దని ప్రజలు సూచిస్తున్నారు. ఇప్పటికే వందల కోట్ల విలువైన ఆస్తును హైడ్రా స్వాధీనం చేసుకుంది. పార్కులను మింగిన వారి నుంచి భూములను లాక్కుంది. జంటనగరాల్లో హైడ్రా వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయి. ఈ క్రమంలో మూసీ డెవలప్‌మెంట్ కోసం సిఎం రేవంత్ దృష్టి సారించారు. ఇందుకు అనుగుణంగా మూసీ ఆక్రమణలపై హైడ్రా దృష్టి పెడుతుందని అంటున్నారు. మూసి ఆక్రమణల తొలగింపు హైడ్రా తదుపరి టార్గెట్‌గా ఉంది. మూసి వైపుకు హైడ్రా బుల్డోజర్లు దూసుకెళ్లనున్నాయి. మూసిలో ఇళ్లను నిర్మించిన వారిపై చర్యలకు హైడ్రా సిద్ధమైంది. మూసి ఆక్రమణల తొలగించేందుకు రంగం సిద్ధమైంది. గత 15 ఏళ్ళలో మూసి ఎఫ్టిఎల్, బఫర్ జోన్లలో నిర్మాణాలు భారీగా వెలిశాయి. ఇప్పటికే చాదర్‌ఘాట్, మూసారాంబాగ్ మూసి ఆక్రమణలకు పాల్పడ్డ వారికి నోటీసులు జారీ అయ్యాయి. అర్హులైన బాధితులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు కేటాయించేలా ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తోంది. మూసి ఆక్రమణలపై ప్రభుత్వానికి హైడ్రా సమగ్ర నివేదిక అందజేసినట్లు తెలుస్తోంది. మూసిలో 10 వేలకు పైగా ఇళ్ళు ఉన్నట్లు రెవెన్యూ అధికారులు గుర్తించారు. అలాగే కొందరు మూసీలో మట్టి నింపి ఆక్రమించి వ్యాపార సముదాయాలు కట్టారు. గండిపేట నుంచి మొదలు నాగోల్ వరకు అనేక చోట్ల ఆక్రమణలు స్పష్టంగా కనిపిస్తున్నారు. మరోవైపు చెరువుల పరిరక్షణ లక్ష్యంతో ఏర్పాటైన హైడ్రాని ప్రభుత్వం మరింత బలోపేతం చేస్తోంది. ఈ మేరకు ప్రభుత్వ స్థలాల సంరక్షణ, చెరువులు, నాలాలు, కుంటల ఆక్రమణలపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు, అక్రమ కట్టడాలను కూల్చివేసేందుకు సంబంధించిన సర్వాధికారాలను హైడ్రాకు

అప్పగించారు. రెవెన్యూ, ఆక్రమణల నిరోధం చట్టంపై కలెక్టర్ల నుంచి కిందిస్థాయి వరకు ఉన్న అధికారాలను హైడ్రాకు అప్పగించేందుకు అభ్యంతరాలు లేవని స్పష్టం చేసింది. దీంతో ఇక హైదరాబాద్‌లో ఆక్రమణలపై హైడ్రా మరింద దూకుడు ప్రదర్శించనుంది. మూసీ పరివాహకం క్లీన్ కానుంది.

అలాగే చెరువులకు విముక్తి దక్కనుంది.

# కాంగ్రెస్ పాలనలో ఢిల్లీ యాత్రలు



### కాంగ్రెస్ పాలనలో ఢిల్లీ యాత్రలు

### పదేపదే సిఎం రేవంత్,మంత్రుల ప్రదక్షిణలు

హైదరాబాద్: కాంగ్రెస్ ఏ రాష్ట్రంలో అధికారంలో ఉన్నా ఢిల్లీకి పర్యటనలు తప్పవు. ప్రతి చిన్న విషయానికి పదేపదే యాత్రలు చేయాల్సిందే. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తరవాత ఇప్పటికే పలుమార్లు సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటి సిఎం భట్టి, మంత్రులు ఢిల్లీ యాత్రలు చేశారు. ఏ చిన్నపనయినా అధిష్టానం అనుమతి తప్పనిసరి. ఫోన్‌లో మాట్లాడడానికి ఉండదు. కేవలం వ్యక్తిగతం గా పరదా చాటున మాట్లాడాల్సిందే.ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ ఈ విషయంలో మాత్రం ఫ్యూడల్ విధానంలోనే సాగుతున్నారు. సిఎంలు సామంతరాజుల్లా ఢిల్లీ చుట్టు చక్కర్లు కొట్టాల్సి వస్తోంది. సిఎంగా రేవంత్ రెడ్డికి కూడా ఇది తప్పడం లేదు. తెలంగాణ రాజకీయ వర్గాలు ఎప్పుడెప్పుడూ అని ఎదురుచూస్తున్న కేబినెట్ విస్తరణ మిగిలే ఉంది. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళుతున్నప్రతిసారీ ఏదో ఒక చర్చ నడుస్తూనే ఉంది. కాంగ్రెస్ అధిష్టానంలో రేవంత్ రెడ్డి వెళ్లిన ప్రతిసారీ చర్చలు జరుపుతారు. అనేక సమస్యలు ప్రస్తావిస్తారని తెలుస్తోంది. కానీ పెద్దగా ఫలితం ఉండడం లేదు. మంత్రివర్గ విస్తరణ పూర్తిస్థాయిలో జరగలేదు. హోం మంత్రిత్వశాఖ, మున్సిపల్, విద్య, మైనింగ్‌తో పాటు పలు కీలక శాఖలు సీఎం వద్దే ఉన్నాయి. కాగా కేబినెట్‌లో చోటు కోసం పలువురు సీనియర్ల ప్రయత్నాలు చేస్తున్నారు. తెలంగాణ కేబినెట్ విస్తరణలో పలువురు సీనియర్ మంత్రి పదవులు ఆశిస్తున్నారు. ఎమ్మెల్సీగా ప్రొఫెసర్ కోదండరామ్ నియామకం అయ్యాక ఆయనను కేబినేట్‌లోకి తీసుకుంటారని అంటున్నారు. తెలంగాణ ఉద్యమంలో


ఆయనది కీలక పాత్ర. ఆయన లేకుండా ఉద్యమాన్ని చూడలేం. అందుకే తొలి ప్రాధాన్యం ఆయనకే ఉంటుందని అనుకున్నారు. కానీ అలా జరగలేదు. కోదండరామ్ విషయంలో కాంగ్రెస్ అధిష్టానానికి కూడా స్పష్టత ఉంది. ఇక రేసులో ఉన్న నేతల విషయానికి వస్తే రంగారెడ్డి జిల్లా నుంచి మల్ రెడ్డి రంగారెడ్డి, నల్గొండ జిల్లా నుండి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలు నేటికీ మంత్రి పదవుల కోసం ఎదురు చూస్తున్నారు. మైనార్టీ కోటాలో షబ్బీర్ అలీ, అజారుద్దీన్ అమాత్య పదవులను ఆశిస్తున్నారు. మరి వీరిలో ఎవరిని పదవులు వరించనున్నాయన్నది చూడాలి.

# కాంగ్రెస్‌పై అసంతృప్తి సెగలు

### ఉప ఎన్నికలు వస్తే కాంగ్రెస్ మటాష్

### చాకలి ఐలమ్మకు వేముల నివాళి

**నిజామాబాద్:** సుప్రీం తీర్పుపై తాత్సారం చేయడం సరికాదని, ఎమ్మెల్యేల అనర్హతపై త్వరగా తేల్చాల్సి ఉంది. మాజీ మంత్రి, బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. ఎట్టి పరిస్థితిలోనూ ఆ పదిమందిపై వేటు పడక తప్పదన్నారు. తెలంగాణ అభివృద్ధిని కాంక్షిస్తున్న ప్రజలు మరోమారు కెసిఆర్ సిఎం కావాలని కోరుకుంటున్నారని, ఉప ఎన్నికలు ఎప్పుడు జరిగినా బిఆర్‌ఎస్ విజయం తప్పదని వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. ఎమ్మెల్యేల అనర్హత ప్రకటిస్తే ఉప ఎన్నికలు ఖాయమని అన్నారు. అదే జరిగితే మళ్లీ బిఆర్‌ఎస్ అన్ని స్థానాల్లో విజయం సాధిస్తుందని అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా వేముల ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగినా బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఇరవై నెలల కాంగ్రెస్ పాలనతో ప్రజల్లో అప్పుడే నిరాశా నిస్పృహలు ఏర్పడ్డాయని మాజీమంత్రి అన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కెసిఆర్ సంక్షేమ పథకాలు రూపొందించారన్నారు. అవేవీ అమలు కావడం లేదన్నారు. వ్యవసాయాన్ని ఒక పండుగలుగా మార్చారన్నారు. ఉచితంగా గొర్రెలను పంపిణీ చేసి.. గొల్ల కురుమల సంక్షేమానికి కృషి చేశారని ప్రశంసించారు. మాంసం ఉత్పత్తిలోనూ తెలంగాణ నంబర్ వన్ గా ఉండేదన్నారు. పరిపాలన సౌలభ్యం కోసం ఏర్పాటు చేసిన కొత్త జిల్లాలతో పాలన చేరువైందని, ప్రజల చెంతకే అభివృద్ధి, సంక్షేమం అందిందని పేర్కొన్నారు. కొత్త జిల్లాలను ఏర్పాటు చేసి అన్నిహంగులతో కలెక్టరేట్లతో పాటు ఆఫీసు సముదాయాలను నిర్మించామన్నారు. కొత్త జిల్లాలతోపాటు అవసరమైన చోట రెవెన్యూ డివిజన్లు, మున్సిపాలిటీలు, మండలాలు, గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేసి ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసిన గొప్ప పాలనా దక్షకుడు కెసిఆర్ అని కొనియాడారు. వాటి ఫలాలు మన కండ్ల ముందు స్పష్టంగా కనిపిస్తున్నాయని, ప్రతి గ్రామం, పట్టణాలలో జరిగిన అభివృద్ధే ఇందుకు నిదర్శనమన్నారు. కానీ కాంగ్రెస్




పాలనలో ఇవేవీ కనిపించడం లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విమర్శలు తప్ప, నీటిని ఎత్తిపోసి వినియోగించుకునే ఆలోచనలు చేయడం లేదన్నారు. తెలంగాణకు ఎత్తిపోతలే శరణ్యమని అన్నారు. గత అరవై ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీలేదని, ఇప్పుడు ఈ పదినెలల్లో మరోమారు అదే రుజువయ్యిందని వేముల అన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి కండ్లముందు కనిపిస్తున్నదని చెప్పారు. ఉద్యమ కాలంలో ఇచ్చిన హామీ మేరకు నీళ్లు, నిధులు, నియామకాలు ఇక్కడి వారికి అందించడంలో సఫలీకృతు లయ్యారన్నారు. మూడున్నరేండ్లలో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించి బీడు భూములకు గోదావరి జలాలను మళ్లించారన్నారు. మిషన్ భగీరథతో తాగునీటి కష్టాలు తీర్చారని చెప్పారు. సంక్షేమ ఫలాలు అందించడం తో పేదలందరూ సంతోషంగా ఉన్నారన్నారు. ఉద్యోగాల భర్తీతో నిరుద్యోగ యువత ఆనందంగా ఉన్నదని చెప్పారు. పేదల అభ్యున్నతి కోసం కల్యాణలక్ష్మి, షాదీముబారక్, ఆసరా, రైతాంగం మేలు కోసం రైతుబంధు, రైతుబీమా లాంటి స్కీంలను అమలు చేసామని పేర్కొన్నారు. కేసీఆర్ మన రాష్ట్రాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా తయారు చేశారని, దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉన్నదన్నారు. కానీ కాంగ్రెస్ తిరోగమన విధానాలు మనకు శాపంగా మారాయని అన్నారు. యూరియా కోసం రైతులు రోడ్డెక్కి ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు.

# జీవితం క్షణ భంగురం !

తిరుమల: మానవ జన్మ ఎక్కువ కాలం ఉండదు. ఈజీవితం బుద్బుదప్రాయం.

ఉన్న కొద్ది కాలంలో మంచి అనిపించుకునేలా జీవించాలి. ఇలాంటి జీవితాన్ని ఆనందమయం చేసుకోవాలి. ఆదర్శంగా జీవితం గడపాలి. ఉన్న కాలాన్ని సక్రమంగా వాడుకోవాలి. 'దుర్లభో మానుషోదేహః' శరీరం లభించడమే చాలా కష్టం, 'దేహినాం క్షణ భంగురః' లభించినది ఒక క్షణమంత కూడా ఉండదు. ఇది మెరుపు కంటే కూడా ప్రమాదకరమైనది. మెరుపు ఎట్లా ఐతే పోయేదో, ఆ వెలుతురును పట్టించుకోం, అట్లానే శరీరం పోయేది అని తెలిసి కూడా దానికోసం ఎన్ని తప్పుడు పనులు చేస్తున్నామో గుర్తించాలి. పోయేదే అయినా ఇది పోయేది అని అనుకోనివ్వటం లేదు. కేవలం శరీరంకోసం బ్రతుకుతున్నాం అంటే ఇది ఎంత ప్రమాదమైనదో గుర్తించాలి. మెరుపు పోతుందని తెలుసు మనం వాడుకోం, అందుకే ఆ మెరుపే నయం. ఇట్లాంటి స్థితిలో మనం ఎన్నో జన్మలలో ఒకసారి మనిషి అయినప్పుడు దైవాన్ని గురించి ఆలోచించి, ఆ జ్ఞానాన్ని ఇచ్చే మహానుభావులని విశ్వసించి వారికి తగినట్లు బ్రతికగలిగితే, అట్లాంటి జన్మ కోటికి ఒకటైనా ఉంటుందో లేదో అని చెప్పవచ్చు. 'తత్రాపి దుర్లభం మన్యే వైకుంఠ ప్రియదర్శనం' మానవ జన్మలభించడమే గొప్ప అంటే, అట్లాంటి మానవ జన్మలో దైవాన్ని గుర్తించి బ్రతకడం, వైకుంఠ ప్రియులైన వారి దర్శనం లభించడం, వారి అభిమానం

పొందటం ఎంత కష్టమో అనేది ఋషివాక్కు!! పరాశర మహర్షి వంటి వారికే అట్లా అనిపిస్తే ఇక మన గురించి ఆలోచించాలి. ఇవన్నీ మనిషికి చెప్పాల్సొచ్చింది, అది చెప్పడానికే రామావతారం. పురాణాలు, ఇతిహాసాలు అన్నీ మానవుడు సన్మార్గంలో నడవడానికి ఉపయోగపడేవే. వాటిని చదివి ఆ మార్గంలో పయనించినప్పుడే మానవ జన్మకు సార్థకత ఉంటుంది. మన జీవితం సుఖమయంగా సాగుతుంది.

# ఆర్మీ గుప్పట్లోకి నేపాల్ పాలన

**రాజ్యాంగాన్ని తిరగారాయాలంటున్న జెన్ జడ్**

**సరిహద్దుల్లో భద్రత కట్టుదిట్టం చేసిన భారత్**

ఖాట్మండ్: హిమాలయ హిందూ దేశం ఆర్మీ చేతుల్లోకి వెళ్లింది. ఆర్మీ కంట్రోల్ చేసేందుకు అధికారాన్ని తన చేతుల్లోకి తీసుకుంది. జెన్-జడ్ ఆగ్రహంతో అల్లకల్లోలమైన నేపాల్‌లో పరిస్థితులను అదుపులోకి తీసుకువచ్చేందుకు ఆ దేశ ఆర్మీ రంగంలోకి దిగింది. కర్ఫ్యూ ప్రకటించింది. మరోవైపు, నేపాల్ అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్నిరసనకారుల బృందంతో సమావేశం కానున్నారు. ఈ నేపథ్యంలో యువ ఆందోళనకారులు తమ డిమాండ్లను వెల్లడించారు. రాజ్యాంగాన్ని తిరిగిరాయాలని డిమాండ్ చేశారు. ఈ యువతరంగం నేపాల్ పాలనలో సమూల మార్పులు ఆశిస్తోంది. దానికి తగ్గట్టుగా కొన్ని డిమాండ్లను ముందుంచింది. ఈ ఉద్యమం ఒక పార్టీ, ఒక వ్యక్తి కోసం కాదు. మొత్తం ఒక జనరేషన్, దేశ భవిష్యత్తు కోసం. కొత్త రాజకీయ వ్యవస్థ ఆధారంగానే శాంతి నెలకొంటుంది. అధ్యక్షుడు, నేపాల్ సైన్యం మా ప్రతిపాదనలను సానుకూలంగా అమలుచేస్తుందని భావిస్తున్నామని ఓ ప్రకటనలో వారు పేర్కొన్నారు. ప్రస్తుత రాజ్యాంగాన్ని తిరిగి రాయాలని, మూడు దశాబ్దాలుగా రాజకీయ పార్టీలు సాగించిన అవినీతిపై దర్యాప్తు జరపాలని కోరుతున్నారు. అలాగే ఈ ఆందోళనల్లో ప్రాణాలు కోల్పోయిన వారిని అమరులుగా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు.

నిరుద్యోగాన్ని పారదోలేందుకు, వలసలు అరికట్టేందుకు, సామాజిక అన్యాయాన్ని పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. వీరి బృందం ఆర్మీ ప్రతినిధులతో కలిసి అధ్యక్షుడిని కలవనుంది.

# షారుక్ ఖాన్ తనయుడి డైరెక్షన్‌లో రాజమౌళి..



మాస్టర్ ఆఫ్ స్టోరీ టెల్లర్, దర్శక ధీరుడు ఎస్.ఎస్ రాజమౌళి వెండితెరపై విజువల్ వండర్స్ క్రియేట్ చేస్తూ.. బాక్సాఫీస్ దగ్గర బ్లాక్ బస్టర్లు అందుకుంటు న్నారు. బ్యాక్ టు బ్యాక్ విజయాలతో ఇండియన్ సినిమాలో అపజయం ఎరుగని దర్శకుడిగా సత్తా చాటుతున్నారు. తెర వెనుక అద్భుతాలు సృష్టించిన జక్కన్న.. అప్పుడప్పుడు కెమెరా ముందుకు వచ్చి తళుక్కున మెరుస్తుంటారు. ఫుల్ లెన్త్ రోల్ చేయకపోయినా, గెస్ట్ రోల్స్ తో అభిమానులను అలరిస్తుంటారు. ఇప్పటికే పలు చిత్రాల్లో అతిథి పాత్రలో నటించిన రాజమౌళి.. ఇప్పుడు ఓ హిందీ వెబ్ సిరీస్ లో క్యామియో అప్పీయరెన్స్ ఇచ్చారు.బాలీవుడ్ సూపర్ స్టార్ షారుక్ ఖాన్ తనయుడు ఆర్యన్ ఖాన్ డైరెక్టర్ గా పరిచయం కాబోతున్న సంగతి తెలిసిందే. 'బ్యాడ్స్ ఆఫ్ బాలీవుడ్' అనే పేరుతో ఓ వెబ్ సిరీస్ ను రూపొందిం



చాడు. ఇప్పటికే దీనికి సంబంధించిన ప్రచార చిత్రాలు రిలీజ్ అయ్యాయి. సెప్టెంబర్ 18వ తేదీ నుంచి నెట్‌ఫ్లిక్స్ ఓటీటీలో ఈ సిరీస్ స్ట్రీమింగ్ కానుంది. ప్రమోషన్స్ లో భాగంగా తాజాగా ట్రైలర్ ను లాంచ్ చేశారు. హిందీ చిత్ర పరిశ్రమ, బాలీవుడ్ నటీనటులు, ఇండస్ట్రీ లో పరిస్థితులకు తెర రూపం తీసుకొచ్చేలా రూపొందించిన ఈ ట్రైలర్ అలరిస్తోంది. అయితే ఇందులో రాజమౌళి కనిపించి అంద రినీ సర్ప్రైజ్ చేశారు. 'బ్యాడ్స్ ఆఫ్ బాలీవుడ్' నేపథ్యానికి తగ్గట్టుగా పలువురు సినీ ప్రముఖు లను అతిథి పాత్రల్లో చూపించారు. ఇందులో భాగంగా దర్శకుడు రాజమౌళి, మిస్టర్ పర్ఫెక్ష నిస్ట్ ఆమీర్ ఖాన్ కూడా ఒక షాట్‌లో కనిపిం చారు. వీరిద్దరూ దేని గురించో చర్చించుకున్న ట్లు చూపించారు. షారుక్ ఖాన్, దిశా పటానీ, దిశా పఠానీ, కరణ్ జోహార్ తదితరులు ఈ ట్రైలర్‌లో కనిపించారు. ఈ సిరీస్ లో బాబీ డియోల్, లక్ష్య, రాఘవ్ జుయల్ ప్రధాన పాత్రల్లో నటిం చారు. సాహూ బాంబా, అన్య సింగ్, మనోజ్ పహ్వా, మోనా సింగ్, విజయాంత్ కోహ్లీ, మనీష్ చౌదరి, రజత్ బేడీ, గౌతమి కపూర్ ఇతర పాత్రలు పోషించారు.



# ఓటీటీ పార్టనర్ ఫిక్స్!

మెగాస్టార్ చిరంజీవి 70 ఏళ్ల వయసులోనూ కుర్ర హీరోలకు పోటీగా దూసుకుపోతున్నారు. ప్రస్తుతం ఆయన చేతిలో విశ్వంభర, మన శంకర వరప్రసాద్ గారు చిత్రాలతో పాటు నాని నిర్మాతగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో చేస్తోన్న మరో సినిమా ఉంది. వశిష్ఠ దర్శకత్వంలో సోషియో ఫాంటసీగా తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో త్రిష, ఆషికా రంగనాథ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఇప్పటికే ఎన్నోసార్లు వాయిదా పడిన ఈ చిత్రం ఈ ఏడాదే ప్రేక్షకుల ముందుకు రానుంది. చిరంజీవి ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోన్న మరో చిత్రం 'మన శంకర వరప్రసాద్ గారు'. ఈ ఏడాది 'సంక్రాంతికి వస్తున్నాం'తో బ్లాక్‌బస్టర్ కొట్టిన యంగ్ డైరెక్టర్ అనిల్ రావిపూడి చిరంజీవితో సినిమా తీస్తున్నాడనగానే ఇండస్ట్రీ మొత్తం అటువైపే చూసింది. కొబ్బరికాయ కొట్టడంతోనే భారీ అంచనాలు పెంచేసిన ఈ చిత్రం వచ్చే సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రానుంది.

సినిమా ప్రారంభానికి ముందే ప్రమోషన్లు షురూ చేసిన అనిల్ రావిపూడి నయనతారతో కూడా వీడియో చేయించి అందరినీ షాక్‌కి గురిచేశాడు. సినిమాపై అంచనాలు తగ్గకుండా ఎప్పటికప్పుడు అప్‌డేట్లు ఇస్తున్నాడు. ఇటీవల రిలీజ్ చేసిన టైటిల్ అనౌన్స్‌మెంట్ గ్లింప్స్‌కి అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది. చాలాకాలం తర్వాత చిరంజీవిని అలాంటి లుక్‌లో చూసి మెగా ఫ్యాన్స్ హ్యాపీగా ఫీలయ్యారు. దీంతో అన్ని ఏరియాల్లోనూ బిజినెస్ పరంగా మంచి డిమాండ్ కనిపిస్తోంది. తాజాగా ఈ చిత్రానికి సంబంధించి అప్‌డేట్ వినిపిస్తోంది. ఈ చిత్రానికి సంబంధించి ఓటీటీ పార్ట్‌నర్‌ని ఫైనల్ చేసుకున్నారట.

'మన శంకర వరప్రసాద్ గారు' చిత్ర ఓటీటీ హక్కులను అమెజాన్ ప్రైమ్ భారీ మొత్తానికి కొనుగోలు చేసిందని టాక్ వినిపిస్తోంది. ఓటీటీ రైట్స్ కోసం పెద్ద సంస్థలు పోటీపడినా అమెజాన్ ప్రైమ్ సంస్థ ఫ్యాన్సీ రేటు చెల్లించి రైట్స్ తీసుకుందట. మూవీపై మంచి బజ్ ఉండటంతో శాటిలైట్, థియేట్రికల్ రైట్స్‌కి కూడా మంచి ఆఫర్లు వస్తున్నాయని ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తోంది. ఈ చిత్రంలో విక్టరీ వెంకటేష్ కూడా కీలక పాత్రలో కనిపిస్తుండటం విశేషం. నవంబర్ కల్లా షూటింగ్ ఫినిష్ చేసి పోస్ట్ ప్రొడక్షన్ పనులు వేగంగా పూర్తి చేయాలని అనిల్ రావిపూడి ప్లాన్ చేస్తున్నాడు. ఈ చిత్రానికి సంబంధించి ఇటీవల కేరళలో చిరంజీవి, నయనతార మీద ఓ సాంగ్ షూట్ చేయగా ఆ వీడియోలు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి. దీంతో ఇలాంటి లీకులు చేస్తే కాపీ రైట్ చట్టం కింద బాధ్యులపై కేసులు నమోదు చేసి కఠినచర్యలు తీసుకుంటామని మేకర్స్ హెచ్చరించారు.

# పవన్ కోసం రమణ గోగుల పాట



రమణ గోగుల .. తెలుగు ప్రేక్షకులకి ప్రత్యేక పరిచయం అక్కర్లేని పేరు. మ్యూజిక్ డైరెక్టర్‌గా, సింగర్‌గా ఎంతో క్రేజ్ తెచ్చుకున్న ఆయన ఓ దశాబ్దం పాటు తెలుగు తెరపై అద్భుతమైన స్వరాలు అందించారు. ముఖ్యంగా పవన్ కళ్యాణ్ , రమణ గోగుల కాంబినేషన్ బ్లాక్‌బస్టర్ అనే చెప్పాలి. ఒకప్పుడు ఆయన పాటలంటే యూత్‌కి మత్తు. తన స్వరాలు, గొంతుతో తెలుగు ప్రేక్షకుల చేత డ్యాన్సులు చేయించారు. 1998లో 'ప్రేమంటే ఇదేరా'కి మ్యూజిక్ ఇచ్చి తొలి సినిమాతోనే హిట్ అందుకున్న ఆయన ఆ తర్వాత తమ్ముడు, బద్రి, మౌనమేలనోయి, యువరాజు, జానీ, లక్ష్మీ, అన్నవరం, యోగి తదితర చిత్రాలకు సంగీత దర్శకుడిగా వ్యవహరించి వాటిని మ్యూజికల్ హిట్స్‌గా నిలిపారు. 'గోదారి గట్టు మీద రామ సిలకవే...' అంటూ ఆయన పాడిన పాట సంగీత ప్రియులని ఉర్రూతలూగించింది. రమణ గోగుల రీఎంట్రీ ఇవ్వడంతో ఆయన పవన్ కళ్యాణ్ సినిమాలో ఓ సాంగ్ పాడితే బాగుంటుందని అందరూ భావించారు. తాజాగా సమాచారం ప్రకారం ఆ కోరిక నెరవేరేలా కనిపిస్తోంది. వీరి కాంబినేషన్లో వచ్చిన సినిమాల్లో 'ఓ మిస్సమ్మా మిస్సమ్మా యమ్మా, వయ్యారి భామ నీ హంస నడకా, మేడిన్ ఆంధ్రా స్టూడెంట్, ఏదోలా ఉందీ ఈ వేళ.. ఇలా ఒక్కటేమిటి రమణగోగుల పవన్ కల్యాణ్‌కు అందించిన అన్ని పాటలన్నీ ఎవర్‌గ్రీన్‌గా నిలిచాయి. మళ్లీ రెండు దశాబ్దాల తర్వాత పవన్ కళ్యాణ్ సినిమాలో రమణ గోగుల కలిసి పనిచేయబోతు న్నారన్న వార్త టాక ఆఫ్ ద ఇండస్ట్రీగా మారింది. హరీశ్ శంకర్ దర్శకత్వం లో పవన్ కళ్యాణ్ హీరోగా, శ్రీలీల, రాశీఖన్నా హీరోయిన్లుగా మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోన్న ' ఉస్తాద్ భగత్‌సింగ్ ' మూవీలో రమణ గోగుల ఓ పాట పాడనున్నాడట. ఇదే నిజమైతే ఆ పాట బాక్సీఫీస్ వద్ద ప్రభంజనం సృష్టించ డం ఖాయమన్న టాక్ వినిపిస్తోంది. పవన్ కళ్యాణ్‌కి జల్సా, గబ్బర్‌సింగ్ వంటి మ్యూజికల్ హిట్స్ అందించిన దేవిశ్రీ ప్రసాద్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నాడు. దీంతో పవన్ కళ్యాణ్, దేవిశ్రీ ప్రసాద్, రమణ గోగుల ఎనర్జిటిక్ కాంబినేషన్లో మూవీ బ్లాక్‌బస్టర్ అవ్వడం ఖాయమని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# విజయ్ దేనికైనా అర్హుడే..

చెన్నై చిన్నది త్రిష 40 ఏళ్ల వయసులోనూ హీరోయిన్‌గా ఛాన్సులు కొట్టేస్తూ యంగ్ భామలకు పోటీ ఇస్తోంది. ఆమె అందం చూసిన వాళ్లంతా ఇంకా ట్వంటీస్‌లోనే ఉండిపోయిందా అన్న అనుమానం వ్యక్తం చేస్తుంటారు. తన తర్వాత హీరోయిన్‌గా కెరీర్ ప్రారంభించిన చాలామంది ఇప్పటికే ఫేడవుట్ అయిపోగా త్రిష మాత్రం ఇంకా హీరోయిన్‌గా కెరీర్ కొనసాగిస్తుండం ఆశ్చర్యం కలిగిస్తూనే ఉంటుంది. తమిళంలోనే కాదు తెలుగులోనూ ఈ బ్యూటీ ఇటీవల అదిరిపోయే ఆఫర్ కొట్టేసింది. మెగాస్టార్ చిరంజీవి 'విశ్వంభర'లో ఆమెనే హీరోయిన్. వీళ్లిద్దరు కలిసి గతంలో 'స్టాలిన్' చిత్రంలో నటించగా 19 ఏళ్ల తర్వాత మళ్లీ జంటగా కనిపిస్తున్నారు. ఈ మూవీ హిట్ అయితే తనకు తెలుగులోనూ మరిన్ని అవకాశాలు వస్తాయని ఆశలు పెట్టుకుంది.సినిమాలతోనే కాదు పుకార్లతోనూ త్రిష నిత్యం వార్తల్లో నిలుస్తూ ఉంటుంది. కోలీవుడ్ స్టార్ విజయ్ జోసెఫ్‌తో రిలేషన్‌లో ఉన్నట్లు ఎంతో కాలంగా వార్తలు వినిపిస్తున్నాయి. విజయ్‌కి భార్య, పిల్లలు ఉన్నప్పటికీ అతడిపై ప్రేమతోనే త్రిష పెళ్లి చేసుకోకుండా ఉండిపోయిందని చెబుతుంటారు. గతంలో ఓ వ్యాపారవేత్తతో ఎంగేజ్‌మెంట్ చేసుకుని పెళ్లికి ముందే అతడితో విహారయాత్రకి వెళ్లిన త్రిష కొద్దిరోజులకే అతడికి బ్రేకప్ చెప్పేసింది. ఈ ఘటన అప్పట్లో పెద్ద సంచలనమైంది. అప్పటి నుంచి మరొకరితో ఆమె ప్యాచప్ కాలేదు. అయితే విజయ్‌తో ప్రేమలో ఉండటం వల్లే మరొకరిని తన జీవితంలోకి ఆహ్వానించలేకపోతోందని, ఎప్పటికైనా అతడిని పెళ్లాడి తీరతానని పట్టుదలగా ఉన్నట్లు కొందరు చెబుతుంటారు. అయితే తమ రిలేషన్‌పై విజయ్ గానీ, త్రిష గానీ ఎప్పుడూ బహిరంగంగా స్పందించలేదు. దుబాయి వేదికగా జరిగిన సైమా అవార్డుల వేడుకల సందర్భంగా విజయ్, త్రిష రిలేషన్‌పై మరోసారి చర్చ మొదలైంది. ఈ వేడుకల సందర్భంగా రెండో రోజు తమిళ చిత్రాలకు అవార్డులు అందజేశారు. ఈ నేపథ్యంలోనే త్రిషని స్టేజీ మీదికి ఆహ్వానించి విజయ్ ఫోటో చూపించారు. దీంతో ఫ్యాన్స్ విజయ్.. విజయ్ అంటూ అరుపులు మొదలుపెట్టగా త్రిష్ ముసిముసి నవ్వులు నవ్వుతూ సిగ్గుపడింది. ఆ తర్వాత ఆమె మాట్లాడుతూ.. విజయ్ కొత్త ప్రయాణానికి శుభాకాంక్షలు తెలిపింది. విజయ్ ఏది కలగన్నా అది నెరవేరుతుందని, అందుకు అతడు అర్హుడని తెగ మోసేసింది. ప్రస్తుతం త్రిష కామెంట్స్ తెగ వైరల్ అవుతున్నాయి.


# మల్లెపూలు పెట్టుకున్నందుకు రూ.1.14లక్షల ఫైన్



మల్లెపూలు భారతీయ సంప్రదాయంలో విశిష్ట స్థానం కలిగి ఉన్నాయి. వీటి సువాసన, పవిత్రత కారణంగా ఆధ్యాత్మికంగా, సాంస్కృతికంగా ఈ పూలని అత్యంత ముఖ్యమైనవిగా భావిస్తారు. విష్ణు, లక్ష్మీ, శివుడు, పార్వతి, కృష్ణుడు వంటి దేవతల ఆరాధనకు వినియోగిస్తారు. మల్లెపూల వాసన మనసుకు ప్రశాంతతని చేకూరుస్తుంది. ఆడవారి అలంకరణలోనూ ఆ పూలకి ప్రత్యేక స్థానం ఉంది. పెళ్లిళ్లు, ఉత్సవాల సమయంలో మల్లెపూలు కచ్చితంగా ఉండాల్సిందే. నాట్యరంగం, శాస్త్రీయ సంగీత కార్యక్రమాల్లో గానీ, నాటక ప్రదర్శనల్లో గానీ మల్లె జడ పూలదండ చాలా ముఖ్యంగా ఉంటుంది. ఈ మల్లెలను ఆయుర్వేద మందుల్లోనూ వినియోగిస్తుంటారు. ఇంత ప్రాముఖ్యత కలిగిన పూలను ఇండియా నుంచి విదేశాలకు టన్నుల కొద్దీ ఎక్స్‌పోర్ట్ కూడా చేస్తుంటారు. అయితే తాజాగా మల్లెపూలని తీసుకెళ్తున్నందుకు ఓ ఎయిర్‌పోర్టులో ఏకంగా రూ.1.14 లక్షల జరిమానా విధించారంటే మీరు నమ్ముతారు. నమ్మి తీరాల్సిందే. ఓ మలయాళ నటికి ఇలా చేదు అనుభవం ఎదురైంది.


మలయాళ నటి నవ్య నాయర్ ఇటీవల ఆస్ట్రేలియాలో జరిగిన ఓనం వేడుకలకు హాజరైంది. ఓనం పండగంటే తెల్లచీర, మల్లెపూలు కచ్చితంగా ఉండాల్సిందే. అందుకే ఇండియా నుంచి బయలుదేరేటప్పుడే మల్లెపూలు తన బ్యాగులో పెట్టుకుని వెళ్లింది. ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ ఎయిర్‌పోర్టులో దిగగానే చెకింగ్ సిబ్బంది మల్లెపూలను గమనించారు. బయో సెక్యూరిటీ విషయంలో ఆస్ట్రేలియా కఠిన నిబంధనలను అమలు చేస్తుంటుంది. అక్కడి నిబంధనల ప్రకారం అంతర్జాతీయ ప్రయాణికులు ఎవరైనా ఆ దేశానికి వచ్చే ముందు పువ్వులు పెట్టుకుంటే ముందుగానే డిక్లేర్ చేయాల్సి ఉంటుంది. అలాగే మొక్కలకు సంబంధించి వాటి గురించి కూడా ముందుగానే చెప్పకపోతే భారీ జరిమానా, క్రిమినల్ చార్జ్ ఎదుర్కోవాల్సి వస్తుంది. నవ్య నాయర్ ఇండియా నుంచి తీసుకెళ్లిన బ్యాగులో మల్లెపూలు తీసుకెళ్లగా వాటి గురించి ముందుగా సమాచారం ఇవ్వలేదు. ఈ నేపథ్యంలోనే చెకింగ్ సమయంలో అవి కనిపించడంతో అధికారులు ఆమెపై చర్యలు తీసుకున్నారు. ఎయిర్‌పోర్టు రూల్స్ బ్రేక్ చేసినందుకు గాను 1980 ఆస్ట్రేలియన్ డాలర్లు (భారత కరెన్సీలో రూ.1.14 లక్షలు) జరిమానా విధించి దాన్ని చెల్లించేందుకు 28 రోజుల సమయం ఇచ్చారు. ఈ విషయాన్ని ఆమె ఇన్‌స్టాలో షేర్ చేసుకోవడంతో వైరల్ అవుతోంది. తాను బయలుదేరుతున్నప్పుడు తండ్రి మల్లెపూలు తీసుకొచ్చారని, దాంతో సగం పూలు తలలో పెట్టుకుని, మిగతావి బ్యాగులో దాచుకున్నట్లు ఆమె తెలిపింది. ఇది తెలియక జరిగిన పొరపాటని వెల్లడించింది. ఈ విషయం తెలుసుకున్న నెటిజన్లు విదేశాలకు వెళ్లినప్పుడు అక్కడి నిబంధనలు తెలుసుకోవాలని, లేదంటే ఇలాగే ఇబ్బంది పడాల్సి వస్తుందని కామెంట్లు చేస్తున్నారు. సుమారు రెండు దశాబ్దాలుగా సినీ ఇండస్ట్రీలో నవ్య నాయర్ పలు తమిళ, మలయాళం, కన్నడ చిత్రాల్లో నటించింది. ప్రస్తుతం మలయాళంలో సూపర్ షో అనే షోకి జడ్జిగా వ్యవహరిస్తోంది.

# పోలీసులకు ఎస్పీచరణ్ ఫిర్యాదు



గాన గంధర్వుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం వారసుడిగా తండ్రి అడుగుజాడల్లోనే గాయకుడిగా కెరీర్ కొనసాగిస్తున్నారు ఎస్పీ చరణ్ . చాలామందికి తండ్రి పోలికలు వస్తాయి.. కానీ చరణ్‌కి మాత్రం తండ్రి గొంతు అచ్చుగుద్దినట్లు వచ్చేసింది. తండ్రికి మించిన తనయుడిగా ఎన్నో అద్భుతమైన పాటలను తన గొంతులో ఆలపించారు చరణ్. బుల్లితెరపై ఎస్పీ బాలు అద్భుతంగా హోస్ట్ చేసిన ' పాడుతా తీయగా ' కార్యక్రమాన్ని ఆయన అద్భుతంగా కొనసాగిస్తున్నారు. తండ్రిలా ఆకాశమంత క్రేజ్ తెచ్చుకోలేకోపోయినా ఆయన వారసత్వాన్న మాత్రం కొనసాగిస్తున్నారు. ఇదిలా ఉండగా తాజాగా ఓ అసిస్టెంట్ డైరెక్టర్‌పై ఎస్పీ చరణ్ పోలీసులకు ఫిర్యాదు చేయడం కలకలం రేపుతోంది. ఇంటి అద్దె చెల్లించకుండా తనపై బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఓ సినీ సహాయ దర్శకుడిపై ఎస్పీ చరణ్ చెన్నైలోని కేకే నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సాలిగ్రామంలోని సత్య గార్డెన్‌లో ఉన్న ఓ అపార్ట్‌మెంట్లోని0తన ఫ్లాట్‌లో కోలీవుడ్ అసిస్టెంట్ డైరెక్టర్ తిరుజ్ఞానం అద్దెకు ఉంటున్నారని, ఇందుకోసం నెలకు రూ.40,500 ఇచ్చేలా ఒప్పందం చేసుకున్నారని చరణ్ తెలిపారు. అడ్వాన్స్‌గా రూ.1.50 లక్షలు ఇచ్చిన అతడు గత 25 నెలలుగా అద్దె చెల్లించడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు.

# ప్రభాస్, చిరంజీవికి పోటీగా



తెలుగు సినీ ఇండస్ట్రీకి సంక్రాంతి సీజన్ ఎంత కీలకమో తెలిసిందే. సంక్రాంతి పండగంటే మనవాళ్లకి కోడిపందేలు, ప్రభల తీర్థాలతో పాటు సినిమాలు కూడా ఉండాల్సిందే. అందుకే సంక్రాంతికి పెద్ద హీరోల తమ సినిమాల్ని రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తుంటారు. ఏటా సంక్రాంతికి నాలుగైదు సినిమాలైనా రిలీజ్ అవుతూ సినీ ప్రేక్షకుల దాహం తీరుస్తుంటాయి. వచ్చే సంక్రాంతికి ఇంకా నాలుగు నెలకు పైగా సమయం ఉండగానే అప్పుడే చాలా సినిమాలు కర్చీఫ్ వేసుకుంటున్నాయి. ఈ ఏడాది సంక్రాంతి 'సంక్రాంతికి వస్తున్నాం'తో బ్లాక్‌బస్టర్ అందుకున్న అనిల్ రావిపూడి వచ్చే పండక్కి చిరంజీవితో మూవీని తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నాడు. చిరంజీవి, నయనతార జంటగా నటిస్తోన్న ఈ మూవీకి 'మన శంకర వరప్రసాద్ గారు' అనే టైటిల్‌ని ఫిక్స్ చేశారు. ఈ సినిమాకి కొబ్బరికాయ కొట్టినప్పుడే సంక్రాంతికి రిలీజ్ చేస్తామని మేకర్స్ ప్రకటించారు. ఈ చిత్రం జనవరి 12న రిలీజ్ డేట్ లాక్ చేసుకుంది. ఇక పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, మారుతి కాంబినేషన్లో తెరకెక్కుతోన్న 'ది రాజా సాబ్' మూవీ కూడా సంక్రాంతికే వస్తోంది. ఎన్నో వాయిదాల తర్వాత ఈ ఏడాది డిసెంబర్ 5న రిలీజ్ చేస్తామని మేకర్స్ కొద్ది నెలల క్రితమే ప్రకటించినా పోస్ట్ ప్రొడక్షన్ పనుల ఆలస్యంతో వాయిదా పడింది. చివరికి సంక్రాంతి కానుకగా వచ్చే జనవరి 9న రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేశారు. ఎప్పుడో 22 ఏళ్ల క్రితం చిరంజీవి, ప్రభాస్.. అంజి, వర్షం చిత్రాలతో సంక్రాంతి బరిలో పోటీపడగా అప్పుడు ప్రభాస్‌దే పైచేయి అయింది.

# వీడి మొహం ఏంట్రా..



ఆంధ్రా కింగ్ కోసం రామ్ పాడిన పాట చూశారా? రామ్ పోతినేని హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'ఆంధ్ర కింగ్ తాలూకా'. మహేష్ బాబు దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్ గా నటిస్తున్నారు. కన్నడ హీరో ఉపేంద్ర కీలక పాత్ర పోషిస్తున్నారు. గత కొంతలంగా హిట్టు కోసం కష్టపడుతున్న రామ్.. ఈ సినిమా కోసం లిరిసిస్ట్ గా, సింగర్ గా మారిపోయారు. ఇప్పటికే ఆయన రాసిన 'నువ్వుంటే చాలే' పాటకు మంచి స్పందన లభించింది. తాజాగా 'పప్పీ షేమ్' అనే సెకండ్ సాంగ్ లిరికల్ వీడియోని రిలీజ్ చేశారు. వివేక్ %a% మెర్విన్ కంపోజ్ చేసిన ఈ పాటను రామ్ స్వయంగా పాడారు. దీనికి భాస్కర భట్ల లిరిక్స్ రాశారు. సినిమాలో ఉపేంద్ర వీరాభిమానిగా రామ్ కనిపించనున్నారు. ఆంధ్రా కింగ్ నటించిన సినిమా హిట్టయ్యిందనే సందర్భంగా హీరో పాడుకునే ఈ సాంగ్ ఫ్యాన్స్ ని అలరిస్తోంది.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,